


# ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలకు సొంత భవనాలు నిర్మిస్తాం

**దీక్షలు విరమింప చేసిన కాంగ్రెస్ నేత కుంభం శివకుమార్ రెడ్డి**

**నారాయణపేట టౌన్ అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న మరుగుదొడ్లు, మంచినీటి సమస్యలను పరిష్కరించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక దీక్షలు నాలుగు రోజులపాటు విజయవంతంగా కొనసాగాయి.గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు వద్ద కొనసాగుతున్న ఎస్ఎఫ్ఐ దీక్షా శిబిరాన్ని కాంగ్రెస్ నేత కుంభం శివకుమార్ రెడ్డి సందర్శించి దీక్ష చేస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలకు సొంత భవనాల నిర్మాణం కోసం ఇప్పటికే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని, త్వరలోనే బడ్జెట్ మంజూరవుతుందని, నిధులు మంజూరైన వెంటనే భవన నిర్మాణ పనులు ప్రారంభించి కళాశాలలకు సొంత భవనాలు నిర్మిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఆయన ఇచ్చిన హామీతో ఎస్ఎఫ్ఐ నాయకులు నాలుగు రోజులుగా కొనసాగిస్తున్న నిరవధిక దీక్షలను విరమించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి, జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్, జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, సరిపడా నిధులు మంజూరు చేసి ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ కళాశాలలకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. విద్యార్థుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యే వరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి, సిపిఎం నాయకులు వెంకటరామరెడ్డి, బలరాం లతో పాటు ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 192 డబుల్ బెడ్రూం ఫ్లాట్లకు లక్కీ డ్రా




**నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబరు 1 (వుదయం ప్రతినిధి):**

పట్టణంలోని బస్ డిపో వెనుక నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో 192 ఫ్లాట్లను గురువారం లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులకు కేటాయించారు. కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి సమక్షంలో బ్లాక్, ఫ్లాట్ నంబర్లను కేటాయించారు. లబ్ధిదారుల సమక్షంలో వీడియోగ్రఫీ చేస్తూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించారు. త్వరగా గృహప్రవేశాలు చేసేలా మౌలిక వసతులు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. చివరి దశ పనులను లబ్ధిదారులు పూర్తి చేసుకోవాలని, అందుకు సంబంధించిన నిధులు నేరుగా అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్, ఆర్డీఓ అర్చన, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అక్టోబర్ 3న ఆరుద్రాష్టమి వ్రత మహోత్సవం



**సంగారెడ్డి వుదయం**

సంగారెడ్డి మండలం ఫసల్ వాది శివారులోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో అక్టోబర్ మూడవ తేదీన 2600 మంది మహిళలతో ఆరుద్రాష్టమి వ్రతం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ఆశ్రమంలో గురువారం మీడియాతో మాట్లాడారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో వ్రత మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. 27 సంవత్సరాల తర్వాత ఈ యోగం చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో మీడియా ఇన్చార్జి తోపాజి అనంత కిషన్, సభ్యులు ప్రశాంత్ కుమార్, వెంకట్ రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మహమ్మద్ ముఖీం

**కోహిర్ మండలంలో పర్యటించిన మన బిన్ ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు**

**కోహిర్, అక్టోబరు 1 (వుదయం ప్రతినిధి ):**

ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నాయకులు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు మనబీన్ ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహమ్మద్ ముఖీం గురువారం కోహిర్ మండలంలో పర్యటించారు. కోహిర్ మున్సిపల్ కౌన్సిలర్ కలిమ్ తమ్ముడు రహీం మృతి చెందిన విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగా బిలాల్పూర్ గ్రామానికి చెందిన శేఖర్ మృతి విషయం తెలుసుకుని ఆయన కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, కష్టకాలంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం కోహిర్ మండలంలోని బీఆర్ఎస్ నాయకుల కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలను కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మహమ్మద్ ముఖీంను సన్మానించారు.కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ మహమ్మద్ రిజ్వాన్, సంగారెడ్డి కౌన్సిలర్, మాజీ నరేష్, మునిపల్లి రమేష్, కృష్ణమూర్తి, బీసీ జనరల్ సెక్రటరీ చాన్కు రిషి , కోహిర్ కౌన్సిలర్ అన్నం జావిద్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు అమ్ము, మాలిక్ అస్లాం జావీద్ పాటు పలువురు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే.. చట్టం ఊరుకోదు!

**హక్కులు కాలరాస్తే న్యాయపరమైన రక్షణ | వేధింపులు, నిర్లక్ష్యంపై చట్టాన్ని ఆశ్రయించాలి | డీఎల్ఎస్ఏ కార్యదర్శి జి. నిష్కా పాత్రుడు**

**గద్వాల, అక్టోబర్ 1 (వుదయం బ్యూరో)**

వృద్ధుల పట్ల నిర్లక్ష్యం, వేధింపులకు పాల్పడితే చట్టపరమైన రక్షణను ఆశ్రయిం చవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. నిష్కా పాత్రుడు స్పష్టం చేశారు. వృద్ధులు తమ హక్కుల విషయంలో అవగాహన కలిగి ఉండాలని, అవసరమైనప్పుడు న్యాయ సహాయం పొందేందుకు ముందుకు రావాలని సూచించారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గద్వాల పట్టణంలోని శాంతి సీనియర్ సిటిజన్ హోమ్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మరియు వృద్ధ పౌరుల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం-2007లోని కీలక నిబంధనలను ఆమె వివరించారు. వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ, సీనియర్ సిటిజన్ల హక్కులు, గౌరవప్రదమైన జీవనం, నిర్లక్ష్యం, వేధింపులు ఎదురైనప్పుడు అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలపై అవగాహన కల్పించారు. హక్కులను హరిస్తే.. న్యాయాన్ని ఆశ్రయించొచ్చు వృద్ధులను పట్టించుకోకుండా వదిలేయడం, వారి అవసరాలను నిర్లక్ష్యం చేయడం, వేధింపులకు గురిచేయడం వంటి సందర్భాల్లో చట్టపరమైన పరిష్కార మార్గాలు ఉన్నాయని తెలిపారు. తమకు ఎదురయ్యే సమస్యలను మౌనంగా భరించకుండా, అవసరమైనప్పుడు సంబంధిత న్యాయ సేవా సంస్థలను సంప్రదించాలని సూచించారు. డబ్బుల్లేక పోయినా.. న్యాయ సహాయం నల్సా (వృద్ధులకు న్యాయ సేవలు) పథకం-2016 కింద అర్హులైన వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహా, ఇతర న్యాయ సేవలు అందుబా



టులో ఉన్నాయని తెలిపారు. న్యాయం కోసం ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదని, అవసరమైన వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు.వృద్ధుల పట్ల నిర్లక్ష్యం వద్దు వృద్ధులను భారంగా భావించకుండా వారికి గౌరవం, ఆప్యాయత, భద్రత కల్పించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. వృద్ధుల సంక్షేమం కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, కుటుంబం, సమాజం కూడా తమ బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. వృద్ధుల పట్ల మానవీయ విలువలను కాపాడుతూ గౌరవప్రదమైన జీవనానికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆప్యాయ పలకరింపు.. పండ్ల పంపిణీ కార్యక్రమం అనంతరం శాంతి సీనియర్ సిటిజన్ హోమ్లోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. వృద్ధుల నుంచి వచ్చిన సమస్యలను సానుకూలంగా విని, వారికి అందుబాటులో ఉన్న సహాయ మార్గాలపై వివరించారు. ఈకార్యక్రమంలో శాంతి సీనియర్ సిటిజన్ హోమ్ ఇన్చార్జ్ రంగన్న, వృద్ధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై సమరశంఖం

**గ్రామగ్రామాన ప్రత్యేక సభలు.. బాల్య వివాహ రహిత గ్రామాలే లక్ష్యం అక్టోబర్ 2న సామూహిక ప్రతిజ్ఞకు పిలుపు.. కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**గద్వాల అక్టోబర్ 01 (వుదయం కరస్పాండెంట్ )**

బాల్య వివాహాల నిర్మూలనకు ఇక మాటలకే పరిమితం కాకుండా గ్రామస్థాయి నుంచే సమిష్టి కార్యాచరణకు శ్రీకారం చుట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పిలుపునిచ్చారు. బాల్య వివాహాలను అరికట్టడం ద్వారా బాలల విద్య, ఆరోగ్యం, భద్రత, హక్కులు పరిరక్షించడంతోపాటు వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. అక్టోబర్ 2న గ్రామగ్రామాన ప్రత్యేక గ్రామసభలు బాల్ వివాహ్ ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా అక్టోబర్ 2న జిల్లాలోని అన్ని గ్రామాల్లో బాల్య వివాహ నిర్మూలనపై ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సభల్లో బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య, విద్యాపరమైన దుష్పరిణామాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించనున్నారు. బాల్య వివాహ బాలల విద్యను మధ్యలోనే నిలిపివేయడమే కాకుండా వారి ఆరోగ్యం, భద్రత, మానసిక వికాసం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రజలకు వివరించనున్నారు. బాలల రక్షణ వ్యవస్థలు, చట్టపరమైన నిబంధనలు, బాల్య వివాహాల నివారణలో తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల బాధ్యతలను వివరించనున్నారు.అధికార యంత్రాంగం.. ప్రజల భాగస్వామ్యం ప్రత్యేక గ్రామసభలను విజయవంతం చేసేందుకు ఎంపీడీవోలు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, ఇతర క్షేత్రస్థాయి అధికారులు,సిబ్బంది చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు.గ్రామాల్లో బాల్య వివాహాలపై నిరంతర నిఘా ఉంచడంతోపాటు, ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిసినా.. లేదా జరగబోతున్నట్లు అనుమానం కలిగినా తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఒక్క సమాచారం ఒక బాల్య వివాహాన్ని ఆపడంతోపాటు ఓ బాలిక లేదా బాలుని భవిష్యత్తును కాపాడగలదని పేర్కొన్నారు. బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్మానం 2025 జనవరి 2 నుంచి 2026 అక్టోబర్ 2 వరకు బాల్య వివాహాలు జరగని గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా ప్రకటించుకునే దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అక్టోబర్ 2న జరిగే ప్రత్యేక గ్రామసభల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా ప్రకటించేందుకు తీర్మానం చేయాలని కోరారు. ప్రతిజ్ఞతో కాదు.. ఆచరణతో అడ్డుకట్ట బాల్య వివాహాల నిర్మూలన ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని.. ఇది మొత్తం సమాజం ఉమ్మడి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. తల్లిదండ్రు



లు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాలు, యువత, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్తులు కలిసికట్టుగా పనిచేస్తేనే బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టగలమని పేర్కొన్నారు. ప్రత్యేక గ్రామసభల్లో బాల్య వివాహాల నిర్మూలనకు సామూహికంగా ప్రతిజ్ఞ చేసి, గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పిలుపునిచ్చారు. బాల్య వివాహానికి 'నో' చెప్పే ప్రతి గ్రామం.. బాలల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే గ్రామంగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# వయోవృద్ధుల హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలి

**వయోవృద్ధులకు ప్రభుత్వ సేవలు, ఉచిత న్యాయ సహాయం అందించాలి : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య వయోవృద్ధులు సమాజానికి జ్ఞాన భాండాగారాలు: అదనపు కలెక్టర్ పాండు .**

**సంగారెడ్డి, అక్టోబర్ 1:వుదయం**



వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి మహిళా ప్రాంగణంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం-2026 కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల స్నేహపూర్వక అవగాహన వారోత్సవాల కార్యక్రమాన్ని సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం, హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ .. వయోవృద్ధుల సంక్షేమం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. వయోవృద్ధుల హక్కుల పరిరక్షణతో పాటు వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం-2007పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, మహిళలు, వయోవృద్ధులు, దివ్యాంగులు, సర్వీస్మెన్లు తదితర అర్హులైన వారు అనగా వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించని అర్హులైన వ్యక్తులు కూడా నిబంధనల మేరకు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు . న్యాయపరమైన సమస్యలు ఎదురైన వారు తమ సమస్యను తెలియజేస్తూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. న్యాయ సహాయం అవసరమైన వారు తమ సమస్యను తెలియజేస్తూ సంబంధిత జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చన్నారు. మండల స్థాయిలోనూ న్యాయ సేవల ద్వారా ప్రజలకు సహాయం అందించే వ్యవస్థలు ఉన్నాయని తెలిపారు.

వయోవృద్ధులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ సంతోషంగా, ఉల్లాసంగా జీవించాలని సూచించారు. ముఖ్యంగా తమ స్వార్జిత ఆస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కుటుంబ సభ్యులతో పరస్పర అవగాహన, సంభాషణ ద్వారా అనేక సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు.ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సౌజన్య సూచించారు. గుర్తుతెలియని ఫోన్ కాల్స్ను స్వీకరించకూడదని, తెలియని లింక్లను క్లిక్ చేయకూడదని తెలిపారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఎవరైనా బెదిరిస్తే నమ్మవద్దని, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు, ఉచిత న్యాయ సహాయం కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ టోల్ఫ్రీ నంబర్ 15100ను సంప్రదించవచ్చన్నారు. వయోవృద్ధుల సమస్యలు, హక్కులు, సహాయం కోసం ఎల్డర్ లైన్ నెంబర్ 14567 ను కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు. వయోవృధులందరూ ఆరోగ్యంగా ఉండాలి సంతోషంగా ఉండాలి . ఆస్తులు విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు . సంతోషంగా విహారయాత్రలు చేస్తూ జీవితాన్ని ఉల్లాసంగా ఉత్సాహంగా గడపాలని తెలిపారు. వయవృద్ధుల సంక్షేమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు మాట్లాడుతూ .. వయోవృద్ధులు సమాజానికి జ్ఞాన భాండాగారాలని అన్నారు. వారి అనుభవాలు, జ్ఞానం సమాజానికి ఎంతో విలువైనవని తెలిపారు. వయోవృద్ధుల హక్కులు, ఆస్తుల రక్షణకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న వారంతా భవిష్యత్తులో వయోవృద్ధులవుతారని, అందువల్ల వయోవృద్ధుల పట్ల గౌరవం, బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని అన్నారు. జిల్లా మహిళా శిశు, వయోవృద్ధు లు,వికలాంగుల సంక్షేమ అధికారిణి లలిత కుమారి మాట్లాడుతూ... తమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. వయోవృద్ధులకు ఎక్కడైనా ఇబ్బంది ఎదురైతే అవసరమైన సహాయం అందించడంతో పాటు, పరిస్థితులను బట్టి వృద్ధాశ్రమాల్లో ఆశ్రయం కల్పించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. వయోవృద్ధులపై దాడులు లేదా వేధింపులకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళా ప్రాంగణంలో త్వరలో ప్రభుత్వ వృద్ధాశ్రమం అందుబాటులోకి రానుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ సూర్యారావు, డీఎంహెచ్ఓ లలితాదేవి, మెప్మా పీడీ అలీమ్, సీడీపీఓలు చంద్రకళ, రత్నం, రెడ్క్రాస్ సొసైటీ సభ్యురాలు జ్యోతి, ఎఫ్ఆర్ఓ సతీష్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు డి. అశోక్, విజయరావు, వయోవృద్ధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ విజేతలకు అందించే బహుమతులు, మెడల్స్ ను ఆవిష్కరించిన జగ్గారెడ్డి

**సంగారెడ్డిలో నేడు ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్**

**సంగారెడ్డి వుదయం**

సంగారెడ్డి పట్టణంలోని చౌహాన్ ఫంక్షన్ హాల్‌లో అక్టోబర్ 2న నిర్వహించనున్న ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఈ పోటీల్లో విజేతలకు అందజేయనున్న మెడల్స్, బహుమతులను గురువారం నిర్వాహకులు TPCC వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ ఎండీ సాజిద్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ లింగం యాదవ్ న పరామర్శించిన మాజీ ఎంపీపీ

**వుదయం న్యూస్ శివ్వంపేట అక్టోబర్ 01.....**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ లింగం యాదవ్ అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి రావడం జరిగింది. ఇట్టి సమాచారాన్ని తెలుసుకున్న మెదక్ జిల్లా మాజీ ఎంపీపీలా ఫోరం అధ్యక్షులు శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తిమ్మాపూర్ లోని లింగం యాదవ్ స్వగృహానికి విచ్చేసి లింగం యాదవ్ ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు. ఉప సర్పంచ్ శ్రావణి ప్రవీణ్ గౌడ్. మహేందర్ రెడ్డి. బాబురావు. మాజీ సర్పంచ్ అనుష అశోక్ గౌడ్. వార్డు సభ్యులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ విజేతలకు అందించే బహుమతులు, మెడల్స్ ను ఆవిష్కరించిన జగ్గారెడ్డి

**సంగారెడ్డిలో నేడు ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్**

**సంగారెడ్డి వుదయం**

సంగారెడ్డి పట్టణంలోని చౌహాన్ ఫంక్షన్ హాల్‌లో అక్టోబర్ 2న నిర్వహించనున్న ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఈ పోటీల్లో విజేతలకు అందజేయనున్న మెడల్స్, బహుమతులను గురువారం నిర్వాహకులు TPCC వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ ఎండీ సాజిద్, నాయకులు



బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీలో అవినీతి ఆరోపణల దుమారం!

**పన్నుల తగ్గింపుల నుంచి షాపుల అద్దెల వరకు.. అంతా అనుమానాస్పదమేనా?**

**ఒక్కరోజే వంద ఫైళ్ల పరిష్కారమా?.. రూ.2 కోట్ల ముడుపుల ఆరోపణలు**

**అద్దెల వసూళ్లలో రూ.35 లక్షల అక్రమాలంటూ బీజేపీ ఆరోపణ**

**కలెక్టర్‌కు ఫిర్యాదు.. విజిలెన్స్ విచారణకు రామాంజనేయులు డిమాండ్**

**గద్వాల అక్టోబర్ 01 (వుదయం బ్యూరో)**

గద్వాల మున్సిపాలిటీలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలు, అవకతవ కలపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు టీ. రామాంజనేయులు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఆస్తిపన్నుల తగ్గింపులు, షాపుల అద్దెల వసూళ్లు, లేఅవుట్ స్థలాల కేటాయింపులు, సాధారణ నిధుల వినియోగం, సమీకృత మార్కెట్ల కేటాయింపులు తదితర అంశాల్లో పలు అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. వీటన్నింటిపైనా సమగ్ర విచారణ జరిపి అసలు నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు బీజేపీ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను కలిసి వినతిపత్రం సమర్పించారు. రూ.35 లక్షల అద్దెలు.. రూ.11 లక్షలకే లెక్కా? గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని ఐడీఎస్ఎంటీ షాపుల అద్దెల వసూళ్లలో భారీగా అవకతవకలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయని రామాంజనేయులు తెలిపారు. దాదాపు రూ.35 లక్షల మేర అక్రమాలు జరిగాయని ఆరోపణలు వస్తుండగా.. అధికారులు మాత్రం సుమారు రూ.11 లక్షలకే లెక్కలు చూపుతున్నారని పేర్కొన్నారు. అసలు బకాయిలెంత? వసూలైనదెంత? మున్సిపాలిటీ ఖాతాలో జమైందెంత? అనే అంశాలను రికార్డుల ఆధారంగా పూర్తిస్థాయిలో పరిశీలించి వాస్తవాలను నిగ్గు తేల్చాలని కోరారు. కౌన్సిల్ అనుమతి లేకుండానే పన్ను తగ్గింపులా? గత మార్చిలో మున్సిపల్ కౌన్సిల్ అనుమతులు లేకుండానే పెద్ద ఎత్తున ఆస్తిపన్నులను తగ్గించినట్లు ఆరోపణలు ఉన్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు తెలిపారు. పన్నుల తగ్గింపులకు కారణాలేమిటి? ఎవరి ఆదేశాల మేరకు ఈ నిర్ణయాలు తీసుకున్నారు? ఎంత మందికి ప్రయోజనం కలిగింది? అనే అంశాలను విచారించాలని డిమాండ్ చేశారు. పది శాతం స్థలాల కేటాయింపులో నిబంధనలు ఎక్కడ? లేఅవుట్‌లో పది శాతం స్థలాల కేటాయింపు, అలాగే పది శాతం కేటాయింపులకు సంబంధించిన వ్యవహారంలో నిబంధనలు పాటించారా లేదా అన్నదానిపై సమగ్ర విచారణ జరపాలని రామాంజనేయులు కోరారు. సంబంధిత ఫైళ్లు, తీర్మానాలు, అనుమ తులు, కేటాయింపుల వివరాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. సాధారణ నిధులకు 'కోత'.. రూ.5 కోట్ల తీర్మానంపై కాలయాపన? మున్సిపాలిటీ సాధారణ నిధులను జీతభత్యాల అవసరాలకు వినియోగించకుండా ప్రాధాన్యత లేని సివిల్ పనులకు మళ్లిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని ఆయన అన్నారు. దాదాపు రూ.5 కోట్లకు తీర్మానం చేసినప్పటికీ ఇప్పటికీ కాలయాపన ఎందుకు జరుగుతోంది? అని ప్రశ్నించారు. నిధుల వినియోగంపై పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహించి ప్రతి రూపాయికి లెక్క తేల్చాలని డిమాండ్ చేశారు.

**ఒక్కరోజే వంద ఫైళ్లు.. రూ.2 కోట్ల ముడుపులా?**

మున్సిపాలిటీలో ఆర్థిక నియంత్రణాధికారి లేకున్నా ఇన్‌చార్జ్ కమిషనర్ ఉన్న సమయంలో ఒక్కరోజులో సుమారు వంద ఆస్తిపన్ను ఫైళ్లను పరిష్కరించినట్లు, ఈ వ్యవహారంలో రూ.2 కోట్ల మేర ముడుపులు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయని రామాంజనేయులు తెలిపారు. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత అన్నది తేల్చేందుకు సంబంధిత ఫైళ్లు, పన్ను మార్పుల వివరాలు, అనుమతులు, అధికారుల సంతకాలను పూర్తిగా పరిశీలించాలని కోరారు. సమీకృత మార్కెట్లలో 'ఇష్టారాజ్యం' జరిగిందా? సమీకృత మార్కెట్ల కేటాయింపులపైనా బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ప్రభుత్వ ధరకు మాత్రమే పోటీదారులను పరిమితం చేసి, పలువురిని వివిధ ఆరోపణలతో తొలగించి, చివరకు అధికార పార్టీకి చెందిన నాయకులకు కేటాయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని రామాంజనేయులు తెలిపారు. టెండర్ ప్రక్రియ నుంచి తుది కేటాయింపు వరకు జరిగిన మొత్తం వ్యవహారాన్ని సమగ్రంగా విచారించాలని డిమాండ్ చేశారు. పాత అద్దెలతోనే వసూళ్లు.. మున్సిపాలిటీకి ఆదాయ నష్టమా? గతంలో కేటాయించిన షాపుల అద్దెలను ఇప్పటికీ పెంచకుండా, కొత్త వారికి కేటాయించకుండా బిల్ కలెక్టర్లు పాత అద్దెలనే వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోందని పేర్కొన్నారు. షాపుల వారీగా అద్దెలు, వసూళ్లు, బకాయిలు, కేటాయింపులపై ప్రత్యేక తనిఖీ నిర్వహించి మున్సిపాలిటీకి ఎంత ఆదాయ నష్టం జరిగిందో తేల్చాలని కోరారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి మున్సిపాలిటీలో ఆరోపణలు ఎదురవుతున్న ప్రతి అంశంపైనా విజిలెన్స్ లేదా ఉన్నతస్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఆరోపణలు విచారణలో నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి శ్రీను, కౌన్సిలర్లు శాలన్న, చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కృతజ్ఞత సభకుహాజరుకావాల్సిందిగా జగ్గారెడ్డి ని ఆహ్వానించిన గ్రామపాలనాధికారులు



**సంగారెడ్డి వుదయం**

గ్రామ పాలన అధికారులుగా నియామకం జరిగి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా రేపు సంగారెడ్డిలో నిర్వహిస్తున్న కృతజ్ఞత సభ కు హాజరుకావాలని జిపివో ల సంఘం నాయకులు జగ్గారెడ్డి ని అహ్వానించారు. గురువారం ఐబీ గెస్ట్ హౌస్ లో కలిసి ఈ మేరకు ఆహ్వానం పలికారు. గత ప్రభుత్వం లో విఆర్వో వ్యవస్థ ను చిన్నాభిన్నం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం లో తిరిగి తమ స్వంత శాఖలకు వచ్చామని జగ్గారెడ్డి కి వివరించారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తూ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిపివో ల కు జగ్గారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిపివో ల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి , సుజాత లు , నాయకులు బొంగుల రవి, కూన సంతోష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ లు పాల్గొన్నారు

# గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడు మృతి

**నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబరు 01 (వుదయం ప్రతినిధి):**



మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చికొండ్ర రామచంద్రుడు గుండెపోటుతో మృతి చెందడం పట్ల మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. రామచంద్రుడు అకాల మరణం తీవ్ర బాధాకరమని, పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. త్వరలో కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# పరామర్శించిన డీసీసీ అధ్యక్షులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**వుదయం మనూరు అక్టోబర్:1**

నారాయణఖేడ్ నియోజకవర్గం,మనూర్ మండలం,వల్లూర్ గ్రామ డీలర్,సామెల్ అనారోగ్యం తో మృతి,చెందిన విషయం తెలుసుకొని,వారి స్వగృహానికి,వెళ్లి వారి కుటుంబ,సభ్యులను పరామర్శించి,వారికి ధైర్యాన్ని చెప్పి,అండగా ఉంటామని,తెలియజేసిన సంగారెడ్డి,జిల్లా డీసీసీ అధ్యక్షులు,పట్లోల చంద్రశేఖర్,రెడ్డి వారి వెంట,మోహన్ రెడ్డి. సర్పంచ్ షాకీర్ సోదరుడు,జాహగిర్. మాజీ సర్పంచ్, సంజీవ్ పాటిల్. ప్రదీప్. కాంగ్రెస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నిషేధిత మత్తు పదార్థాలు పట్టివేత



- **లక్ష వరకు విలువ ఉంటుందన్న**
- **ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు**

**ఆందోల్. జోగిపేట్.. వుదయం.**

గురువారం.మండల పరిధిలోని అన్న సాగర్ సమీపంలో నిషేధిత మత్తు పదార్థం, అల్ప్రజోలం కలిగి ఉన్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ ఏడుకొండలుతెలిపారు. గురువారం జోగిపేట్ పరిధిలోని అన్న సాగర్ వద్ద ఆల్ప జోలం మత్తుపదార్థాలు విక్రయాలు జరుపుతున్నారని విశ్వేషనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్, ఎక్సైజ్ అధికారులు జరిపిన దాడుల్లో అనుమానాస్పదంగా సంతరిస్తున్న అన్న సాగర్ గ్రామానికి చెందిన నరసింహ గౌడ్ ను విచారించగా అతని వద్ద ఉన్న ( 81 ) గ్రాముల లక్ష విలువైన నిషేధిత ఆల్ఫా జోలం ను పట్టుకొని రిమాండ్ చేసినట్లు తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా నిషేధిత మత్తు పదార్థాలు కలిగి ఉన్న, క్రయవిక్రయాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పంచాయతీ చెక్కులకు ఇక బ్రేక్ లేదు!





GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE COMMISSIONER OF PANCHAYAT RAJ AND RURAL EMPLOYMENT,
Sd/- D.Divya
Commissioner, PR&RE
// Attested //
Dy. Commissioner, PR&RE (Pts)

**బిల్లుల చెల్లింపుల్లో జాప్యానికి చెక్.. ఉప సర్పంచ్‌లకు ప్రభుత్వం కీలక ఆదేశాలు**
**హర్షం వ్యక్తం చేసిన సర్పంచ్లులు**

**పర్వతగిరి అక్టోబర్ 1 ( వుదయం ప్రతినిధి ):**

గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపులకు అడ్డంకులు లేకుండా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీల్లో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల మధ్య చెక్కులపై సంతకాల విషయంలో తలెత్తుతున్న వివాదాలు, అనవసర జాప్యాలకు చెక్ పెట్టేలా ఆదేశాలు జారీ చేసింది.
పంచాయతీ చెక్కులపై ఉప సర్పంచ్ సంతకం చేయడంలోకారణం లేకుండా ఏడు రోజులకు మించి జాప్యం చేస్తే జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలని ఆదేశించింది. ఉద్దేశపూర్వకంగా జాప్యం చేసినట్లు విచారణలో తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

**జాప్యం చేస్తే జాయింట్ చెక్ పవర్**

ఉప సర్పంచ్ కారణం లేకుండా చెక్కులపై సంతకం చేయకుండా ఏడు రోజులకు మించి జాప్యం చేస్తే, ఆయన స్థానంలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓ లేదా ఎంపీడీవోలో ఒకరికి జాయింట్ చెక్ పవర్ కల్పించేలా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పంచాయతీల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చెక్కుల చెల్లింపుల ప్రక్రియలో ఉద్దేశపూర్వకంగా అడ్డంకులు సృష్టించకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు సంబంధిత ఉత్తర్వులు జారీ అయ్యాయి.
పర్వతగిరి మండల కేంద్రంలో సర్పంచులు మంత్రి సీతక్క కు అభినందనలు,ధన్యవాదములు తెలిపారు.

# క్రీడల్లో ఎంజేపీ దౌల్తాబాద్ జోరు

**జిల్లా స్థాయి పోటీల్లో పతకాల పంట.. రాష్ట్ర స్థాయికి 10 మంది ఎంపిక**



**దౌల్తాబాద్, అక్టోబర్ 1(వుదయం):**

మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల, కళాశాల దౌల్తాబాద్ విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటారు. సిద్దిపేట జిల్లా, ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

**ఖోఖో, వాలీబాల్‌లో ప్రతిభ**

ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17, అండర్ 14 సిద్దిపేట జిల్లా స్థాయి పోటీల్లో ఎంజేపీ దౌల్తాబాద్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్ 17 వాలీబాల్‌లో ద్వితీయ స్థానం, ఖోఖోలో ప్రథమ స్థానం సాధించగా.. అండర్ 14 కబడ్డీలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విభాగాల్లో మొత్తం 40 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కాగా, వారిలో 10 మంది ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు.
అండర్ 19 విభాగంలోనూ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. వాలీబాల్, ఖోఖోలో ప్రథమ స్థానాలు సాధించారు. ఈ విభాగం నుంచి తొమ్మిది మంది విద్యార్థులు ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

**హాకీ, ఫుట్‌బాల్‌లో రాష్ట్ర స్థాయికి..**

ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో నిర్వహించిన హాకీ, ఫుట్ బాల్ పోటీల్లోనూ ఎంజేపీ విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 14, అండర్ 17 హాకీ విభాగాల్లో విశ్వాస్, నితీష్, నవదీప్, కృష్ణప్రసాద్, శ్రీధర్, గిరీష్, మణిదీప్, అక్షిత్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 19 ఫుట్ బాల్‌లో జోష్ణు, గోపాల్ రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు.

**అథ్లెటిక్స్‌లో పతకాల వెల్లువ**

సీనియర్ అథ్లెటిక్స్‌లో ఎంజేపీ విద్యార్థులు మొత్తం 10 పతకాలు సాధించారు. ఇందులో నాలుగు స్వర్ణాలు, మూడు రజతాలు, మూడు కాంస్య పతకాలు ఉన్నాయి. విష్ణు, శివకుమార్, శ్రీకాంత్, సంజయ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.వ్యక్తిగత విభాగాల్లోనూ విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. 8వ తరగతి విద్యార్థి భాను ప్రసాద్ ట్రైయాథ్లాన్‌బిలో రజతం సాధించాడు. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థి దేవిదాస్ 100 మీటర్ల పరుగులో స్వర్ణం, లాంగ్‌జంప్‌లో రజతం సాధించాడు. 10వ



తరగతి విద్యార్థి రాఘవేంద్ర 80 మీటర్ల పరుగులో స్వర్ణం, జె.విష్ణు 600 మీటర్ల పరుగులో, టి.ప్రవీణ్ 1000 మీటర్ల పరుగులో స్వర్ణాలు సాధించారు. కె.శ్రీకాంత్ రెండు రజత పతకాలు, రాహుల్ 1000 మీటర్ల పరుగులో కాంస్య పతకం సాధించారు.సబ్ జూనియర్ అథ్లెటిక్స్‌లో రిత్విక్, అనిరుద్, సాక్షిత్ (అండర్ 10), రానా రథ్విక్ (అండర్ 12) పతకాలు సాధించారు. ఆర్టిస్టిక్ యోగా విభాగంలో మనోజ్, అశ్విత్ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

**అభినందనలు**

క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న, ఫిజికల్ డైరెక్టర్ సాయికృష్ణ, పీఈటీలు బస్వరాజ్, దాంబుతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్ర స్థాయిలోనూ ఇదే స్ఫూర్తితో రాణించి పాఠశాల, కళాశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# నిర్భయంగా పరీక్షలు రాయాలి

**సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షలను పరిశీలించిన మండల విద్యాధికారి**

**దౌల్తాబాద్, అక్టోబర్ 1(వుదయం):**

విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా సమ్మేటివ్ అసెస్‌మెంట్ 1 పరీక్షలను నిర్భయంగా రాయాలని మండల విద్యాధికారి సూచించారు. గురువారం దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలను ఏ విధంగా రాశారో అదే విధంగా సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలను కూడా ఆత్మవిశ్వాసంతో రాయాలన్నారు. పరీక్షల్లో ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు చర్యలు తీసుకోవాలన్నారు.

**9వ తరగతి జవాబు పత్రాలకు బాహ్య మూల్యాంకనం**

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వుల మేరకు కొన్ని జిల్లాల్లో 6, 9వ తరగతుల జవాబు పత్రాలకు బాహ్య మూల్యాంకనం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో కేవలం 9వ తరగతి జవాబు పత్రాలకు మాత్రమే బాహ్య మూల్యాంకనం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.
మండల పరిధిలోని దొమ్మాట, తిర్మలాపూర్, దౌల్తాబాద్, ముబారస్‌పూర్, ఇందుప్రియాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో నిర్వహించిన 9వ తరగతి పరీక్షల జవాబు పత్రాలను నిబంధనల ప్రకారం సీల్ చేసి జాగ్రత్తగా మండల వనరుల కేంద్రానికి అందించాలని సూచించారు.



**పరీక్షలకు ముందస్తు సన్నద్ధత**

ఉదయం పరీక్ష ఉన్న విద్యార్థులు పరీక్ష పూర్తయిన అనంతరం మరుసటి రోజు నిర్వహించే పరీక్షకు సన్నద్ధం కావాలని, మధ్యాహ్నం పరీక్ష ఉన్న విద్యార్థులు ఉదయం నుంచే పరీక్షకు అవసరమైన పునశ్చరణ చేసుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన సహకారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.
కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాసిత్, ఉపాధ్యాయులు యాదగిరి, రమేష్, రాజు, చంద్రం, సీఆర్‌పీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట లో స్మార్ట్ రేషన్ కార్డులో పంపిణీ

**కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు న్యాయం**
**ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**(వుదయం ) పెద్ద శంకరంపేట్ అక్టోబర్ 01**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకార్యక్రమంలో భాగంగా శంకరంపేట మండలానికి చెందిన రేషన్ లబ్ధిదారులకు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈరోజు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.**

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు రేషన్ సరుకుల పంపిణీ మరింత సులభతరం కావడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు.
పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన పౌర సేవలు, సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రేషన్ కార్డుల కోసం అర్హత కలిగిన



వారు సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. శంకరంపేట మండల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన సర్పంచులు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# నూతన అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

**కాలనీవాసుల నెరవేరిన చిరకాల కోరిక..**

**పూడూర్ , అక్టోబర్ 01 (వుదయం ):**

వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని మున్సిపల్ కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ గురువారం ప్రారంభించారు. వార్డులోని గర్భిణులు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్య సేవలు, పూర్వ ప్రాథమిక విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వార్డులోని బిసి
కాలనీ, మందుల కాలనీ, ఖాన్ కాలనీకి అంగన్‌వాడీ కేంద్రం లేకపోవడంతో కాలనీవాసులు చాలా కాలంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్‌వాడీ సేవలు పొందేందుకు జాతీయ రహదారి ని దాటి అక్కడ వున్న





కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. దీంతో చిన్నపిల్లలతో పాటు మహిళలు రాకపోకల్లో ఇబ్బందులు పడినట్లు స్థానికులు తెలిపారు.
ప్రస్తుతం ఖాన్ కాలనీలోనే అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం కావడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ కాలనీలోనే ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావడం వల్ల మహిళలు, చిన్నారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ కేంద్రాన్ని మంజూరు చేసి ప్రారంభించిన కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీకి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పిల్లలకు బాలామృతం, పౌష్టికాహారం, గుడ్లు, మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యలక్ష్మి పథకం కింద పౌష్టికాహార సేవలు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల సహకారంతో పిల్లలు, గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు, టీకాలు నిర్వహించనున్నట్లు అన్నారు.మూడేళ్ళ నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించడంతో పాటు వారి శారీరక, మానసిక వికాసానికి అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. వార్డులోని అర్హులైన గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకొని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త తో పాటుకాలానికి చెందిన మహిళలు చిన్నారులు కాలనీ చెందిన పలువురు పాల్గొన్నారు.

# ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.**
**ఓటర్లను కార్యాలయాలకు పిలిచి నోటీసులు, పత్రాలు స్వీకరించరాదు.**
**బీఎల్ఓలు ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేసి, పత్రాలను ఇంటి వద్దే స్వీకరించాలి.**
**ఫారం-6, 7, 8 పెండింగ్, పరిష్కార వివరాలను రాజకీయ పార్టీలకు అందించాలి.**

**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 1.**

ఎస్ఐఆర్2026 ప్రక్రియను భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎస్ఐఆర్2026, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. సాధారణంగా ఓటర్లను విచారణ (హియరింగ్) కోసం కార్యాలయాలకు పిలవరాదని తెలిపారు. ఫారం6 డిక్లరేషన్ తప్పనిసరికొత్త ఓటరు నమోదు కోసం ఫారం6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండాలని సీఈఓ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ నిర్వహించని రాష్ట్రాల్లో డిక్లరేషన్ అవసరం లేకపోయినప్పటికీ, తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించి డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం 6, ఫారం7కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఫారం6, పెండింగ్ నోటీసులు, ఫారం7, ఫారం8కు సంబంధించిన వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని సీఈఓ సూచించారు. వారం రోజుల్లో హియరింగ్ పూర్తి చేస్తాంవీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 1,94,395 హియరింగ్‌లకు గాను ఇప్పటివరకు 1,04,181 హియరింగ్‌లు పూర్తయ్యాయని, ఇంకా 90,214 హియరింగ్‌లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.



పెండింగ్‌లో ఉన్న హియరింగ్‌లను వారం రోజుల్లోగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఎస్ఐఆర్2026 ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను పారదర్శకంగా పూర్తి చేయాలని సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్. కిషోర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వై.వి. గణేష్, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఎలక్షన్ సూపరింటెండెంట్ రజిని తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడి రేసులో బంటు విద్యాసాగర్

**చింతల్‌గట్టు సర్పంచ్‌కు పలువురు సర్పంచుల మద్దతు.. సమస్యల పరిష్కారానికి పోరాడుతానని ప్రకటన**

**కోహీర్, అక్టోబరు 1 (వుదయం ప్రతినిధి):**



కోహీర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్ష పదవికి చింతల్‌గట్టు గ్రామ సర్పంచ్ బంటు విద్యాసాగర్ పోటీలో ఉన్నట్లు గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు తనకు మద్దతు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఫోరం అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పిస్తే మండలంలోని సర్పంచ్‌ల తరఫున ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం పోరాడుతానని తెలిపారు.గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు, అభివృద్ధి పనులు, సర్పంచ్‌ల హక్కులు తదితర అంశాలపై ఐక్యంగా ముందుకు సాగుతానన్నారు.మండలంలోని సర్పంచ్‌లు తనకు మద్దతు తెలిపి అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగిస్తే, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని విద్యాసాగర్ పేర్కొన్నారు.

# MRO ను సన్మానించిన 'అత్నూర్' ఉపసర్పంచ్,కాంగ్రేస్ యూత్ అధ్యక్షుడు"



**న్యాల్కల్ అక్టోబర్-1 (వుదయం ప్రతినిధి)**

న్యాల్కల్ మండలం లో 16నెలలు తహసీల్దార్,గా పనిచేసిన ప్రభువులు ,సార్,కు న్యాల్కల్ మండలం లోని అత్నూర్ గ్రామ ఉపసర్పంచ్ అశోక్ మరియు కాంగ్రేస్ యూత్ అధ్యక్షుడు పాండు, సార్ గార్కి శాలువాతో సన్మానించి, పూలమాలతో సత్కారించి పదవి విరమణ అభినందనలు తెలిపారు.ఉప సర్పంచ్,అశోక్ &యువ నాయకుడు మాట్లాడుతూ న్యాల్ కల్ మండలంలోని ప్రజలకు ప్రభుత్వానికి అనుబంధంగా పని చేశారు.ప్రజలతో ఏకమై, ప్రజల సమస్యలను పార్దర్శకంగా, సామరస్యంగా పనులు చేశారు అని తెలపడం జరిగింది.సార్ మమ్మల్ని విడిచి వెళ్లడం చాలా బాధగా ఉంది అన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జన్ను భాస్కర్‌కు ఘన నివాళి





**ఐనవోలు అక్టోబర్ 1 ( వుదయం ప్రతినిధి ):**

నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఐలోని మండల అధ్యక్షుడు నకరికంటి మోహన్ గౌడ్ పంతిని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, అడ్వకేట్ జన్ను భాస్కర్ మృతిచెందడంతో ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మోహన్ గౌడ్ మాట్లాడుతూ జన్ను భాస్కర్ మృతి కాంగ్రెస్ పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కక్కిరపల్లి సర్పంచ్ కంచర్ల వాణి, రామ్‌నగర్ సర్పంచ్ స్వాతి, పంతిని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల అనుభవం యువతకు మార్గదర్శకం!

**వృద్ధులను ఆదరించాలి.. వారి జ్ఞానాన్ని అందిపుచ్చుకుని సమాజ సేవకు అంకితం కావాలి.**
**సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఘటిక మల్లయ్య**

**పర్వతగిరి ,అక్టోబర్ 1 ( వుదయం ప్రతినిధి ):**

వయోవృద్ధులను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, వారి జీవిత అనుభవం, జ్ఞానాన్ని యువత అందిపుచ్చుకుని సమాజ సేవకు అంకితం కావాలని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఘటిక మల్లయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని చింతనెక్కొండ గ్రామంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఉత్సవాన్ని నిర్వహించారు.
గ్రామ సర్పంచ్ గాడుదుల రమేష్ యాదవ్, చింతనెక్కొండ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ బ్రాంచ్ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ పల్లెపాటి రామచంద్రరావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఘటిక మల్లయ్య మాట్లాడుతూ.. వయోవృద్ధుల పట్ల యువత గౌరవభావంతో వ్యవహరించాలని, వారి అనుభవాలను సమాజ అభ్యున్నతికి వినియోగించుకోవాలని సూచించారు.
రాబోయే 20 ఏళ్లలో వృద్ధుల జనాభా 20 నుండి 25 శాతానికి పెరిగే అవకాశం ఉందని, వారి సంక్షేమానికి 'అటల్ వాయు అభ్యుదయ యోజన', 70 ఏళ్లు దాటిన వారికి 'వందన స్కీమ్' వంటి వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అనంతరం వృద్ధులతో కలిసి చేసి దినోత్సవ సందర్భంగా మాజీ ఎంపీటీసీ, చౌటపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ పల్లెపాటి రామచంద్రరావు, మాజీ సర్పంచ్ సంకినేని ధర్మారావు, సీనియర్ సిటిజన్ దబ్బేట రత్నం, చింతనెక్కొండ హితకారిణి సేవా సంఘం బ్రాంచ్ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ దబ్బేట నరసింహులను సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ తరఫున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఘటిక స్వామి, దబ్బేట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీల హక్కుల కోసం ఐక్య ఉద్యమం

**అక్టోబర్ 16న బీసీ హక్కుల సాధన సమితి 2వ మహాసభలు**

**రాయపర్తి అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):**



బీసీల హక్కుల సాధన కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్య ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా జాయింట్ సెక్రెటరీ బొట్ల శ్రీనివాస్ అన్నారు. అక్టోబర్ 16న వరంగల్ పట్టణంలోని శిలాసగర్ రాజశ్రీ గార్డెన్ లో నిర్వహించనున్న బీసీ హక్కుల సాధన సమితి 2వ మహాసభల కరపత్రాలను రాయపర్తి మండల కేంద్రంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ సెక్రటరీ బొట్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రావుల అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మచ్చా కుమారస్వామి, గౌరవ అధ్యక్షుడు గజవెల్లి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లా ఎల్లాగౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న జనాభా లెక్కలతో పాటు బీసీలకు కులాల వారీగా జనగణన చేపట్టాలని, ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ నంబర్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీల జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంట్‌తో పాటు బడ్జెట్‌లోనూ తగిన వాటా కల్పించాలని కోరారు. బీసీల హక్కుల సాధనకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న మహాసభలకు 12 మండలాల నుంచి వందలాది మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. మహాసభల విజయవంతానికి పోస్టర్ ఆవిష్కరణలు, మైక్ ప్రచారం, ప్రచార జాత వంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయపర్తి మండలం నుంచి 200 మంది ప్రతినిధులను తరలించనున్నట్లు వెల్లడించారు. మహాసభల విజయవంతానికి బీసీలంతా ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పాము మనోహర్, చిట్యాల వెంకటేశ్వర్లు, దేశబోయిన ఉపేందర్, మచ్చ రమేష్, మారోజు వెంకటేశ్వర్లు, ఎనగందుల యాదగిరి, పులి ఓంకార్, పుల్లా శ్రీనివాస్, గుంటుక నాగరాజు, ఎనగందుల నర్సింహరాములు పాల్గొన్నారు.

# అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**పార్టీ నిర్ణయించే అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి.**
**ఎమ్మెల్సీ ఎన్నికలపై నాయకుల సమావేశం.**
**మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి.**

**ఖానాపురం, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):**



వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసేందుకు మండలంలో ఉన్న పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య మండలంలో ఉన్న పట్టభద్రులందరికి తెలిపారు. మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఇంటి వద్ద బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల ఓటర్ల నమోదుపై సమావేశం మండల పార్టీ అధ్యక్షుని అధ్యక్షతన ఏర్పాటు చేసి మాజీ ఎంపీపీ, మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించే అభ్యర్థి విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకుల సమక్షంలో చర్చించుకున్నట్లు తెలుపుతూ, గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 1600 పై చిలుకు పట్టభద్రుల ఓటర్లు నమోదు అయ్యాయని తెలుపుతూ మరల ఇంకా ఎక్కువ మొత్తంలో పట్టభద్రులను ఓట్లను నమోదు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుపుతూ, మండల వ్యాప్తంగా అర్హత ఉన్న పట్టభద్రులు తమ ఓటును ఆన్లైన్ ద్వారా గాని మీ సేవ ద్వారా గాని సెల్ ఫోన్ ద్వారా గాని నమోదు చేసుకోవాలని మండలంలోని 21 గ్రామపంచాయతీలోని పట్టభద్రులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, నాయకులు రామసాయం ఉపేందర్ రెడ్డి, కోలే సుధాకర్, బుస అశోక్, బందారపు శ్రీనివాస్ గౌడ్, అబోతే అశోక్, కోరే రాము, ముద్దంగుల సంపత్, పోతరాజు దేవేందర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మేటివ్-1 పరీక్షల నిర్వహణపై పరిశీలన

**విద్యార్థులు భయరహితంగా పరీక్షలు రాయాలి: జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి కృష్ణమూర్తి**

**రాయపర్తి, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):**



రాయపర్తి మండలంలోని పెర్క వేడు, కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న సమ్మేటివ్ అసెస్మెంట్ 1 పరీక్షలను జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి గారే కృష్ణమూర్తి గురువారం పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి. రంగయ్యనాయుడు ఆదేశాల మేరకు ఆయన పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కృష్ణమూర్తి.. సమ్మేటివ్ 1 పరీక్షలను ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా సమర్థవంతంగా రాయాలని సూచించారు. ప్రశ్నాపత్రాన్ని కేటాయించిన సమయంలో క్షుణ్ణంగా చదివి, ప్రశ్నలను అర్థం చేసుకున్న అనంతరం సమాధానాలు రాయాలన్నారు. జవాబు పత్రాలను మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు స్పష్టంగా అర్థమయ్యేలా మంచి రాతతో సమాధానాలు రాయాలని సూచించారు. ప్రతి పరీక్ష అనంతరం తదుపరి పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. పాఠశాల పని వేళల్లో ఉదయం, మధ్యాహ్నం విరామ సమయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు పరీక్షలపై అవసరమైన మార్గదర్శకాలు అందించాలన్నారు. 9వ తరగతి జవాబు పత్రాలకు బాహ్య మూల్యాంకనం ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఈ విద్యాసంవత్సరం నుంచి జిల్లాలో 9వ తరగతి విద్యార్థుల జవాబు పత్రాలకు బాహ్య మూల్యాంకనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకుని జవాబు పత్రాలను మండల కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. రోజువారీ పరీక్షల జవాబు పత్రాలను తరగతి, సబ్జెక్టుల వారీగా మూల్యాంకనం చేసి, ఫలితాలను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విటోబ, పెరికవేడు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ప్రమోద్, ఉపాధ్యాయులు రమేష్, సమ్మయ్య, బాబురావు, నరేందర్, నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్ మిలన్ సేవా' కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్

**వర్ధన్నపేట, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని 3, 4వ డివిజన్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో 'అంగన్ మిలన్ సేవా' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవలందిస్తున్న టీచర్లు, ఆయాలను శాలువాలతో సత్కరించి అభినందించారు. చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషణ కోసం అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సేవలను కొండేటి శ్రీధర్ ప్రశంసించారు. గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలపై వివరించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు తదితర పోషకాహారాన్ని పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు అరుణ్ రాజు, జిల్లా నాయకుడు కొండేటి సత్యం, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మంజులారెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రేణుక, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉష, జిల్లా ప్రధాన కార్యదర్శి శైలశ్రీ, మాజీ కౌన్సిలర్ కొండేటి అనిత, పెద్దూరి వెంకటేశం, వర్ధన్నపేట నియోజకవర్గ పోటీ చేసిన అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి, రాజు, బీజేవైఎం నాయకులు మహంత్, అనిల్, గిరిప్రసాద్, దేవేందర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం



**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 1:**

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ బాలసముద్రంలోని ఆదిత్య బిర్లా క్యాపిటల్ వన్ ఏబీసీ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సహకారంతో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆదిత్య బిర్లా క్యాపిటల్ వన్ ఏబీసీ వరంగల్ బ్రాంచ్ మేనేజర్ వివేక్ అగర్వాల్ ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వివేక్ అగర్వాల్ మాట్లాడుతూ 18 నుంచి 60 సంవత్సరాల వయస్సు కలిగిన ఆరోగ్యవంతమైన యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో ఆదిత్య బిర్లా క్యాపిటల్ కుటుంబ సభ్యులు 20 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), వి. రామకృష్ణ రెడ్డి, లేఖనా బోహ్రా, ఎస్. శ్వేత, డి. వినిక్ కుమార్, కె. దుర్గాప్రసాద్, టి. అర్జున్, ఎ. బుచ్చి రెడ్డి, సిహెచ్. భూపాల్ రెడ్డి, పృథ్వి, పి. మహేష్, జె. రాజు, మధుకర్, రాజ్ కుమార్, ధనీష్, అరుణ్ కుమార్, ఎన్. కిరణ్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, గజ్జెల సుమన్, మునిగాల రాంప్రసాద్, ఉప్పరపల్లి రాజ్ కుమార్, ఊరటి రవికుమార్, అలువల పృథ్వి, ఎస్.కె. ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌డీఎఫ్ కల్లెడ హైస్కూల్‌లో బొడ్డమ్మ పండుగ వేడుకలు

**పర్వతగిరి , అక్టోబర్ 01 ( వుదయం ప్రతినిధి ):**

పర్వతగిరి మండలం కల్లెడలోని ఆర్‌డీఎఫ్ హైస్కూల్‌లో బొడ్డమ్మ పండుగ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి బొడ్డమ్మను అలంకరించి, పూలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.విద్యార్థినులు బొడ్డమ్మ చుట్టూ పాటలు పాడుతూ, సంప్రదాయ బతుకమ్మ ఆటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ ఉపాధ్యాయులు పండుగ ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్ ఇంచార్జిస్ ఏ. సంతోష్, జి. రమేష్ ఏవో ఎస్. రాజు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.

# పోషక విలువలు కలిగిన ఆహారము గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాలి

**అంగన్వాడిల ఆధ్వర్యంలో రకాల వంటకాల ప్రదర్శన.**
**గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, వృద్ధులకు సన్మానం.**
**ఘనంగా 9వ పోషణ మాసం మండల స్థాయి సదస్సు.**
**తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో అద్వైత.**

**ఖానాపురం, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):**





పోషకాలు కలిగిన ఆహారంను గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకుంటే ఆరోగ్యంగా హెల్దీగా ఉంటారని తాహసిల్దార్ నంగునూరి రమేష్, మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మండల స్థాయి తొమ్మిదవ పోషణ మాసం సదస్సును అంగన్వాడి సూపర్వైజర్ రమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ దాసరి రమేష్, మండల సమైక్య ఏపిఎం రమాదేవి, షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జన్ను ప్రభాకర్, ఏఎన్ఎం రాగం సునీత పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారము ఆకుకూరలు తీసుకుంటే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలుపుతూ, అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు అందించే పోషక ఆహారం చాలా బాగుంటుందని తెలుపుతూ, అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం పిల్లలు క్రమశిక్షణగా అక్షరాలు నేర్చుకునే విధంగా టీచర్లు ఆయాలు చూసుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పూలు పండ్లు గాజులతో ఘనంగా శ్రీమంతాలు చేశారు. అలాగే వృద్ధులను టవల్స్ తో ఘనంగా సన్మానం చేశారు. అంగన్వాడి ఆధ్వర్యంలో తహసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, కు ఘనంగా అంగన్వాడి సూపర్వైజర్ టీచర్లు ఆయాలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు ఆయాలు గర్భిణీ స్త్రీలు తల్లులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష

**కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు**
**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**

**చిట్యాల, అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి) :**



కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అధికార పార్టీ నాయకులు భావించి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రామారావు రెడ్డి అన్నారు చిట్యాల మండలం, వెంచరామి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్థానిక సర్పంచ్ కాసురమా కుమార్ నాయకత్వంలో, మండల నాయకత్వం స్థానిక నాయకుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వారికి పార్టీ గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో రైతులు, ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలయ్యాయని, ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని పలువురు తిరిగి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కేసీఆర్ పాలనలో రైతులు,ప్రజలకు అందిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారన్నారు.ఇటీవల ముఖ్యమంత్రి సిరిసిల్ల పర్యటనలో చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడేళ్లు పూర్తవుతున్నా గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం కంటే, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలు కోరుకున్న సంక్షేమం, రైతులు కోరుతున్న మద్దతు, ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.వెంచరామి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, వారి రాకతో చిట్యాల మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన ప్రతి ఒక్కరినీ సాదరంగా స్వాగతిస్తున్నామని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జక్కే వెంకటేశం, మోరే ధర్మరాజు, కళ్లేపల్లి సదయ్య,చేటుకూరి అశోక్, గుర్రం అయిలయ్య, యూత్ ఉపాధ్యక్షుడు తిప్పన శివ, ఆశాడపు మల్లయ్య, పరికిపండ్ల సమ్మయ్య, పరికిపండ్ల సాగర్, పరికిపండ్ల సంతోష్ పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో విద్యార్థుల సృజనాత్మక ప్రతిభ

**నర్సంపేట వుదయం ప్రతినిధి అక్టోబరు 1**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా నర్సంపేట పట్టణంలోని డాఫోడిల్స్ సీబీఎస్ఈ పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. బీజేపీ ఆధ్వర్యంలో నియోజకవర్గ నేతలు జూలూరు మనీష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సేవా సంకల్ప్ అభియాన్ వరంగల్ జిల్లా కన్వీనర్ డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నరేంద్ర మోదీ – నేటి భారతం' అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిత్రలేఖనంలో దేశ అభివృద్ధి, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, అంతరిక్ష రంగంలో విజయాలు, యువతకు అందుతున్న అవకాశాలను వివిధ రూపాల్లో ఆవిష్కరించారు. ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు తమ ప్రసంగ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, సామాజిక బాధ్యత, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో దేశ సేవలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు సూచించారు. డాఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ జూలూరి రోజా రాణి, పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు అంబేద్కర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు విజయ్ సింగ్, నాగేంద్ర బాబు, ముత్యాల శ్రీనివాస్, పోనుగోటి రవీంద్ర చారి, చేను నరేష్, వలస సంతోష్, అజీమ్ పాషా, రాజు, కొండ్రా తరుణ్ సాయి, సంగెపు తేజా పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, బీజేపీ నేతలు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి



**షేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు ఆయాలకు అవగాహన.**
**షేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ.**
**తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో అద్వైత.**

**ఖానాపురం, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):**

బాల్య వివాహాల నిర్మూలించడంలో అంగన్వాడీ టీచర్లు ఆయాల వివో సంఘాల పాత్ర కీలకమని తాహసిల్దార్ నంగునూరి రమేష్, మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో అంగన్వాడి సూపర్వైజర్ రమఅధ్యక్షతన ఏర్పాటు చేసిన అంగన్వాడి 9వ పోషణ మాసం సదస్సు సందర్భంగా షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జన్మి ప్రభాకర్ పాల్గొని షేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులను కాపాడే విధంగా ఉండే పోస్టర్ ను తహసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్ దాసరిరమేష్, మండల సమైక్య ఏపిఎం రమాదేవి, ఏఎన్ఎం రాగం సునీత, అంగన్వాడి టీచర్లు ఆయాలు వివో సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాలను నిర్మూలించడంలో మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించుకొని బాల్యవాలను నిర్మూలించాలని తెలుపుతూ, బాల్య విహాలతో అనేక అనర్థాలకు దారి తీస్తుందని కులంబుషంగా వివరించారు. బడి ఈడు పిల్లలను పనుల్లో పెట్టుకోకూడదని బడి ఈడు పిల్లలను బడికే పంపించే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా పోలీసు 112 లేదా షేర్ స్వచ్ఛంద సంస్థకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు వివో సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# నైనుపాకలో ఘనంగా పోషణ్ అభియాన్ ఉత్సవాలు

**చిట్యాల:అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని నైనుపాక రైతువేదికలో క్లస్టర్ పరిధిలో పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆకునూరి సునీత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నైనుపాక సర్పంచ్ నక్క భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణులకు సాంప్రదాయబద్ధంగా సీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పౌష్టికాహారం ప్రాధాన్యతపై వివరించారు. గర్భిణులు రోజువారీ ఆహారంలో పౌష్టిక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా జన్మిస్తుందని, గర్భధారణ సమయంలో వైద్యుల సూచనలు పాటిస్తూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రతి గర్భిణికి ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై)లో నమోదు చేయించి, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోషకాహార లోపాలను నివారించేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూవినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డి రాములు, నాపాక ఆలయ చైర్మన్ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి గోల్కొండ శ్రీకాంత్, హై స్కూల్ హెచ్ఎం సుధాకర్, సిఆర్పి తిరుపతి, పిఎస్ హెచ్ఎం తిరుపతి, వివో అధ్యక్షురాలు ఎండి దర్గా, ఏఎన్ఎం లహరి, అంగన్వాడి టీచర్లు సుభద్ర, సుజాత, కరుణాలతోపాటు క్లస్టర్ పరిధిలో మిగతా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, వివో ఏలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు రాయపర్తి విద్యార్థి ఎంపిక

**రాయపర్తి అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):**



ప్రభుత్వ జూనియర్ కళాశాల రాయపర్తికి చెందిన విద్యార్థి ఎం.డి. హలియాజ్ రాష్ట్ర స్థాయి ఈత పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన 1వ సీఈసీ (CEC) స్థాయి ఈత పోటీల్లో ప్రతిభ కనబరిచిన హలియాజ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, తోటి విద్యార్థులు హలియాజ్‌ను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచి కళాశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంజా నవీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మైనార్టీ విద్యార్థులు ఎంపిక

**తొర్రూరు అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):**



70వ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఎఫ్ జి ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి హాకీ ఎంపిక పోటీలలో తొర్రూరు మైనార్టీ బాలిక పాఠశాల విద్యార్థినీలు రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ పసునూరి వనజ తెలిపారు. గురువారం ఎంపికైన నలుగురు విద్యార్థినీలు అండర్14 జి. రుచిత, అండర్17 బి.నందిని, ఎండి. సిరీన్, కె.రుక్మిత లను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వనజ మాట్లాడుతూ ఆ పాఠశాల విద్యార్థినీలు పూర్వ వరంగల్ జిల్లా స్థాయి హాకీ ఎంపికల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి ఎస్జిఎఫ్ హాకీ క్రీడలకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. వారి ప్రతిభ, కృషి, పట్టుదల మరియు అద్భుతమైన ఆటతీరుతో మా పాఠశాలకు గౌరవాన్ని తీసుకొచ్చారన్నారు.విద్యార్థినుల ప్రతిభకు కారణమైన పీఈటి ఎ. కళ్యాణిని అభినందించారు. రాష్ట్ర స్థాయి హాకీ క్రీడల్లో ప్రతిభ కనబరిచి విజయాన్ని సాధించాలని కోరారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయులు,సిబ్బంది మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# పలు కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు

**పర్వతగిరి, అక్టోబర్ 1 ( వుదయం ప్రతినిధి ):**



పర్వతగిరి మండలంలో మాజీ జడ్పీటీసీ, మండల ప్రథమ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు గురువారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వడ్లకొండకు చెందిన అత్తి కుమారస్వామిని చౌటపల్లి పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా ఆయన స్వగృహంలో రాములు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన చైర్మన్‌గా పదవికి వన్నె తెచ్చేలా పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం దౌలత్‌నగర్‌లో ఇటీవల మృతి చెందిన షేక్ నసీరుద్దీన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల మృతి చెందిన సివిల్ కానిస్టేబుల్ ఐలపాక అశోక్ తండ్రి ఐలపాక ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు గోనె సంపత్, మహమ్మద్ సర్వర్, అంజద్ పాషా, ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్మయ్య, వెంకన్న, శ్రీనివాస్, మహేష్, ఉప్పసామి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన నాళ్లం సోదరులు

**నర్సంపేట వుదయం ప్రతినిధి అక్టోబర్ 1.**



నర్సంపేట రూరల్ మండలం వల్లభ్‌నగర్‌కు చెందిన షేక్ యాకూబ్ కోడలు, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అమీన కుటుంబాన్ని నాళ్లం విజయ్ కుమార్ సోదరులు పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తనవంతు సహాయంగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాళ్లం విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు తనవంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాళ్లం రవికిషన్, చేపూరి నాగరాజు, వంగల రాజలింగం, ఎం.డి. అజ్మత్, షేక్ హుస్సేన్, ఎం.డి. యాకూబ్ పాషా, విద్యమారి శ్రీను, ముత్యాల రమేష్, దూదిమెట్ల కుమార్, దూదిమెట్ల నాగరాజు, విద్యమారి రాజు, షేక్ బబ్లు, షరీఫ్, ఎం.డి. ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దారిని కబ్జా చేసిన

**పనులు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలి..**
**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**

**చిట్యాల, అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి):**



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దారిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పనులు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు చిట్యాల మండలం, వెంచరామి గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గురువారం సందర్శించి పరిశీలించారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్, కంకర తదితర నిర్మాణ సామగ్రిని తరలించేందుకు ఉన్న దారిని కొంతమంది కబ్జా చేయడంతో నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని స్థానికులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తయితే పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతుందని, కేవలం దారి సమస్య కారణంగా పనులు నిలిచిపోవడం బాధాకరమన్నారు.ప్రభుత్వానికి సంబంధించిన దారిని ఎవరైనా అక్రమంగా కబ్జా చేస్తే అధికారులు వెంటనే స్పందించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై చిట్యాల మండల తహసీల్దార్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు వెళ్లే దారిని పరిశీలించి, కబ్జా సమస్యను తక్షణమే పరిష్కరించాలని, అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకొని నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు.లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని దారి సమస్యను త్వరితగతిన పరిష్కరించి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు సమస్య పరిష్కారం కోసం పని చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అయనతోపాటు బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు ఉన్నారు.

# సర్పంచ్ దంపతుల దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించిన ఏనుగుల రాకేష్ రెడ్డి.

**నర్సంపేట నల్లబెల్లి వుదయం ప్రతినిధి అక్టోబర్ 1.**



నర్సంపేట నియోజకవర్గంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన ఇటీవల అకాల మరణం చెందిన సర్పంచ్ దంపతులు కస్తూరి విజయలక్ష్మి-రవీందర్ దశదిన కర్మ కార్యక్రమానికి ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరై నివాళులు అర్పించారు. ప్రజల మన్ననలు పొంది రాజకీయ రంగంలో రాణిస్తున్న సర్పంచ్ దంపతులు అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## రామన్నపేట : ప్రమాదకంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ తొలగింపు



**మల్యాల మండలం**
**అక్టోబర్ 01 ( వుదయం న్యూస్ )**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేట గ్రామంలో విద్యుత్ అధికారులు స్పంచింది ప్రమాదకంగ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం తొలగించారు. గ్రామ సర్పంచ్ మౌర్య విద్యుత్ అధికారుల దృష్టికి తీసికెళ్లి 40 సంవత్సరాలు గ ఉన్న ఈ సమస్యను గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ అధికారులు తొలగించి వేరే ప్రదేశంలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ని ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.స్థానికుల ప్రజలు సర్పంచ్ మౌర్య , విద్యుత్ అధికారులకు హర్షం వ్యక్తం చేశారు.

## బదిలీపై వెళ్లిన ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాజ్‌కుమార్...

**సన్మానించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**
**జగిత్యాల**
**అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి)**



జగిత్యాల జిల్లాలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్ ను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సన్మానించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన లబ్ధిదారులకు చేరేలా సమన్వయంతో పని చేయడంలో రాజ్ కుమార్ అందించిన సేవలను అభినందించారు జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో శాఖాపరమైన కార్యక్రమాల అమలులో ఆయన అందించిన సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ రాజ్‌కుమార్ ను శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందించారు ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఆయనకు భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కొత్త బాధ్యతల్లో కూడా మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)బి రాజా గౌడ్ తో పాటు పలువురు జిల్లా అధికారులు ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## అదన కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత పదవి విరమణ...

**అదన కలెక్టర్ బిఎస్ లత క్రమశిక్షణతో సమయస్ఫూర్తితో పారదర్శకంగా పనిచేశారు...**
**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**
**జగిత్యాల**
**అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి)**



జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత పదవి విరమణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా బిఎస్ లత క్రమ శిక్షణతో సమయ స్ఫూర్తి తో పారదర్శకంగా పని చేశారని అదేవిధంగా వరి ధాన్యం కొనుగోళ్లలో జగిత్యాల జిల్లాను అగ్రగామిగా నిలపడంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు వారి ఇన్ని ఏళ్ల ఉద్యోగ జీవితంలో వారి అనుభవాలతో జిల్లా ప్రగతికి తోడ్పడినాయని అన్నారు

## సీనియర్ సిటిజన్లకు మొదటి ప్రాధాన్యత

**వృద్ధుల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి**
**అనాథ వృద్ధులను ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తరలించాలి**
**సీనియర్ సిటిజన్స్ చట్టం ద్వారా పిల్లల పేరున ఉన్న భూములను తల్లిదండ్రుల పేరున రిజిస్ట్రేషన్ చేసిన ఏకైక జిల్లా పెద్దపల్లి**
**అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న డీసీపీ**
**పెద్దపల్లి,**
**అక్టోబర్ -01 (వుదయం ప్రతినిధి)**

సీనియర్ సిటిజన్లు పోలీస్ స్టేషన్లకు ఏదైనా పనిమీద వచ్చినప్పుడు వారికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, వారి సమస్యలను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని డీసీపీ రామ్‌రెడ్డి తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనిజ కోయిర్కర్‌తో కలిసి డీసీపీ రామ్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీపీ రామ్‌రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లకు వచ్చే సీనియర్ సిటిజన్ల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఎక్కడైనా ఇబ్బంది ఎదురైతే 112కు లేదా నేరుగా తనకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు.జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చే వృద్ధుల సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ సకాలంలో పరిష్కారం చూపేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని అన్నారు. సీనియర్ సిటిజన్స్ చట్టాన్ని ఉపయోగించి తెలంగాణలో పిల్లల పేరున రిజిస్ట్రేషన్ చేసిన భూములను



రద్దు చేసి, తిరిగి వృద్ధ తల్లిదండ్రుల పేరున రిజిస్ట్రేషన్ చేసిన సందర్భాలు పెద్దపల్లి జిల్లాలోనే చోటుచేసుకున్నాయని డీసీపీ తెలిపారు. ఇప్పటివరకు పెద్దపల్లి జిల్లాలో ఇలాంటి రెండు సందర్భాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, తిరిగి వృద్ధ తల్లిదండ్రుల పేరున నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.వృద్ధుల హక్కులు, సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు ఇది నిదర్శనమని డీసీపీ తెలిపారు.వృద్ధులను గౌరవించే కుటుంబాలు మంచి ఫలితాలను పొందుతాయని తెలిపారు. మన తల్లిదండ్రులను ప్రేమగా, గౌరవంగా చూసే విధానం పిల్లలపై కూడా ప్రభావం చూపుతుందని, భవిష్యత్తులో పిల్లలు కూడా అదే విధంగా తమను గౌరవించేలా కుటుంబంలో మంచి వాతావరణం కల్పించాలని సూచించారు. వృద్ధులు తమ సమస్యలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకురావాలని డీసీపీ కోరారు. సుల్తానాబాద్‌లో ప్రభుత్వ వృద్ధాశ్రమం అందుబాటులో ఉందని తెలిపారు. బస్‌స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు తదితర ప్రాంతాల్లో అనాథలు లేదా ఆదరణ లేని వృద్ధులు కనిపిస్తే వారిని గుర్తించి ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తరలించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ కృష్ణమూర్తి, డీఆర్‌డీఏ కాళిందిని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్, రవీందర్, రిటైర్డ్ జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, రిటైర్డ్ బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంథని కమ్యూనిటీ కిచెన్‌కు విజయవంతంగా నెల రోజులు

**17,244 మంది విద్యార్థులకు నిత్యం పోషకాహార అల్పాహారం.. 334 విద్యాసంస్థలకు సరఫరా**
**మంథని,**
**అక్టోబర్ 1: వుదయం ప్రతినిధి**




విద్యార్థులకు పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంలో భాగంగా మంథనిలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ విజయవంతంగా నెల రోజుల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. వ్యవసాయ మార్కెట్ యార్డులో 8 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కిచెన్‌ను ఆగస్టు 24న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభించారు.
పెద్దపల్లి జిల్లాలోని 8 మండలాల పరిధిలో 325 ప్రభుత్వ పాఠశాలలు, 9 జూనియర్ కళాశాలలు కలిపి మొత్తం 334 విద్యాసంస్థలకు ఈ కిచెన్ నుంచి ప్రతిరోజూ అల్పాహారం సరఫరా చేస్తున్నారు. మొత్తం 17,244 మంది విద్యార్థులకు వేడి, నాణ్యమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందుతోంది. ఇడ్లీ, పూరీ, దోస, ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ, బోండా తదితర అల్పాహార పదార్థాలను వారంలోని వివిధ రోజుల్లో మెనూ ప్రకారం అందిస్తున్నారు.
అల్పాహారం తయారీ నుంచి ప్యాకింగ్, రవాణా వరకు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, నిర్దేశిత సమయానికి విద్యాసంస్థలకు చేరేలా ప్రత్యేక వాహనాల ద్వారా పంపిణీ చేస్తున్నారు. కార్యక్రమం అమలు తర్వాత విద్యార్థుల హాజరులో సగటున 15 శాతం పెరుగుదల నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.
విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు పాఠశాల హాజరు, ఆరోగ్యం, చదువుపై ఏకాగ్రత పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా (HKMCF) కార్యక్రమ అమలులో భాగస్వామిగా వ్యవహరిస్తోంది. మంథని కమ్యూనిటీ కిచెన్ ద్వారా పెద్ద సంఖ్యలో విద్యార్థులకు ఒకే చోట నాణ్యమైన అల్పాహారం అందించడం కార్యక్రమం సమర్థవంతమైన అమలుకు నిదర్శనంగా నిలుస్తోంది.

## నషా ముక్తి భారత్ అభియాన్‌పై అవగాహన.



**మధిర,**
**అక్టోబర్ 1,వుదయం, ప్రతినిధి:**

ముదుపల్లి హైస్కూల్‌లో గురువారం నషా ముక్తి భారత్ అభియాన్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంనిర్వహించారు.డాక్టర్ పృథ్వి,డాక్టర్ సుష్మా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముదుపల్లి సిబ్బంది,పాఠశాలప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు,విద్యార్థులు వాటికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకుని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

## ఐలు జిల్లా మహాసభలను జయప్రదం చేయాల

**మధిర,**
**అక్టోబర్ 1, వుదయం, ప్రతినిధి:**

మధిరలో అక్టోబర్ 3న ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ 11వ జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు ఆహ్వాన సంఘం అధ్యక్షులు దిరిశాల జగన్‌మోహన్‌రావు,మధిర బార్ అధ్యక్షులు చావల రామరాజు తెలిపారు. మధిర రీక్రియేషన్ క్లబ్‌లో జరిగే ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి ఐలు నాయకులు, ప్రముఖ న్యాయవాదులు హాజరుకానున్నారు. న్యాయవాదుల సమస్యలు, ప్రజలకు న్యాయమైన హక్కులు అందించడం, సత్వర న్యాయం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు సీనియర్ న్యాయవాది కొల్లిపాక రమేష్‌ఆధ్వర్యంలో ప్లీడింగ్, డ్రాఫ్టింగ్‌పై



అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహాసభలకు రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కొట్ట పార్థసారథి, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు, చందాల శైలజ, ఐలు కేంద్ర కమిటీ సభ్యులు ఏడు నూతల శ్రీనివాస రావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించనున్నారు. ఐలు జిల్లా అధ్యక్షులు నల్లమల నవీన్ అధ్యక్షతన జరిగే ఈ మహాసభలను మధిర పట్టణంలో తొలిసారిగా నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు దిరిశాల జగన్‌మోహన్‌రావు,మధిర బార్ అధ్యక్షులు చావల రామరాజు, ఐలు కమిటీ సభ్యులు బిల్డింగ్ కమిటీ చైర్మన్ కట్ట పూర్ణచంద్రరావు, మాజీ బార్ అధ్యక్షులు భోజడ్ల పుల్లారావు, మేడేపల్లి సతీష్, సూరంశెట్టి సునీత, అవ్వ విజయ లక్ష్మికుమారి, ఇటికాల నాగలక్ష్మి, ఐలు సభ్యులు కోరారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు...

**జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**జగిత్యాల**
**అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి)**

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ తెలిపారు దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు రాస్తా రోకోలు నిరసనలు ర్యాలిలు పబ్లిక్ మీటింగ్ లు సభలు సమావేశాలు నిర్వహించరదాని నిబంధనలకు విరుద్దిదంగా డిజే వినియోగించారాదని తెలిపారు శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు




## వృద్ధురాలి పరిస్థితిపై అదనపు కలెక్టర్ పరిశీలన

**మహబూబ్‌నగర్:**

బండమీదిపల్లిలో 63 ఏళ్ల కురువ అనంతమ్మ చెట్టు కింద, ఆరుబయట జీవనం సాగిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) స్పందించారు. వృద్ధురాలి పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు బండమీదిపల్లికి వెళ్లిన ఆయన, అనంతమ్మను కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితి, ఆర్థిక పరిస్థితి, కుటుంబ సభ్యుల వివరాలు, భూమి, ఆస్తులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.
వృద్ధాప్యంతో పాటు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న అనంతమ్మకు ప్రస్తుతం ఎలాంటి వైద్య సహాయం అందుతోంది, ఆమెను ఎవరు సంరక్షిస్తున్నారు, రోజువారీ అవసరాలు ఎలా తీరుతున్నాయనే అంశాలపై అదనపు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధురాలికి అవసరమైన వైద్యం, సంరక్షణ, ఇతర ప్రభుత్వ సహాయం అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
కుటుంబ సభ్యులు బాధ్యత తీసుకోవాలి అనంతమ్మను కుటుంబ సభ్యులు బాధ్యతగా చూసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ మేరకు కుటుంబ సభ్యుల నుంచి నోటరీ చేయించిన హామీ పత్రం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వృద్ధురాలికి అవసరమైన ఆహారం, వైద్యం, భద్రత, రోజువారీ సంరక్షణ వంటి అంశాల్లో కుటుంబ సభ్యులు తగిన బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
కుటుంబ సభ్యులు హామీ ఇచ్చిన మేరకు వృద్ధురాలిని సంరక్షించకుండా నిర్లక్ష్యం చేస్తే, వర్తించే నిబంధనలు, చట్టపరమైన ప్రక్రియలకు అనుగుణంగా ఆమె భూమి, ఆస్తులకు సంబంధించి తదుపరి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. అవసరమైన సందర్భంలో వృద్ధురాలి సంరక్షణ కోసం ట్రస్ట్ లేదా తగిన సంస్థ ద్వారా కేర్‌టేకర్లను ఏర్పాటు చేసి, ఆమెకు అవసరమైన నిర్వహణ, వైద్య సహాయం అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.సురక్షిత ఆశ్రయం కల్పించాలిఅనంతమ్మ ఇకపై చెట్టు కింద లేదా ఆరుబయట జీవించాల్సిన పరిస్థితి లేకుండా సురక్షితమైన చాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆమె ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్య పరీక్షలు అలాగే అనంతమ్మకు అర్హత ఉన్న వృద్ధాప్య పింఛన్, రేషన్, ఆరోగ్య సేవలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించి, అర్హత మేరకు అవసరమైన పథకాలను అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆమెకు అవసరమైన ఆర్థిక, సామాజిక



జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించాలని ఆదేశంవృద్ధురాలి కుటుంబ పరిస్థితి, ఆరోగ్య స్థితి, ఆస్తులు, భూమి వివరాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హత, కుటుంబ సభ్యుల నుంచి తీసుకున్న హామీ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి వివరమైన నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సోషల్ మీడియాలో వచ్చిన వార్తను పరిగణనలోకి తీసుకుని వృద్ధురాలి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, ఆమెకు అవసరమైన సహాయం అందేలా అధికారులను ఆదేశించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వృద్ధురాలికి నిరంతర సంరక్షణ, వైద్యం, సురక్షిత జీవనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## గిరిజనులకు ఉచిత పోలీస్ శిక్షణ

**ఐటీడీఏ పీవో బి. రాహుల్**
**భద్రాచలం, 1/10/26**
**వుదయం ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహించే సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ), పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్షలకు సిద్ధమవుతున్న గిరిజన అభ్యర్థులకు ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్, శిక్షణ అందించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు చెందిన గిరిజన అభ్యర్థులకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నామని, మొత్తం 100 మంది అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. పోలీస్ నియామక పరీక్షల్లో అభ్యర్థులు మెరుగైన ప్రతిభ కనబరిచేలా వారికి అవసరమైన విద్యా, పరీక్షా విధానం, శారీరక దారుఢ్యానికి సంబంధించిన శిక్షణను సమగ్రంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణలో భాగంగా అభ్యర్థులకు నిపుణులచే కోచింగ్, అవసరమైన స్టడీ మెటీరియల్, నియామక పరీక్షల విధానం, సిలబస్, పరీక్షలో ప్రశ్నల సరళి తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు ఫిజికల్ ప్రాక్టీస్ టెస్టులు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో నివాసం కలిగి, 2026 సంవత్సరంలో పోలీస్ నియామకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న గిరిజన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించకూడదని స్పష్టం చేశారు. అర్హత పరీక్షగా స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి, అందులో ప్రతిభతో పాటు ఇంటర్మీడియట్, డిగ్రీలో సాధించిన మార్కులను ప్రాతిపదికగా తీసుకుని మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఐటీడీఏ పీవో బి. రాహుల్



తెలిపారు. శిక్షణకు దరఖాస్తులు 01.10.2026 నుంచి 07.10.2026 వెల్ఫేర్) కార్యాలయం, ఐటీడీఏ భద్రాచలంలో స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ మార్కుల మెమోలు, అలాగే 2026లో నిర్వహించిన పోలీస్ నియామక ప్రక్రియకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపే రసీదు కాపీని తప్పని సరిగా సమర్పించాలని సూచించారు. దరఖాస్తు నమూనాలు డీడీ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయ నోటీస్ బోర్డుపై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు నమూనాను పొందిన అనంతరం అవసరమైన వివరాలను పూర్తిగా నమోదు చేసి, సంబంధిత ధ్రువపత్రాల కాపీలను జతచేసి అక్టోబర్ 7వ తేదీలోపు కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం అక్టోబర్ 10వ తేదీన స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు, స్క్రీనింగ్ టెస్ట్ ఫలితాలు వెల్లడించడంతో పాటు సర్టిఫికెట్ల పరిశీలన అక్టోబర్ 12వ తేదీన నిర్వహించనున్నట్లు బర్ 15వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. పోలీస్, ఎస్ఐ నియామక పరీక్షలకు సన్నద్ధమవుతున్న గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత శిక్షణ ద్వారా తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ కోరారు. ముఖ్యంగా రాత పరీక్షతో పాటు శారీరక దారుఢ్య పరీక్షలకు కూడా సమర్థవంతంగా సిద్ధం కావడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శిక్షణకు సంబంధించిన ఇతర వివరాలు, దరఖాస్తు విధానం, స్క్రీనింగ్ టెస్ట్ తదితర అంశాలపై మరింత సమాచారం కోసం డా. ఎం. వీర నాయక్, ప్రిన్సిపల్, పీఈటీసీ, ఫోన్ నంబర్ 8978477345కు సంప్రదించవచ్చని, అలాగే ఉప సంచాలకులు డీడీ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం, ఐటీడీఏ భద్రాచలంలో వివరాలు తెలుసుకోవచ్చని ఐటీడీఏ పీవో బి. రాహుల్ తెలిపారు.

## స్వచ్ఛతే లక్ష్యంగా.. పెద్ద చెరువు కట్టపై శ్రమదానం

*** స్వచ్ఛతా హి సేవ – 2026లో భాగంగా ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్ కార్యక్రమం**
*** పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీరామ్ సంగీత, కమిషనర్ మహేష్ కుమార్, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు**
**దుబ్బాక ప్రతినిధి,**
**అక్టోబర్ 1, వుదయం:**

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటుతూ దుబ్బాక పట్టణంలో స్వచ్ఛతా హి సేవ - 2026 కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దుబ్బాక పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్" నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అందించారు. పరిశుభ్రమైన పట్టణ నిర్మాణమే లక్ష్యంగా నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీరామ్ సంగీత, కమిషనర్ మహేష్ కుమార్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. పెద్ద చెరువు కట్ట పరిసరాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ శ్రమదానం నిర్వహించారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ యంత్రాంగానికే పరిమితం కాకుండా ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తాచెదారం పేరుకుపోకుండా చూడడం, ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించడం వంటి లక్ష్యాలతో చేపట్టిన ఈ కార్యక్రమం సామాజిక బాధ్యతను గుర్తుచేసింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ఒకే వేదికపైకి వచ్చి శ్రమదానంలో పాల్గొనడం ద్వారా పరిశుభ్రతపై సమష్టి కృషి ఆవశ్యకతను చాటారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పరిసరాల పరిశుభ్రతను నిరంతరం పాటించాలని వారు పిలుపునిచ్చారు.

## మిరుదొడ్డి విద్యార్థుల క్రీడా ప్రతిభ



**మిరుదొడ్డి,**
**అక్టోబర్ 1, వుదయం :**

ఎస్‌జీఎఫ్ సిద్దిపేట జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మిరుదొడ్డి మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బాలుర అండర్17 వాలీబాల్ విభాగంలో తృతీయ స్థానాన్ని సాధించి మండలానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. చక్కటి క్రీడా నైపుణ్యం, సమన్వయం, శిక్షణ అందించిన పీడీ దేవరాజును మిరుదొడ్డి మండల ఎంఈఓ ప్రవీణ్ బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ అర్చన ప్రియదర్శిని, ఉపాధ్యాయ బృందం గురువారం అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## జర్నలిస్టుల నిరసనను జయప్రదం చేయండి

**టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి**
**నారాయణపేట టౌన్**
**అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి)**

టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో చేపట్టే నేటి జర్నలిస్టుల నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నారాయణపేట జిల్లా అధ్యక్షులు నారాయణ రెడ్డి(9440835607) ఒక ప్రకటనలో కోరారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ఐజేయూ పిలుపు మేరకు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నారాయణపేట జిల్లా సభ్యులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.జర్నపించాల్సిన సమయం ఆసన్నమైందని ఒక్కొక్కరి గళం ఒక డిమాండ్ అయితే.. జర్నలిస్టుల ఐక్య గళం ఒక ఉద్యమం అన్నారు.నారాయణపేట జిల్లాలోని కోస్గి, మద్దూర్, దామరగిద్ద, నారాయణపేట, ధన్వాడ, మరికల్, నర్వ, మక్తల్, మగనూరు, కృష్ణ, ఉట్కూరు ప్రాంతాల సభ్యులు అక్టోబర్ 2న ఉదయం 10:30 గంటలకు నారాయణపేట ప్రెస్‌క్లబ్ వద్దకు చేరుకోవాలని, ఉదయం 11 గంటలకు నిర్వహించే నిరసన కార్యక్రమంలో సభ్యులందరూ తప్పనిసరిగా పాల్గొని జర్నలిస్టుల హక్కుల కోసం మన ఐక్యతను చాటాలని జిల్లా కమిటీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# స్వచ్ఛత మనందరి బాధ్యత.. నిర్లక్ష్యాన్ని విడనాడాలి



స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్

మునగాల, అక్టోబర్ 01 (వుదయం):–

పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని, స్వచ్ఛత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతే సేవ-2026 కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు "స్వచ్ఛ స్వభావం-స్వచ్ఛ సంస్కారం" నినాదంతో గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామ పరిశుభ్రత కేవలం గ్రామపంచాయతీ సిబ్బంది బాధ్యత కాదని, ప్రతి కుటుంబం తమ ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రోడ్లపై చెత్త వేయడం, మురుగు నీటిని ఇష్టానుసారంగా వదలడం వంటి చర్యలకు స్వస్తి పలకాలని సూచించారు. ప్రజలు తమ అలవాట్లను మార్చుకుని స్వచ్ఛతను జీవితంలో భాగం చేసుకున్నప్పుడే గ్రామం పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా మారుతుందని తెలిపారు.

"చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం అలవాటుగా మారితే దాని ప్రభావం చివరకు మన ఆరోగ్యంపైనే పడుతుంది. గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ సిబ్బంది ఎంతగా శ్రమించినా ప్రజల సహకారం లేకుండా పూర్తి ఫలితాలు సాధ్యం కావు. ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుంటేనే స్వచ్ఛమైన మునగాల సాధ్యమవుతుంది" అని సర్పంచ్ పేర్కొన్నారు. పరిసరాల్లో చెత్త పేరుకుపోవడం, మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు, ఈగలు పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సుశాంక్ తెలిపారు. ఇళ్లతో పాటు వీధులు, కాలనీలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సుశాంక్, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి సర్పంచ్ ముందడుగు

సొంత ఖర్చుల తో రూ.15 లక్షల ప్రమాద బీమా చేయంచిన సర్పంచ్

వట్‌పల్లి, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి)



గ్రామపంచాయతీ కార్మికుల సంక్షేమానికి గొర్రెకల్ సర్పంచ్ లింగారెడ్డి ముందడుగు వేశారు. తన సొంత ఖర్చులతో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఐదుగురు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.15 లక్షల ప్రమాద బీమా చేయించారు. గురువారం పోస్టుమాస్టర్ భార్గవ్‌తో కలిసి బీమా పాలసీ పత్రాలను కార్మికులకు అందజేశారు.ఈ సందర్భంగా పోస్టుమాస్టర్ భార్గవ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు, 56 సంవత్సరాల లోపు ఉన్నవారు ఈ పాలసీకి అర్హులని తెలిపారు. ప్రతి ఏడాది రూ.750 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సొంత ఖర్చులతో ప్రమాద బీమా చేయించిన సర్పంచ్ లింగారెడ్డిని పలువురు అభినందించారు.

# పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి



నాయకుడు గడ్డం లింగయ్య

మునగాల, అక్టోబర్ 01 (వుదయం):–

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించిన ఓటరు జాబితా నమోదులో అర్హులైన పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకుడు గడ్డం లింగయ్య కోరారు.గురువారం మునగాల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల నియోజకవర్గానికి ఓటరు జాబితా రూపొందించే ప్రక్రియలో అర్హులైన వారు ఎన్నికల నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.పట్టభద్రుల నియోజకవర్గం ఓటరు జాబితా తాజాగా రూపొందించే సందర్భంలో గతంలో ఓటరుగా నమోదైన వారి పేర్లు ఉన్నప్పటికీ, అర్హతను నిర్ధారించేందుకు కొత్తగా దరఖాస్తు చేయాల్సి ఉంటుందని అధికారిక ఎన్నికల మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. అర్హతకు సంబంధించిన విద్యార్హత, నివాసం తదితర వివరాలను నిర్దేశిత పత్రాలతో సమర్పించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత ధ్రువపత్రాలను ఎన్నికల అధికారులు సూచించిన విధంగా సమర్పించాలని గడ్డం లింగయ్య తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో తమ పేరు నమోదైందో లేదో కూడా అర్హులు పరిశీలించుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం ఓటరు సేవల ద్వారా దరఖాస్తు స్థితి, ఓటరు జాబితా వంటి వివరాలను పరిశీలించే సదుపాయాన్ని కల్పిస్తోంది. మండలంలోని అర్హులైన పట్టభద్రులు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అధికారిక నిబంధనలు, గడువులను పరిశీలించి తమ దరఖాస్తులను సమర్పించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, మండల నాయకులు ఎల్.పీ. రామయ్య, వేట శివాజీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ అడ్డాగా రెవెన్యూ వ్యవహారాలపై ఆరోపణలు




సర్టిఫికెట్లకూ 'ముట్టజెప్పాలి' అంటున్నారనే ప్రజల వాపు!

అమాయకుల అవసరాలే ఆసరాగా వ్యవహారం సాగుతోందనే చర్చ

రెవెన్యూ సిబ్బందితో పాటు పంచాయతీ సిబ్బందిలో ఒకరి రాకపోకలపై అనుమానాలు

ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

మునగాల, అక్టోబర్ 01 (వుదయం):

-మండల కేంద్రంలోనిఓ మీసేవ కేంద్రం అడ్డాగా రెవెన్యూ సంబంధిత పనులకు సంబంధించిన వ్యవహారాలు సాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ సేవల కోసం మీసేవ కేంద్రాన్ని ఆశ్రయించే సామాన్య ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు మధ్యవర్తిత్వం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూములకు సంబంధించిన పనులు, పత్రాల వ్యవహారాలు, పింఛన్ వెరిఫికేషన్ తదితర అవసరాల కోసం మీసేవ కేంద్రాన్ని ఆశ్రయించే నిరుపేదలు, అమాయకులు ఇబ్బందులు పడుతున్నారనే చర్చ జరుగుతోంది. అయితే ఈ ఆరోపణలకు ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు. వాస్తవ పరిస్థితులు అధికారుల పరిశీలన అనంతరం మాత్రమే స్పష్టమయ్యే అవకాశం ఉంది. *సర్టిఫికెట్లకూ డబ్బులు అడుగుతున్నారనే ఆరోపణలు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్, కుల ధ్రువపత్రం, ఆదాయ ధ్రువపత్రం తదితర సర్టిఫికెట్ల కోసం వచ్చే ప్రజలను కూడా అదనంగా డబ్బులు అడుగుతున్నారంటూ కొందరు వాపోతున్నారు. తమకు అవసరమైన ధ్రువపత్రాలు పొందేందుకు 'ముట్టజెప్పాల్సిందే' అన్నట్లుగా పరిస్థితి ఉందని కొందరు ప్రజలు చెబుతున్నారు.అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. నిజంగా ఎవరైనా అదనపు డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? లేక మధ్యవర్తుల స్థాయిలోనే ఈ వ్యవహారం జరుగుతోందా? అన్నది అధికారుల విచారణలో తేలాల్సి ఉంది. *సిబ్బంది రాకపోకలపై చర్చ* మీసేవ కేంద్రం వద్ద రెవెన్యూ సిబ్బందితో పాటు గ్రామపంచాయతీ సిబ్బందిలో ఒకరు కూడా రాకపోకలు సాగిస్తున్నారనే విషయం స్థానికంగా చర్చకు వస్తోంది. దీనివల్ల సంబంధిత వ్యవహారాలపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే వారి రాకపోకలకు గల కారణాలు, అక్కడ జరుగుతున్న వ్యవహారాల స్వరూపం ఏమిటన్నది అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

*అమాయకుల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్నారా?

* వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, చిన్న రైతులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ సేవలు, ధ్రువపత్రాల కోసం మీసేవ కేంద్రాలను ఆశ్రయిస్తుంటారు. వారి అవసరాలను ఆసరాగా చేసుకుని మీసేవ కేంద్రాన్ని అడ్డాగా చేసుకుని ఏదైనా అనధికార వ్యవహారం జరుగుతున్నట్లయితే వెంటనే అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. *వెంటనే ఉన్నతాధికారులు పరిశీలించాలి

* మీసేవ కేంద్రం వద్ద జరుగుతున్న వ్యవహారాలపై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉన్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులు ఎవరైనా సరే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పారదర్శకంగా అందేలా అధికారులు పర్యవేక్షణ పెంచాలని, మీసేవ కేంద్రం అడ్డాగా అనధికార వ్యవహారాలు జరుగుతున్నాయనే ఆరోపణలకు పూర్తి స్థాయిలో తెరదించాలని స్థానికులు కోరుతున్నారు.

# గిరిజన గర్భిణులకు చర్ల ఆసుపత్రి అండ



నెలకు 3 నుంచి 50కి పెరిగిన ప్రసవాలు

అత్యవసర, అధిక ప్రమాద ప్రసూతి కేసులకు స్థానికంగానే వైద్యం

సువర్ణ సమయంలో వైద్యం అందిస్తూ భద్రాచలం తరలింపులు తగ్గింపు

వైద్య సేవల బలోపేతంపై కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి)

మారుమూల గిరిజన ప్రాంతమైన చర్లలో మాతా శిశు వైద్య సేవలు గణనీయంగా బలోపేతమవుతున్నాయి. గతంలో నెలకు సగటున మూడు నుంచి నాలుగు ప్రసవాలు మాత్రమే జరిగే చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం నెలకు సుమారు 50 ప్రసవాలు జరిగే స్థాయికి సేవలు విస్తరించాయి. దీంతో గర్భిణులు అత్యవసర పరిస్థితుల్లో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో పాటు, తమకు సమీపంలోనే సురక్షితమైన ప్రసూతి సేవలు పొందుతున్నారు.సెప్టెంబరులో 46 ప్రసవాలుగత సెప్టెంబర్ నెలలో చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో మొత్తం 46 ప్రసవాలు జరిగాయి. వీటిలో 30 సాధారణ ప్రసవాలు కాగా, 16 శస్త్రచికిత్స ద్వారా ప్రసవాలు జరిగాయి. అదేవిధంగా ఎనిమిది అధిక ప్రమాద ప్రసూతి కేసులకు సకాలంలో అవసరమైన వైద్య సేవలు అందించారు. వీటిలో నాలుగు రక్తపోటు సంబంధిత తీవ్ర సమస్యల కేసులు, ఒక మూర్ఛతో కూడిన గర్భధారణ సమస్య, ఒక గర్భాశయానికి సంబంధించిన అత్యవసర కేసు, ఒకసారి కంటే ఎక్కువ ప్రసవాలు జరిగిన మహిళకు సంబంధించిన కేసు, ఒక ప్రసవం నిలిచిపోయిన కేసు ఉన్నాయి.సువర్ణ సమయంలో అత్యవసర వైద్యంచర్ల నుంచి భద్రాచలం సుమారు 56 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రసూతి అత్యవసర పరిస్థితుల్లో రవాణా సమయం అత్యంత కీలకంగా మారుతుంది. ముఖ్యంగా అధిక ప్రమాద గర్భిణులను అత్యవసర సమయంలో దూరంలోని ఆసుపత్రులకు తరలించాల్సిన పరిస్థితులు తగ్గి, చర్లలోనే అవసరమైన ప్రసూతి, శస్త్రచికిత్స సేవలు అందుబాటులో ఉండటం ఎంతో ప్రయోజనకరంగా మారింది.అత్యవసర పరిస్థితుల్లో సువర్ణ సమయంలోనే వైద్యం అందించడం ద్వారా విలువైన సమయం ఆదా అవడంతో పాటు తల్లి, శిశువుల ప్రాణాలను కాపాడే అవకాశాలు మెరుగుపడుతున్నాయి. స్థానికంగానే సమగ్ర ప్రసూతి సేవలు అందుబాటులోకి రావడం మాతా, శిశు మరణాల నివారణకు కూడా దోహదపడుతోంది.గర్భిణులకు ప్రత్యేక పరీక్షలుచర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సేవలను మరింత సమగ్రంగా అందించేందుకు గర్భస్థ శిశువు ఎదుగుదలను పరిశీలించే ప్రత్యేక స్కానింగ్, గర్భిణుల ఆరోగ్య పరీక్షలకు సంబంధించిన స్కానింగ్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో గర్భిణులు అవసరమైన పరీక్షలు, స్కానింగ్ సేవలను స్థానికంగానే పొందే అవకాశం ఏర్పడింది.ముగ్గురు నిపుణ వైద్యులతో నిరంతర సేవలుప్రస్తుతం చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఒక స్త్రీ వైద్య నిపుణురాలు, ఒక మత్తు వైద్య నిపుణుడు ఒప్పంద ప్రాతిపదికన, ఒక శిశు వైద్య నిపుణుడు క్రమబద్ధ సేవల్లో అందుబాటులో ఉన్నారు.పరిమిత వైద్య వనరుల మధ్య కూడా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, శస్త్రచికిత్స విభాగ సిబ్బంది సమన్వయంతో సాధారణ ప్రసవాలు, శస్త్రచికిత్స ప్రసవాలు, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలతో పాటు అధిక ప్రమాద ప్రసూతి కేసులకు సేవలు అందిస్తున్నారు. సమిష్టి కృషి, నిరంతర పర్యవేక్షణతో చర్లలో ప్రసూతి వైద్య సేవలు మరింత బలోపేతం అవుతున్నాయి.మౌలిక వసతుల బలోపేతానికి కలెక్టర్ ప్రత్యేక చొరవచర్ల వంటి మారుమూల గిరిజన ప్రాంతంలో వైద్య సేవలను బలోపేతం చేయడంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. వైద్యులకు అదనపు ప్రోత్సాహకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులు, నర్సింగ్ సిబ్బంది తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.జిల్లా వైద్య సేవల సమన్వయంలో జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి డాక్టర్ జి. రవి బాబు నిరంతర పర్యవేక్షణతో పాటు, సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షణాధికారి డాక్టర్ సాయి వర్ధన్ ఆధ్వర్యంలోని వైద్య, నర్సింగ్ సిబ్బంది సమిష్టి కృషి చర్లలో ప్రసూతి సేవల విస్తరణకు దోహదపడుతోంది.ప్రభుత్వ వైద్య సేవలపై పెరుగుతున్న విశ్వాసంచర్లలో ప్రసూతి సేవలు బలోపేతం కావడంతో మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు తమ ప్రాంతానికి సమీపంలోనే సురక్షితమైన, సమయానుకూలమైన, నాణ్యమైన మాతా శిశు వైద్య సేవలు అందుతున్నాయి. ప్రసవాల సంఖ్య పెరగడంతో పాటు అధిక ప్రమాద కేసుల నిర్వహణ, శస్త్రచికిత్స ప్రసవాలు, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు, గర్భిణుల ప్రత్యేక పరీక్షలు, స్కానింగ్ సేవలు స్థానికంగా అందుబాటులోకి రావడంతో చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం మాతా శిశు ఆరోగ్య సేవలకు కీలక కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది."దూరం తగ్గింది.. వైద్య భరోసా పెరిగింది" అన్నట్లుగా చర్లలో బలోపేతమైన ప్రసూతి సేవలు గిరిజన ప్రాంత ప్రజల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై విశ్వాసాన్ని మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం ప్రశంసలుఇటీవల 30 పడకల చర్ల స్థాపన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మారుమూల ప్రాంతంలో చర్ల ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవల గురించి స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది అందిస్తున్న సేవలను మంత్రి అభినందించడంతో పాటు, చర్లలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని పలు సందర్భాల్లో ప్రస్తావించారు.

# వయోవృద్ధుల సేవలకు గూడెల్లి యాకయ్యకు ఘన సన్మానం



20 ఏళ్లుగా సేవా రంగంలో విశేష కృషి సేవలను గుర్తించి సత్కరించిన అదనపు కలెక్టర్ విద్యాచందన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి)

అంతర్జాతీయ వయోవృద్ధుల ఒక దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాతా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్వమాత మదర్ తెరిసా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత గూడెల్లి యాకయ్యను ఘనంగా సన్మానించారు. గత 20 ఏళ్లుగా వివిధ సేవా రంగాల్లో, ముఖ్యంగా వయోవృద్ధుల సంక్షేమం కోసం గూడెల్లి యాకయ్య అందిస్తున్న విశేష సేవలను గుర్తించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన చేతుల మీదుగా ఆయనకు ఈ సందర్భంగా గూడెల్లి యాకయ్య మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను సన్మానాలు, సత్కారాల కోసం తాను ఎన్నడూ నిర్వహించలేదని తెలిపారు. సమాజంలో నిరాదరణకు గురవుతున్న వయోవృద్ధులకు అండగా నిలిచి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి అందిస్తున్న సన్మానాలు, పురస్కారాలు తన బాధ్యతను మరింత పెంచుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో మరింత అంకితభావంతో సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు ఇవి ప్రేరణనిస్తాయని తెలిపారు. వయోవృద్ధులకు గౌరవప్రదమైన జీవనం అందించడంతో పాటు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని గూడెల్లి యాకయ్య పేర్కొన్నారు.

# హామీల అమలుపై సీఎం సమాధానం చెప్పాలి: బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ అక్టోబర్ 2(వుదయం)

సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రంగా స్పందించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, రాష్ట్ర అభివృద్ధిపై సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు.

కేటీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా రాజకీయ విమర్శలు చేయడం తగదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యలు, హామీల అమలుపై ప్రభుత్వం దృష్టిసారించాలని సూచించారు. వ్యక్తిగత కక్షలు, కక్షసాధింపు రాజకీయాలకు స్వస్తి చెప్పి ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు.

# టైగర్ జోన్ రద్దు కోసం ట్రాక్టర్ డ్రైవర్స్ అసోసియేషన్ మద్దతు

జన్నారం,అక్టోబర్ 1(వుదయం విలేఖరి)



జన్నారం మండల కేంద్రంలో టైగర్ జోన్ రద్దు కోసం అంబేద్కర్ విగ్రహం ముందు సామాజిక కార్యకర్త శ్రీరాముల భూమాచారి చేస్తున్న దీక్ష గురువారం కు 40వ రోజు చేరుకుంది.ఈ దీక్షకు మద్దతుగా రామాంజనేయ ట్రాక్టర్ డ్రైవర్స్ అసోసియేషన్, కామనపల్లి, దేవునిగూడ, చర్లపల్లి వారు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు గొర్రె మధుకర్ మాట్లాడుతూ ఈ ఉద్యమానికి భూమాచారి ఒక్కరే అనుకుంటే పొరపాటు, ప్రజలంతా కలిసి వచ్చే తరుణం ముందున్నది, అక్కడి వరకు ఈ సమస్యను పోనీయకుండా సత్వరమే పరిష్కరించాలని,లేని పక్షంలో రాబోవు పరిణామాలు ఎదుర్కోవడం ఎవరి తరం కాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సిదర్ల రాజు, రాకేష్, శాంతి, నరేష్, క్రాంతి, దేవుసింగ్, వెంకటేష్, జగన్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ కు ఎంపికైన ఇంధనపల్లి విద్యార్థులు

జన్నారం, అక్టోబర్ 1 (వుదయం విలేఖరి)



ఇందిరా ప్రియదర్శిని స్టేడియం, ఆదిలాబాద్ లో జరిగిన నాలుగు జిల్లాల జోనల్ స్థాయి రెజ్లింగ్ సెలక్షన్స్ లో ఇందనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్ ఎం,ఎంఈఓ బి.రాజేందర్, పీడీ శివనూరి తిరుపతి తెలిపారు.ఐదుగురు గురు విద్యార్థులు జోనల్ లో గోల్డ్ మెడల్ సాధించి స్టేట్ కు సెలెక్ట్ అయ్యారు.అండర్17 విభాగంలో స్వామి, దివ్య, ప్రతిమ,అండర్14 విభాగంలో పి.రిషిత, అయాన్ లు ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి కి ఎంపిక కాగా, ఐదు గురు ద్వితీయ స్థానం, ముగ్గురు తృతీయ స్థానంతో మొత్తం 13 పతకాలు సాధించారని తెలిపారు.ఎంపిక పట్ల ఉపాధ్యాయులు ,ఏఏపీసీ చైర్మన్, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్ ఐ ఆర్ రద్దు చేయాలి తొలగించిన ఓట్లను పునరుద్ధరణ చేయాలి

వామపక్ష పార్టీల డిమాండ్

నారాయణపేట అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి)

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను దేశవ్యాప్తంగా వెంటనే నిలిపివేయాలనీ డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నారాయణ పేట్ జిల్లా కేంద్రంలో గురువారం నిరసన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాం రెడ్డి, సిపిఐ(ఎమ్ ఎల్ )మాస్ లైన్ జిల్లా నాయకులు కె. కాశినాథ్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ పేరుతో దేశంలో ఓట్ల తొలగింపు జరుగుతున్నది. ఈ ఓట్ల తొలగింపు ప్రక్రియ బిజెపి వ్యతిరేక ఓట్లు, నిజమైన పౌరులపై జరుగుతున్నది. ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ఎస్ ఐ ఆర్ ప్రారంభించి బిజెపి వ్యతిరేక ఓట్లను తొలగిస్తూ ఓటర్ లిస్టులను ప్రచురి స్తున్నారు. ఇలా చేయడం వల్ల ఎన్నికలు జరిగినా ప్రతి రాష్ట్రంలో బిజెపి అధికారం లోకి వస్తున్నది దేశవ్యాప్తంగా 500 ఓట్లతో ఎమ్మె ల్యేలు 200 మంది బిజెపి ఎమ్మెల్యేలు గెలిచారని వారు ఆరోపించారు. అక్కడ తొలగించిన ఓట్లన్నీ బిజెపి వ్యతిరేక ఓట్లే అందువల్ల వాళ్ళు గెలిచారు అనేది అనేక సర్వేలలో మీడియాలో ప్రచారమైందని వారు వెల్లడించారు. ఈ విషయంలో ఎన్నికల కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ కమిషన్ లోని మిగతా సభ్యులను సంప్రదించకుండా జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఓట్ల తొలగిం పును ప్రారంభించారు.తెలంగాణలో లక్షలాది మంది ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నారని, నారా యణ పేట్ జిల్లాలో కూడా భారీ సంఖ్యలో నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు.ఓటర్ల జాబితా సవరణ విషయంలో రాజకీయ పార్టీల అభిప్రాయాలను కనీసం తీసుకోకుండా ఎన్నికల ప్రక్రియలో పార దర్శకత పాటించకుండ జ్ఞానేష్ కుమార్ కమిషన్‌పై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలనీ డిమాండ్ చేశారు.సర్ ప్రక్రియను నిలిపివేసి, తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యవాదులు, లౌకిక శక్తులు, వామపక్ష పార్టీలు కలిసి ఈ అంశంపై దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృ తం చేస్తాయని హెచ్చరిం చారు.ఎన్నికల వ్యవస్థలో ప్రజల విశ్వాసాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎమ్ ఎల్ ) జిల్లా నాయకులు బోయిన్‌పల్లి రాము, బి నర్సింహా, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బల్ రామ్, సిపిఐ జిల్లా నాయకులు నర్సిములు మాట్లాడారు. మాస్ లైన్ నాయకులు అంజనేయు లు, హాజీ, కెంచి నారాయ ణ, రఫీ, సీఐటీయూ నాయకులు నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ నూతన కమిటీ ఎంపిక

నారాయణపేట అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి)



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట నగర శాఖ ఆధ్వర్యంలో నూతన నగర కమిటీని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో జిల్లా కన్వీనర్ సతీష్‌ఆధ్వర్యంలో గురువారం ఎంపిక చేశారు.నూతన నగర కార్యదర్శిగా అరుణ్ కుమార్ ను ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇంకెన్నో విద్యార్థుల సమస్యల పైన నిరంతరం పోరాడుతూ విద్యార్థుల సమస్యలను తీరుస్తూ నారాయణపేట పట్టణాన్ని ఏబీవీపీ ముందుండి నడిపించాలని వారు ఆకాంక్షించారు. నూతన కమిటీ అభివృద్ధి దిశపై విద్యార్థులు నడిపించాలని దేశ పురోగతికి దేశ అభివృద్ధికి నిరంతరం సేవలు చేస్తూ ఉండాలని ఎప్పుడూ సదా భరతమాత సేవలో ఏబీవీపీ కార్యకర్తలు ఉంటామని అర్ధ రాత్రి అయినా సరే అన్నా ఆపద అంటే మేమున్నామంటూ ముందుకు వచ్చే ఏకైక సంస్థ ఏదైనా ఉందంటే అది అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని తెలిపారు.భారతదేశంలోని అతి పెద్ద ఆర్గనైజేషన్ ఏదైనా ఉందంటే అది ఏబీవీపీ అని తెలిపారు.రాబోవు రోజుల్లో కూడా విద్యార్థులకు అండగా ఉండి వారి సమస్యలను నిరంతరం తీర్చే దిశగా ముందుండి నడిపిస్తుందని తెలియజేశారు.ఎబివిపి అంటే ధర్నాలు రాస్తారోకోలు కాదు సేవా కార్యక్రమాలు కూడా చేస్తుంది అన్నారు.రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు ఆటలు,పాటలు, ఎస్ ఎఫ్ ఎస్ అనే వింగ్ ద్వారా కూడా చెట్లు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు గుర్తు చేశారు.పేద విద్యార్థులను చదివించడం, స్వచ్ఛభారత్ లాంటి కా ఏబీవీపీ ముందుండి మరి ఆ పేద ప్రజలకు నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు.ఎన్నుకున్నటువంటి నూతన కమిటీ ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలను, విద్యార్థులు ఎబివిపి పైన పెట్టిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని అలానే కొనసాగిస్తూ ఎప్పుడు విద్యార్థులకు అండగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా నరేష్, ఇంతియాజ్, తరుణ్, జశ్వంత్, అక్షర, అభి, రోహిత్, విష్ణు, వైష్ణవి, ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుణగంటి సందీప్ పెద్దకర్మలో జానయ్య



*సూర్యాపేట, అక్టోబర్ 1:* వుదయం ప్రతినిధి

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుణగంటి సందీప్ పెద్దకర్మ కార్యక్రమానికి బీసీ ఉద్యమ నాయకులు వట్టే జానయ్య యాదవ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా సందీప్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అంతటి నవీన్, జానకిరాములు, కిరణ్, ఏర్పుల రాజు, ఉప్పునూతల కోటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్14వాలీబాల్ జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థి సైఫ్



**ఊర్కొండ న్యూస్**
**30వుదయం ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం స్థానిక ఊర్కొండ మండలంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థి సైఫ్ (8వ, తరగతి) అండర్ 14 విభాగంలో జిల్లా జట్టుకు ఎంపిక అయ్యాడు. ఇందుకు గాను శ్రీ వేంకట బాల్ రామయ్య విద్యా సంస్థల చైర్మన్ సామల తిరుపతయ్య విద్యార్థిని అభినందించారు.కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ సామల బాల్ రాజు అకాడమీ ప్రిన్సిపల్ కృష్ణా రావు , పాఠశాల ప్రిన్సిపల్ జార్జ్ జోసెఫ్ గారు, వైస్ ప్రిన్సిపల్ రామ్ పెరుమాండ్ల , పి. ఈ టి భీమాంజనేయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గుడిబండలో జలశిరి కార్యక్రమం



**కోదాడ అక్టోబర్ 1(వుదయం)**

కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో జలశిరి కార్యక్రమంలో భాగంగా బోర్‌వెల్స్ వద్ద ఇంకుడు గుంతల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. భూగర్భ జలాలను పెంచేందుకు నీటి ప్రతి చుక్కను ఒడిసిపట్టాలని సర్పంచ్ మందుల నాగయ్య అన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జైసింహా రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ భిక్షం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం : వైస్ ఛైర్మన్ చిమ్ముల సంధ్య



**గర్భిణీ మహిళలకు చీరల పంపిణీ**
**అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో శ్రీమంతాలు, అన్నప్రాసనలు**

**గుమ్మడిదల,**
**అక్టోబర్ 1 (వుదయం):**

అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య తన సొంత నిధులతో గర్భిణీ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. గర్భిణీ మహిళలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
గర్భిణీ మహిళలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తన సొంత నిధులతో చీరలను అందజేసినట్లు తెలిపారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా జన్మిస్తాదని, అందుకే గర్భిణీ దశ నుంచే తగిన పోషకాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

# గీతంలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు



**పటాన్చెరు (వుదయం):**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో గురువారం ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం, జాతీయ ఫార్మసీ వారోత్సవాలు2026ను ఘనంగా జరుపుకున్నారు. సూక్ష్మజీవి నాశిని నిరోధకత (ఏఎంఆర్) అవగాహనా కార్యక్రమంలో భాగంగా, 'యాంటీమైక్రోబయల్ నిరోధకతను ఎదుర్కోవడం' అనే ఇతివృత్తంతో వీటిని నిర్వహించారు.ఇందులో భాగంగా, ఫార్మా క్విజ్, సైంటిఫిక్ పోస్టర్ ప్రజెంటేషన్ (శాస్త్రీయ గోడపత్రికల రూపకల్పన), డిజిటల్ రీల్స్ మేకింగ్, నుక్కడ్ నాటక్ (అవగాహన వీథి నాటకం), సైటూన్స్ (సైన్స్ కార్టూన్లు), కరపత్రాల రూపకల్పన వంటి పలు ఆసక్తికరమైన కార్యక్రమాలు నిర్వహించారు. వర్ధమాన ఫార్మసిస్టులకు వారి సృజనాత్మకత, శాస్త్రీయ పరిజ్ఞానం, భావప్రసార నైపుణ్యాలు, బృంద స్ఫూర్తిని ప్రదర్శించే అవకాశాలను ఈ పోటీలు కల్పించాయి.సృజనాత్మకతతో, చురుకుగా పాల్గొన్న ప్రతిభావంతులైన విద్యార్థుల ఉత్సాహం, నూతనత్వం, అర్థవంతమైన కృషిని ఫార్మసీ స్కూల్ యాజమాన్యం గుర్తించింది. వారి అంకితభావం, అద్భుతమైన భాగస్వామ్యాన్ని ప్రశంసిస్తూ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ చేతుల మీదుగా వారికి ప్రశంసా పత్రాలు, చిరస్మరణీయమైన బహుమతులను అందజేసి, సత్కరించారు.ఎంతో ఉపయుక్తంగా, అర్థవంతంగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం పట్ల ఇందులో పాల్గొన్న విద్యార్థులు హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమాలు తమ సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, వృత్తిపరమైన నైపుణ్యాలు, యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ అనే క్లిష్టమైన సవాలుపై అవగాహనను పెంచాయని వారు అభిప్రాయపడ్డారు. రుద్రారం ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా కార్యక్రమంహైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ఎన్.సి.సి. క్యాడెట్లు, సిబ్బంది 2026 అక్టోబరు 1న (గురువారం) రుద్రారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో 'ఒక గంట, అంతా కలిసి' అనే సామూహిక పరిశుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించారు.పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సుస్థిరమైన పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యత గురించి పాఠశాల సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. గీతం ఎన్.సి.సి. క్యాడెట్లు, సిబ్బందిని రుద్రారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాగతించి, పరిశుభ్రత, బాధ్యతాయుతమైన పౌర పద్ధతులను ప్రోత్సహించడంలో విద్యార్థులను భాగస్వాములను చేయడానికి వారు చేసిన ప్రయత్నాలను అభినందించారు.క్రీడా విభాగం కోచ్ లు, సిబ్బంది సహకారంతో, గీతం, హైదరాబాదు ఎన్.సి.సి. యూనిట్ సమన్వయకర్త లెఫ్టినెంట్ అజయ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, పర్యవేక్షించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి సామూహిక చర్య, సమాజ భాగస్వామ్యం అత్యవసరం అనే సందేశాన్ని పునరుద్ఘాటిస్తూ, ఎన్.సి.సి. క్యాడెట్లు స్వచ్ఛతా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.

# నేడు శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజలు....

**మొక్కులు సమర్పించుకున్న భక్తులు....**
**అన్న ప్రసాదాలు అందించిన కొడకంచి శ్రీనివాస్ గౌడ్ దంపతులు ....**
**దేవతామూర్తుల గురించి వివరించిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్.....**

**వుదయం న్యూస్**
**శివ్వంపేట అక్టోబర్ 01....**



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ గురు పీఠం లో కొలువుదీరిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కి శిరిడీ సాయిబాబా కు.
శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ వ్యవస్థాపకులు పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు భాద్రపద మాసం బౌల పంచమి పురస్కరించుకొని త్రిమూర్తి స్వరూపుడైన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కి శిరిడీ సాయిబాబా కు ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. అనంతరం దేవతామూర్తుల గురించి శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ వ్యవస్థాపకులు పెద్ద గౌని జిన్నారం శివకుమార్ గౌడ్ ఇలా వివరించారు. త్రిమూర్తి స్వరూపుడైన శ్రీ దత్తాత్రేయ స్వామిని పూజించడం అత్యంత పవిత్రమైనదని. సాధారణంగా ఈ రోజున ఆవులను పూజించే సంప్రదాయం గోపూజ ఉన్నప్పటికీ దత్తాత్రేయునికి గోవులతో విశేష సంబంధం ఉండడం వల్ల ఆయన వద్ద నాలుగు వేదాలకు ప్రతికలుగా నాలుగు కుక్కలు ధర్మస్వ రూపంగా గోవు ఉంటాయి. ఈరోజు చేసే దత్త ఆరాధన విశేష ఫలితాలను ఇస్తుంది. దత్త పాదుకలు లేదా మేడి వృక్షం (హౌదంబర వృక్షం ) కొమ్మను పూజించవచ్చు. స్వామివారికి ఇష్టమైన పసుపు రంగు అక్షంతలు చందనం మరియు పసుపు రంగు పుష్పాలను సమర్పించాలి. మొదట విగ్నేశ్వరుని ప్రార్థించి నాకు ఆధ్యాత్మిక ఎదుగుదల మానసిక శాంతి కలగాలని మనసులో సంకల్పం చేసుకోవాలి. వీలైతే దత్తాత్రేయ విగ్రహాన్ని పంచామృతాలతో పాలు పెరుగు నెయ్యి అయితేనే చక్కెర లేదా సిద్ధ జలంతో అభిషేకం చేయాలి. స్వామివారికి సాంబ్రాణి ధూపం వేసి ఆవు నెయ్యితో దీపారాధన చేయాలి. దత్తాత్రేయుడికి పళ్ళు ముఖ్యంగా అరటి పండ్లు క్షీరాండం పరమాన్నం లేదా శనగల తో చేసిన పదార్థాలను నైవేద్యంగా సమర్పించవచ్చు. ఈరోజు ఓం దత్తాత్రేయానమమ్ లేదా ఓం శ్రీ గురుదేవ దత్త అనే మంత్రాన్ని వీలైనన్ని ఎక్కువసార్లు జపించాలి. సమయం ఉంటే దత్త చరిత్రను సంబంధించిన గురు చరిత్ర గ్రంథములోని కొన్ని అధ్యాయాలు పారాయణం చేయడం లేదా వినడం విశేష పుణ్యఫలాన్ని ఇస్తుంది అని దత్తాత్రేయుని గురించి వివరించి. అనంతరం మధ్యాహ్నం షిరిడి సాయిబాబా ఆలయంలో హారతి అనంతరం బాబాకు చేయవలసిన పూజా విధానం గురించి ఇలా వివరిస్తూ. భాద్రపద మాసంలో గురువారం సాయిబాబా పూజకు అత్యంత విశేషమైనది. ఈ రోజున బాబాను భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని కష్టాలు తొలగిపోతాయని ఆయన వివరించారు. ఈ పవిత్రమైన రోజున సాయిబాబాకు పాలు పెరుగు నెయ్యి తేనె పంచదార పంచామృతాలు మరియు శుద్ధ జలంతో అభిషేకం చేయండి ఆపై విగ్రహాన్ని తుడిచి చందనం కుంకుమలతో బొట్టు పెట్టండి. బాబాకు పసుపు రంగు పూలు బంతిపూలు లేదా చామంతి పూలు అంటే ఎంతో ఇష్టం బాబా పటానికి లేదా విగ్రహానికి పసుపు పూలమాలతో అలంకరించి. బాబా ముందర ఆవు నెయ్యి లేదా నువ్వుల నూనెతో దీపాలు వెలిగించి. ధూపం అగరవత్తులు వేయండి.
బాబాకు లడ్డూలు హల్వా లేదా ఏదైనా తీపి పదార్థాన్ని నైవేద్యంగా సమర్పించవచ్చు. ఏదీ లేకపోతే కేవలం పాలు పండ్లు లేదా కిస్మిస్ లను కూడా నైవేద్యంగా పెట్టవచ్చు. పూజలో కూర్చొని శ్రీ సాయి చచ్చరిత్ర లోని ఒక అధ్యాయాన్ని చదవండి అలాగే ఓం సాయిరాం మంత్రాన్ని 108 సార్లు జపించండి పూజ ముగింపులో బాబా కాకడ హారతి లేదా మంగళహారతి పాడి కనులకదు కోవాలి. నేడు దానం చేయడం మహా పుణ్యం ఫలం అందువల్ల శివ్వంపేట గ్రామ వాస్తవ్యులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు దేవతామూర్తుల దర్శనం కొరకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం నేడు అన్న ప్రసాదా విధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం మహా అద్భుతం అని ఆ భగవంతుడి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంది వారికి ఎలాంటి లోటు ఉండదని అన్ని మంచే జరుగుతుందని. మనమందరం వారి కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటూ వారి కుటుంబ సభ్యులంతా ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో దేవతామూర్తులు ఆశీర్వాదం ఎల్లప్పుడూ బాగుండాలని కోరుకుందామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన అర్చకులు శాస్తుల నటరాజ్ శర్మ. ఈ పూజా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు స్వరాజ్ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్. నాని గౌడ్. శెట్టిపల్లి బిక్షపతి గౌడ్. కొడకంచి సుదర్శన్ గౌడ్. లిఖిత. చిన్న. సత్యనారాయణ గౌడ్. ఆంజనేయులు యాదవ్. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మురిమడుగు గ్రామస్తులపై ఫారెస్ట్ వేధింపులు ఆపాలి. -భూక్యా జాన్సన్ నాయక్

**జన్నారం,**
**అక్టోబర్1(వుదయం విలేకరి)**



జన్నారం మండలం మురిమడుగు గ్రామంలో అటవీశాఖ ట్రెంచ్ హద్దుల వివాదంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులకు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అండగా నిలిచారు.గురువారం మురిమడుగు గ్రామాన్ని సందర్శించిన ఆయన బాధిత గ్రామస్తులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏళ్లుగా గ్రామంలో నివాసం ఉంటూ తమ జీవనాధారమైన భూముల్లో సాగు చేసుకుంటున్న పేద రైతు కుటుంబాలకు అటవీశాఖ అధికారులు నోటీసులు జారీ చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అటవీ భూమిలోకి ప్రవేశం లేదంటూ జేసీబీలతో ట్రెంచ్‌లు ఏర్పాటు చేసి హద్దులు నిర్ణయించే చర్యలపై గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి జాన్సన్ నాయక్ మాట్లాడుతూ... పేదల జీవనాధారమైన భూముల విషయంలో తొందరపాటు చర్యలు తీసుకోవడం సరికాదని, ఏళ్లుగా అక్కడే నివసిస్తూ వ్యవసాయం చేసుకుంటున్న కుటుంబాల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు. చట్టపరమైన ప్రక్రియను పాటించకుండా ఎలాంటి బలవంతపు చర్యలకు పాల్పడకూడదని అటవీశాఖ అధికారులను డిమాండ్ చేశారు.గ్రామస్తుల హక్కులు, వారి జీవనాధారం కాపాడే విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని, మురిమడుగు గ్రామస్తుల సమస్య పరిష్కారం అయ్యే వరకు వారి తరఫున చట్టబద్ధంగా పోరాడుతామని జాన్సన్ నాయక్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్,ఫజల్ ఖాన్,అభిలాశ్, దేవన్న, శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహంలో వైద్య శిబిరం

**జన్నారం,**
**అక్టోబర్ 1 (వుదయం విలేఖరి)**



జన్నారం మండలం తపాల్ పూర్ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉమాశ్రీ ఆదేశాల మేరకు గురువారం రోజున విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య విద్య బోధించి, వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి సందీప్, హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, ఏఎన్ఎం మాధవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుంపల తిరుపతి, వసతి గృహ సంక్షేమ అధికారి గోపాల్, ఆశా కార్యకర్త లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల గళం ఒక్కటవ్వాలి!

**డీజేఎఫ్ 11వ రాష్ట్ర మహాసభలకు భారీగా తరలిరండి.. అయిజలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**అయిజ**
**అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి)**



జర్నలిస్టుల హక్కులు, సమస్యలు, సామాజిక బాధ్యతలపై సమగ్ర చర్చకు వేదికగా నిలవనున్న దళిత జర్నలిస్ట్ ఫోరం (డీజేఎఫ్) 11వ రాష్ట్ర మహాసభలకు సన్నాహాలు ముమ్మరమయ్యాయి. మహాసభలను విజయవంతం చేసే దిశగా అయిజలో ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఉత్తనూర్ రోడ్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ జనరల్ సెక్రటరీ సంకాపురం రాముడు, అయిజ మండలం సంకాపురం మాజీ సర్పంచ్ సుజాత చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రస్తుత కౌన్సిలర్ జెమిని మద్దిలేటి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలపై సమిష్టిగా గళమెత్తాల్సిన అవసరం ఉందన్నారు. దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ నాయకత్వంలో సంస్థ రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తూ జర్నలిస్టులను ఒకే వేదికపైకి తీసుకువస్తోందని తెలిపారు. ప్రతి ఏడాది నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలు జర్నలిస్టుల సమస్యలు, హక్కులు, వృత్తిపరమైన అంశాలపై చర్చించేందుకు కీలక వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రంలోని జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హక్కులు, వృత్తిపరమైన భద్రత, ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీఆర్ శ్రీకాంత్, జిల్లా నాయకులు రిపోర్టర్ ఆంజనేయులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల కోసం కదలాలి : పత్తి నర్సింహ

*** నేటి సంగారెడ్డి ఆందోళనకు పటాన్‌చెరు నుంచి భారీగా తరలిరావాలి**
*** TUWJ–IJU పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షులు పత్తి నరసింహ పిలుపు**

**పటాన్చెరు (వుదయం):**



జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ-IJU) ఆధ్వర్యంలో అక్టోబర్ 2న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని నియోజకవర్గ అధ్యక్షులు పత్తి నరసింహ, ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమం, వృత్తిపరమైన భద్రత, అక్రిడిటేషన్ తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం జాతీయ, రాష్ట్ర కమిటీతో పాటు జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి జర్నలిస్టు భాగస్వామి కావాలని పత్తి నరసింహ కోరారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రింట్ , ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు ఐక్యంగా కదిలి రేపు సంగారెడ్డి జిల్లా కేంద్రానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి నేతృత్వంలో జరిగే ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్ హాజరు కానున్నారని ఆయన తెలిపారు.

# SIR-2026 ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి: ఈసీఐ కార్యదర్శి నవీన్ కుమార్

**శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం – పటాన్చెరు, శేరిలింగంపల్లి నియోజకవర్గాల పురోగతిపై సమీక్ష**

**పటాన్చెరు (వుదయం):**

భారత ఎన్నికల సంఘం కార్యదర్శి శ్రీ నవీన్ కుమార్ గురువారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయాన్ని సందర్శించి, శేరిలింగంపల్లి మరియు పటాన్చెరు నియోజకవర్గాలకు సంబంధించిన SIR2026 (Special Intensive Revision) కార్యక్రమ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా సంబంధిత నోటీసులను ఇంటి తలుపులకు అతికించి, సాక్షుల సంతకాలు తీసుకోవాలని సూచించారు.అలాగే అక్టోబర్ 5, 2026 నాటికి పెండింగ్‌లో ఉన్న వివరాలన్నింటినీ BLO యాప్‌లో నమోదు చేసి, సహాయ ఓటరు నమోదు అధికారుల లాగిన్‌కు పంపించాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో అందిన ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి పూర్తి చేయాలని పేర్కొన్నారు.BLOల పని తీరును పర్యవేక్షించడంలో BLO సూపర్వైజర్లు మరింత చురుకుగా వ్యవహరించాలని సూచించిన నవీన్ కుమార్, ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి దశను నాణ్యతతో పూర్తి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా BLOలు, సూపర్వైజర్లు, సహాయ ఓటరు నమోదు అధికారులు మరియు ఓటరు నమోదు అధికారి నిర్వహిస్తున్న పనితీరును పరిశీలించిన భారత ఎన్నికల సంఘం కార్యదర్శి, ఇప్పటివరకు సాధించిన పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో కృషి కొనసాగించి మెరుగైన ఫలితాలు సాధించాలని అధికారులకు సూచించారు.SIR2026 కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

## మున్నూరు కాపు సంఘం చింతగూడ నూతన కమిటీ ఎన్నిక

**జన్నారం,**
**అక్టోబర్ 1 (వుదయం విలేఖరి)**



జన్నారం మండలంలోని చింతగూడ మున్నూరు కాపు సంఘ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గురువారం రోజున గ్రామంలో మున్నూరు కాపు నాయకులు సమావేశం ఏర్పరచుకున్నారు.ఈ సమావేశంలో నూతన అధ్యక్షులుగా ఆరె సత్యం,ఉపాధ్యక్షులుగా బీర్పూర్ మల్లేష్, చీర్నెని సురేష్, ప్రధాన కార్యదర్శిగా కందుల రాజేష్, సెక్రెటరీగా ఆరె లింగమూర్తి,అకౌంటెంట్ గా పురంశెట్టి సతీష్,కార్యదర్శిగా ఆరె శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా ఇమ్మడిశెట్టి సత్తన్న,ప్రచార కార్యదర్శిగా పొనగంటి ప్రవీణ్, స్పీకర్ గా ఆరె యుగంధర్, సోషల్ మీడియా ఇన్చార్జిగా కస్తూరి దుబ్బయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, సంఘ సభ్యులకు తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో ఎస్ఐఆర్ నోటీసులు!

- **బీఎల్వోలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు**
- **అవసరమైన పత్రాలు సేకరించాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి,**
**అక్టోబర్ 01:-వుదయం**



ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లలో నోటీసులు పెండింగ్‌లో ఉన్న వారందరికీ రెండు రోజుల్లోగా నోటీసులు జారీ చేసే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసుల జారీ, డిక్లరేషన్ ఫారాలు, ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి గురువారం హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లలో నోటీసులు పెండింగ్‌లో ఉన్న వారందరికీ త్వరితగతిన నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క ఓటరు కూడా కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా బీఎల్‌వోలు స్వయంగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు అవసరమైన పత్రాలను సేకరించాలని సూచించారు. ఇల్లు లేని వారు, అవసరమైన పత్రాలు అందుబాటులో లేని ఓటర్ల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి, అవసరమైన సందర్భాల్లో పంచనామా తదితర ప్రక్రియల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అనర్హులు లేదా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన ఓటర్లకు సంబంధించి ఫారం6 ప్రక్రియలో స్పీకింగ్ ఆర్డర్ తరహాలో డిక్లరేషన్ ఫారం ఇవ్వాలని సూచించారు. ఫారం7కు సంబంధించి బల్క్‌గా దరఖాస్తులను స్వీకరించరాదని, మరియు మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించిన పరిష్కార వివరాలను ప్రతిరోజూ ప్రదర్శించాలని సూచించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మొత్తం 4,60,387 నోటీసులు జనరేట్ చేయగా, ఇప్పటివరకు 4,44,175 మంది ఓటర్లకు నోటీసులు అందజేశామని తెలిపారు. 3,52,256 మంది ఓటర్లకు సంబంధించి హియరింగ్ ప్రక్రియ పూర్తయిందని వివరించారు.జిల్లాలో ఇంకా 16,212 మంది ఓటర్లకు నోటీసులు అందజేయాల్సి ఉందని, పెండింగ్‌లో ఉన్న వారందరికీ బీఎల్‌వోల ద్వారా రెండు రోజుల్లోగా నోటీసులు అందజేసి, అవసరమైన పత్రాలను సేకరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఫారం7కు సంబంధించి జిల్లాలో ఎలాంటి బల్క్ దరఖాస్తులను స్వీకరించడం లేదని సీఈఓకు వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతిరోజూ పరిష్కరించిన ఫారం6, ఫారం7, ఫారం8, అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించిన పరిష్కార వివరాలను నోటీస్ బోర్డులపై ప్రదర్శిస్తామని తెలిపారు.జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం – అంగన్‌వాడీ కేంద్రం

**పూడూర్**
**అక్టోబర్2, (వూదయం)**

వికారాబాద్ జిల్లా పూడూర్ మండలంలోని సోమన్ గుర్తి నెం 1,అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా సమావేశం పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీలత మాట్లాడు తూ పోషణమాసం గురించి పోషకహారం, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, తల్లులు ప్రసవం అయినా వెంటనే బిడ్డలకు తల్లి పాలు ఇవ్వాలని వివరించారు, తల్లి ఆరోగ్యం గురించి, శిశు సంరక్షణ పై అవగాహనా కల్పించారు, ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ కళావతి,ఎల్ఎంసి కమిటీ సభ్యులు,అంగన్వాడీ పిల్లల తల్లులు, గర్భిణీలు, బాలింతలు, ఆశా వర్కర్ షాహనాజ్ బేగం ,అంగన్వాడీ కార్యకర్తయం అరుణా దేవి, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు

**సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ముత్యం రాజు**

**సిద్దిపేట, అక్టోబర్ 1 (వుదయం బ్యూరో)**



సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 57 మందికి స్థానిక స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు రూ. 5,60,000 జరిమానాతో పాటు ఐదుగురికి జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ చెట్టుక్రింది ముత్యం రాజు తెలిపారు. జైలు శిక్ష పడిన వారిలో ముగ్గురికి 10 రోజులు, ఇద్దరికి 2 రోజుల చొప్పున శిక్ష పడిందని.. వీరిలో మహ్మద్ ముజాహిద్, ఉసిరికపల్లి మల్లేశం, ముఖేష్ సింగ్, ముంజల రవి, కట్ట శంకర్ ఉన్నారని పేర్కొన్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన మరో 33 మందికి రూ. 1,65,000 జరిమానా విధించినట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని హితవు పలికారు. రోడ్డు ప్రమాద రహిత సమాజం కోసం ప్రతీ పౌరుడు నియమ నిబంధనలు పాటించాలని, మద్యం తాగి పట్టుబడితే రూ. 10,000, లైసెన్స్ లేకపోతే రూ. 5,000 జరిమానాతో పాటు జైలు శిక్ష వంటి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అనారోగ్య సమస్యలతో ఉరివేసుకొని ఆత్మహత్య

**దుబ్బాక ప్రతినిధి, అక్టోబర్ 01, వుదయం:**



అనారోగ్య సమస్యలతో జీవితం మీద విరక్తి చెందిన వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దుబ్బాక మండలం బలవంతపూర్ గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని వడ్డెర కాలనీకి చెందిన అల్లపు సంపత్ (48) కూలి పనులు చేస్తూ, భార్య, ఇద్దరు పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొంతకాలంగా అతను మూర్ఛ వ్యాధితో బాధపడుతూ, పలు ఆసుపత్రుల్లో చికిత్స కొరకు అప్పులు చేశాడు. ఈ క్రమంలో మూర్ఛ తగ్గకపోవడంతో చేసిన అప్పులు తీర్చే మార్గం లేక, ఇంట్లోనే బుధవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుని భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేశారు.

# దౌల్తాబాద్‌లో నేడు ఎంపీ రఘునందన్‌రావు పర్యటన

*** పలు అభివృద్ధి పనులకు భూమిపూజ**
*** గోవిందాపూర్, దౌల్తాబాద్, గాజులపల్లి, మల్లేశంపల్లిలో కార్యక్రమాలు**

**దౌల్తాబాద్, అక్టోబర్ 1(వుదయం):**

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు శుక్రవారం దౌల్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు దౌల్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు దేవుడి లావణ్య నరసింహారెడ్డి తెలిపారు.మధ్యాహ్నం 1 గంటలకు గోవిందాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తారు. అనంతరం 2 గంటలకు దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు గాజులపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు మురికి కాలువ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు మల్లేశంపల్లి గ్రామంలో నిర్మించనున్న రీడింగ్ రూమ్‌కు భూమిపూజ చేయనున్నారు. ఎంపీ నియోజకవర్గ అభివృద్ధి నిధుల కింద దౌల్తాబాద్ మండలంలో పలు పనులకు నిధులు కేటాయించినట్లు అందుబాటులో ఉన్న ఎంపీ నిధుల రికార్డుల్లోనూ ఉంది.నాయకులు, కార్యకర్తలకు పిలుపు ఈ కార్యక్రమాలకు దౌల్తాబాద్ మండల బీజేపీ ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు దేవుడి లావణ్య నరసింహారెడ్డి కోరారు. కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# బేకరీలో కుళ్లిన ఐస్‌క్రీమ్స్‌పై తనిఖీలు



**బిజినేపల్లి, అక్టోబరు 1 (వుదయం ప్రతినిధి):**

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి బెంగళూరు అయ్యంగార్ బేకరీలో కుళ్లిన ఐస్‌క్రీమ్స్ విక్రయిస్తున్నారని వినియోగదారుల ఫిర్యాదుతో ఆహార భద్రతా అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు.బుధవారం సాయంత్రం బేకరీకి వచ్చిన వినియోగదారులకు కుళ్లిన, పాడైన ఐస్‌క్రీమ్స్ కనిపించడంతో ఆహార భద్రతా అధికారి శ్రీలతకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. మరుసటి రోజు అధికారులు బేకరీపై తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో ఐస్‌క్రీమ్స్‌తో పాటు శనగపప్పు, మైదా పిండి నమూనాలు సేకరించారు. పరీక్షల నివేదిక వచ్చాక కేసులు నమోదు చేస్తామని అధికారి తెలిపారు. గత ఏడాది కూడా ఈ బేకరీలో కుళ్లిన బ్రెడ్ దొరికిందని స్థానికులు తెలిపారు.తనిఖీల్లో ఆహార భద్రతా సిబ్బంది వాజిద్, స్థానిక వినియోగదారులు పాల్గొన్నారు.

# అనావృష్టి తో పత్తి రైతుల ఆందోళన*

**ఝరాసంగం అక్టోబర్-1(వుదయం ప్రతినిధి)**



ఝరాసంగం మరియు రాయికోడ్ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని BSP జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి పీపడ్ పల్లి.మోహన్ కోరడం జరిగింది..

ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ,ఝరాసంగంమండలం లోని గంగాపూర్, ఎల్గొయి. మరియు రాయికోడ్ మండలంలోని హుల్గేరా, గ్రామాలను పర్యటించి పంటలను పరిశీలించి,ఆశించిన స్థాయిలో వర్షాలు కురువకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండలతీవ్రత వల్ల ,పత్తి పంటలు ఎండిపోవడమే కాకుండా పెట్టిన పెట్టుబడులు ఎకరాకు పెట్టిన 3040 వేయిల ఖర్చు కూడ తిరిగి వచ్చే పరిస్థితికూడ కనిపించడం లేదు.కావున ప్రభుత్వం ఎకరాకు కనీసం రూ.10 వేయిలు నష్టపరిహారం చెల్లించాలని ,రైతుల ఆవేదనను అర్థం చేసుకొని సహకారం అందించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

# SIR-2026 ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి – భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్

**శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం – పటాన్చెరు, శేరిలింగంపల్లి నియోజకవర్గాల పురోగతిపై సమీక్ష**

**పటాన్చెరు (వుదయం):**

భారత ఎన్నికల సంఘం కార్యదర్శి శ్రీ నవీన్ కుమార్ గురువారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయాన్ని సందర్శించి, శేరిలింగంపల్లి మరియు పటాన్చెరు నియోజకవర్గాలకు సంబంధించిన SIR2026 (Special Intensive Revision) కార్యక్రమ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి టి.ఎల్.సంగీత, పటాన్చెరు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి (ERO) డి. వెంకటేశ్వర్ రావు, పటాన్చెరు, అమీన్‌పూర్, రామచంద్రాపురం తహసీల్దార్లు, సంబంధిత డిప్యూటీ కమిషనర్లు, సిఎంసీ అధికారులు, డిప్యూటీ తహసీల్దార్లు, డిఎల్ఎంటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా ఇప్పటివరకు జారీ కాని 10,974 నోటీసులను BLOలు రెండు రోజుల వ్యవధిలో ఇంటింటికి వెళ్లి అందజేయాలని ఆదేశించారు. ఇంట్లో ఎవరూ అందుబాటులో లేని సందర్భాల్లో సంబంధిత నోటీసులను ఇంటి తలుపులకు అతికించి, సాక్షుల సంతకాలు తీసుకోవాలని సూచించారు.అలాగే అక్టోబర్ 5, 2026 నాటికి పెండింగ్‌లో ఉన్న వివరాలన్నింటినీ BLO యాప్‌లో నమోదు చేసి, సహాయ ఓటరు నమోదు అధికారుల లాగిన్‌కు పంపించాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో అందిన ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి పూర్తి చేయాలని పేర్కొన్నారు.BLOల పనితీరును పర్యవేక్షించడంలో BLO సూపర్వైజర్లు మరింత చురుకుగా వ్యవహరించాలని సూచించిన నవీన్ కుమార్, ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి దశను నాణ్యతతో పూర్తి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా BLOలు, సూపర్వైజర్లు, సహాయ ఓటరు నమోదు అధికారులు మరియు ఓటరు నమోదు అధికారి నిర్వహిస్తున్న పనితీరును పరిశీలించిన భారత ఎన్నికల సంఘం కార్యదర్శి, ఇప్పటివరకు సాధించిన పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో కృషి కొనసాగించి మెరుగైన ఫలితాలు సాధించాలని అధికారులకు సూచించారు.SIR2026 కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# పిల్లలకు పెద్దలను గౌరవించే విలువలు నేర్పించాలి

**-అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్**

**సిద్దిపేట, అక్టోబర్ 1 (వుదయం బ్యూరో)**



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా గురువారం సిద్దిపేట కలెక్టరేట్ (ఐ డి ఓ సి) లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ.. పెద్దలను గౌరవించడం, వారి పట్ల ప్రేమ, ఆప్యాయతలతో వ్యవహరించడం వంటి సత్సంప్రదాయాలను చిన్ననాటి నుంచే పిల్లలకు నేర్పించాలని సూచించారు. కుటుంబ వ్యవస్థలో వయోవృద్ధుల పాత్ర ఎంతో కీలకమని, వారి అనుభవాలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పిస్తూ, వయోవృద్ధులు తమ సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 14567 సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. డిఆర్డిఓ జయదేవ్ ఆర్య మాట్లాడుతూ.. మహిళా సంఘాల తరహాలోనే వయోవృద్ధ మహిళలతో కూడా ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేసి వారి సామాజిక, ఆర్థిక సాధికారతకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన వయోవృద్ధులను అధికారులచే ఘనంగా సన్మానించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులు, సీనియర్ సిటిజన్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధులు జె. భిక్షపతి, పి. రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు అసౌకర్యం కలగకుండా ఎస్ఐఆర్-2026 ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి**

**సిద్దిపేట, అక్టోబర్ 1 (వుదయం బ్యూరో)**



ఎస్ఐఆర్2026 ప్రక్రియను భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసులు ఇవ్వడానికి గానీ, పత్రాల ఆఫీసులకు పిలవకూడదని, తప్పనిసరి పరిస్థితుల్లో ఆన్‌లైన్ విధానంలోనే విచారణలు నిర్వహించాలని ఆదేశించారు. కొత్త ఓటరు నమోదు (ఫారం6) సమయంలో డిక్లరేషన్ తీసుకోవడం తప్పనిసరి అని, ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం6, ఫారం7 దరఖాస్తుల పెండింగ్, పరిష్కార వివరాలను ప్రదర్శించడంతో పాటు పెండింగ్ నోటీసులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. వీటితో పాటు ఫారం6, 7, 8 మరియు పెండింగ్ నోటీసుల సమగ్ర వివరాలను అన్ని స్థాయిలలోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. నిబంధనలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని సీఈఓ ఆదేశించిన ఈ సమీక్షా సమావేశంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతితో పాటు పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు......

**తెలకపల్లి అక్టోబరు 1 (వుదయం ప్రతినిధి)**



తెలకపల్లిలో గురువారం అక్రమంగా తరలిస్తున్నారు ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి దుందుభి వాగు నుండి తెలకపల్లికి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా జరిమానా విధించుట కోసం తాసిల్దార్ దగ్గరికి ఈ కేసును పంపినట్లు ఎస్సై తెలిపారు.

# రాజ్యాంగానికి తూట్లు పొడిచిన సీఈసీ రాజీనామా చేయాలి: సీపీఐ

**కలెక్టరేట్ ముందు ధర్నా**

**నాగర్ కర్నూల్, అక్టోబరు 1 (వుదయం ప్రతినిధి):**




రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడుస్తూ బీజేపీకి తొత్తుగా వ్యవహరిస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ గుప్తా తక్షణమే రాజీనామా చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఎం.డి. ఫయాజ్ డిమాండ్ చేశారు.సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ.. స్వతంత్రంగా ఉండాల్సిన సంస్థలన్నీ మోడీ చేతిలో కీలుబొమ్మలుగా మారాయన్నారు. అక్రమంగా తొలగించిన 13 కోట్ల ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలో చేర్చాలని, తప్పుల తడకగా జరిగిన బీహార్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ ఎన్నికలను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు.ముగ్గురు సభ్యుల కమిషన్‌లో మెజారిటీ అభిప్రాయాన్ని పట్టించుకోకుండా ప్రధాని, హోం మంత్రి అమిత్ షా చెప్పినట్టు జ్ఞానేశ్ కుమార్ వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్షాల ఓట్లను, కొన్ని సామాజిక వర్గాల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఎస్ఐఆర్ పేరుతో జరుగుతున్న తతంగంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు.ఈ ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సీఈసీ రాజీనామా చేసి తప్పులు సరిచేసే వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు.కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తన్నీరు నరసింహ, ఈర్ల చంద్రమౌళి, ఆర్. ఇందిర, మారేడు శివశంకర్, బండి లక్ష్మీపతి, బీజ్జా శ్రీనివాసులు, కృష్ణాజీ, శంకర్ గౌడ్, రవీందర్, ఖాజా మొయినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల అనుభవాలు సమాజానికి మార్గదర్శకం

**జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా**

**మహబూబ్ నగర్ అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి)**

వృద్ధుల అనుభవాలు, సహనం, విలువలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, వారి సమస్యలను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ డే కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంలయాలకు రావాల్సిన పరిస్థితి కల్పించకూడదని ఆదేశించారు.వృద్ధాప్య పెన్షన్లు, సీనియర్ సిటిజన్స్ చట్టం తదితర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆస్తులు, వారసత్వ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వృద్ధులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రతిరోజూ నడక, తగిన వ్యాయామం చేయడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, కనీసం ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సీనియర్ సిటిజన్స్ కమిటీ సమావేశాల్లో ప్రస్తావించిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ వృద్ధులకు అందుబాటులో ఉంటుందని చెప్పారు.సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి.ఎల్.ఎస్.ఎ) కార్యదర్శి ఇందిరా, జెడ్ . పి.సి.ఈ.ఓ ఇంచార్జ్ డి. పి.ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, డి. ఎం. హెచ్.ఓ డా. ఎ.శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇళ్ల ఎంపికలో పారదర్శకత ఏది?

**అసంపూర్తి ఇళ్లను హడావుడిగా కేటాయించడం సరికాదు : కౌన్సిలర్ తిమ్మాజిపేట్ పాండు**

**నాగర్ కర్నూల్, అక్టోబరు 1 (వుదయం బ్యూరో):**



నాగర్‌కర్నూల్ పట్టణంలో డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కేటాయింపులో పారదర్శకత లేదని, దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని మున్సిపల్ కౌన్సిలర్ తిమ్మాజిపేట్ పాండు ఉన్నారు

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

గత ప్రభుత్వ హయాంలో 90 శాతం పూర్తయిన ఇళ్లకు మిగిలిన పనులు చేయకుండా మూడేళ్లుగా పెండింగ్‌లో ఉంచారన్నారు. తలుపులు, కిటికీలు, విద్యుత్, డ్రైనేజీ, పెయింటింగ్ వంటి కనీస వసతులు లేని అసంపూర్తి ఇళ్లను 192 మందికి హడావుడిగా కేటాయించడమేమిటని ప్రశ్నించారు. మిగిలిన పనులు లబ్ధిదారులే చేసుకోవాలని అధికారులు చెప్పడం హాస్యాస్పదమని, అలా అయితే ప్రభుత్వం ఎందుకని నిలదీశారు.192 మంది లబ్ధిదారులను ఏ విధానంలో ఎంపిక చేశారు, దరఖాస్తులను ఎవరు పరిశీలించారు, ఏ ప్రమాణాలతో అర్హత నిర్ణయించారో బహిరంగంగా వెల్లడించాలన్నారు. అర్హులైన పేదలకు కాకుండా స్థోమత ఉన్నవారికి ఇళ్లు కేటాయించారని ఆరోపించారు.ఇళ్ల కోసం కొందరు కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు లబ్ధిదారుల నుంచి లక్ష నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేశారనే ఆరోపణలపై స్వతంత్ర విచారణ జరిపి నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లకు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం, పోలీసులతో అరెస్టు చేయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఫ్లెక్సీల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల ఫొటోలు లేకపోవడం ప్రోటోకాల్ ఉల్లంఘనేనని, అధికారులు వివరణ ఇవ్వాలన్నారు. ప్రస్తుత 192 మంది జాబితాను రద్దు చేసి మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి ప్రజల సమక్షంలో డ్రా పద్ధతిలో పారదర్శకంగా ఎంపిక చేయాలని, అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేసిన తర్వాతే ఇళ్లు అప్పగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు జేపీ చారి, కొత్త గంగాధర్, మాజీ కౌన్సిలర్స్ ఆలూరు నరేందర్, భాస్కర్ గౌడ్, ముమ్మడి నగేష్ చారి, నక్క జానకిరాములు యాదవ్, వెంకటేష్, గోపాల్, సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు.


# దౌల్తాబాద్‌లో నేడు ఎంపీ రఘునందన్‌రావు పర్యటన

*** పలు అభివృద్ధి పనులకు భూమిపూజ**
*** గోవిందాపూర్, దౌల్తాబాద్, గాజులపల్లి, మల్లేశంపల్లిలో కార్యక్రమాలు**

**దౌల్తాబాద్, అక్టోబర్ 1(వుదయం):**

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు శుక్రవారం దౌల్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు దౌల్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు దేవుడి లావణ్య నరసింహారెడ్డి తెలిపారు.మధ్యాహ్నం 1 గంటలకు గోవిందాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తారు. అనంతరం 2 గంటలకు దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నారు.మధ్యాహ్నం 3 గంటలకు గాజులపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు మురికి కాలువ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాల్లో పాల్గొంటారు.సాయంత్రం 4 గంటలకు మల్లేశంపల్లి గ్రామంలో నిర్మించనున్న రీడింగ్ రూమ్‌కు భూమిపూజ చేయనున్నారు. ఎంపీ నియోజకవర్గ అభివృద్ధి నిధుల కింద దౌల్తాబాద్ మండలంలో పలు పనులకు నిధులు కేటాయించినట్లు అందుబాటులో ఉన్న ఎంపీ నిధుల రికార్డుల్లోనూ ఉంది.నాయకులు, కార్యకర్తలకు పిలుపు ఈ కార్యక్రమాలకు దౌల్తాబాద్ మండల బీజేపీ ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు దేవుడి లావణ్య నరసింహారెడ్డి కోరారు. కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పాల్గొనాలని పిలుపునిచ్చారు.





# కవెల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో స్వచ్ఛతా హీ సేవా

**పాఠశాల పరిసరాల్లో శుభ్రత.. మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు**

**కోహీర్ , అక్టోబరు 1 (వుదయం ప్రతినిధి):**



కోహీర్ మండలం జెడ్పీహెచ్ఎస్ కవెల్లి పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎల్‌డీఎం సుధీర్ కుమార్ పాల్గొన్నారు.అసిస్టెంట్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ నాయక్ హాజరయ్యారు.కెనరా బ్యాంక్ కావెల్లి బ్రాంచ్ మేనేజర్ పి. శివకుమార్ పాల్గొన్నారు.డి. ప్రవీణ్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామ సర్పంచ్ నజియా సయ్యద్ లయక్, పంచాయతీ కార్యదర్శి సురేఖ హాజరయ్యారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి ఎలిజబెత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ధన్ ఫౌండేషన్ సదాశివపేట సీఎఫ్ఎల్ కోఆర్డినేటర్ శ్రీమతి బి. సంపూర్ణ హాజరయ్యారు. అసోసియేట్ కె. శిరీష కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యార్థులు, సిబ్బంది కలిసి పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములయ్యారు.పచ్చదనం పెంపొందించేందుకు మొక్కల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# చింతల్‌గట్‌లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

**కోహీర్, అక్టోబరు 1 (వుదయం ప్రతినిధి )**



స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా కోహీర్ మండలం చింతల్‌గట్ గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు.అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎంపీడబ్ల్యూ కార్మికులు సైతం పారిశుధ్య పనుల్లో భాగస్వాములయ్యారు.గ్రామంలోని పలు ప్రాంతాల్లో పరిసరాలను పరిశుభ్రం చేశారు.రోడ్ల వెంట పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు.

పారిశుధ్యంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని తెలిపారు.పరిసరాల పరిశుభ్రతతో ప్రజారోగ్యం మెరుగుపడుతుందని వివరించారు.అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాల్లోనూ ప్రత్యేకంగా శుభ్రత చర్యలు చేపట్టారు.గ్రామంలో నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. నాగరాజు పాఠశాల ఉపాధ్యాయ లు రవి అంగన్వాడీ టీచర్ లు అక్కమహాదేవి. జయశిలా ఆశ వర్కర్ జీవిత. పంచాయతీ సిబ్బంది జీవన్ శ్రీనివాస్. సాయిలు సిబ్బంది, పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఘనంగా ప్రారంభమైన

**హైదరాబాద్, అక్టోబర్ 1:**



నాణ్యత, విస్తృతమైన కలెక్షన్లు, వినియోగదారుల సంతృప్తికి ప్రాధాన్యత నిస్తూ ముందుకు సాగుతున్న CMR షాపింగ్ మాల్, నేడు వనస్థలిపురంలో తన నూతన షోరూమ్ను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవంతో వనస్థలిపురం, పరిసర ప్రాంతాల ప్రజలకు సరికొత్త షాపింగ్ అనుభూతిని అందుబాటులోకి తీసుకువచ్చింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా హాజరై నూతన షోరూమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో CMR గ్రూప్ ఛైర్మన్ శ్రీ మావూరి వెంకట రమణ గారు. డైరెక్టర్ శ్రీ మావూరి బాలాజీ గారు పాల్గొన్నారు. అలాగే ఎక్స్ MP, ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ ఛైర్మన్ శ్రీ మధు యాష్కీ గౌడ్ గారు, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ మల్లారెడ్డి రెడ్డి గారు, ఎల్బీ నగర్ బీజేపీ ఇన్చార్జ్ శ్రీ సామ రంగారెడ్డి గారు, మాజీ కార్పొరేటర్ శ్రీ కొప్పుల నరసింహారెడ్డి గారు, ల్యాండ్లార్డ్, ఎక్స్ కౌన్సిలర్, యాదగిరిగుట్ట బోర్డు మెంబెర్ పి. ఈశ్వరమ్మ యాదవ్ గారు, షోరూమ్ యజమాని శ్రీ పి. కృష్ణ యాదవ్ గారు, శ్రీ సురేష్ యాదవ్ గారు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ ప్రారంభోత్సవంలో తొలి కొనుగోలుదారుగా శ్రీ పి. కృష్ణ యాదవ్ గారు నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్మీట్లో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, CMR షాపింగ్ మాల్ లోని చీరల కలెక్షన్లు తనకు ఎంతో నచ్చాయని, తాను కూడా క్రమం తప్పకుండా CMRలో షాపింగ్ చేస్తుంటానని తెలిపారు. ఇక్కడ లభించే విభిన్నమైన చీరల డిజైన్లు, కలెక్షన్ల పట్ల తనకున్న అభిరుచిని ఆమె వెల్లడించారు. వేదికపై ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మీనాక్షి చౌదరి, వనస్థలిపురం ప్రజలకు తనపై ఎంతో అభిమానం ఉందని, అదే విధంగా తనకూ ఇక్కడి ప్రజలంటే ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. అనంతరం వేదికపైనే పాటలకు నృత్యం చేస్తూ ప్రేక్షకులను అలరించారు. దీంతో ప్రారంభోత్సవ వేడుక మరింత ఉత్సాహరంభమైన CMR బాటులో ఉన్నాయి. సభ్యులందరికీ ఒకే చోట విస్తృతమైన షాపింగ్ సౌకర్యాన్ని అందించేలా మాల్ను రూపొందించారు.ఈ సందర్భంగా CMR షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కానుకగా ప్రింటెడ్ క్రేప్ సారీ కేవలం 89 రూపాయలకే అందిస్తూ మరెన్నో అద్భుతమైన ఆఫర్లను అన్ని కేటగిరీస్ లోను అందిస్తున్నామని తెలియజేశారువనస్థలిపురంలో నేటి నుంచి ప్రారంభమైన CMR షాపింగ్ మాల్ స్థానిక ప్రజలకు సరికొత్త షాపింగ్ గమ్యస్థానంగా నిలవనుంది. వనస్థలిపురం, పరిసర ప్రాంతాల ప్రజలందరూ నూతన షోరూమ్ను సందర్శించి, విస్తృతమైన కలెక్షన్లను ఆస్వాదించాలని CM. R యాజమాన్యం ఆహ్వానించింది.

# సోలార్ విద్యుత్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకోవాలి

**మధిర, అక్టోబర్ 1, వుదయం, ప్రతినిధి:**

ప్రతి కుటుంబం సౌర విద్యుత్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి జరుగుట వలన విద్యుత్తును పొదుపు చేయడమే కాకుండా విద్యుత్ వినియోగ ఖర్చులను తగ్గించుకోవచ్చని విద్యుత్ శాఖ డివిజన్ డీఈ బండి శ్రీనివాసరావు సూచించారు. గురువారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ, రెడ్కో సంస్థ సంయుక్త మరియు సంబంధిత జాతీయ బ్యాంకు అధికారులతో కలిసి స్థానిక విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో సౌర విద్యుత్ ప్యానళ్ల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ మఫ్త్ బిజిలి యోజన పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే అర్హులైన వినియోగదారులకు రూ.78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు.

సోలార్ ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్‌ను విద్యుత్ సంస్థలు కొనుగోలు చేసే అవకాశం ఉండటంతో వినియోగదారులకు అదనపు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. మధిర విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడు రోజులపాటు అవగాహన, నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వినియోగదారులు ఆధార్ కార్డు,పాస్‌పోర్టు ఫోటో, విద్యుత్ బిల్లు,బ్యాంకు పాస్‌బుక్‌తో కార్యాలయానికి వచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు.మధిర విద్యుత్ శాఖ డిఈ బండి శ్రీనివాసరావు గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బందితోపాటు మధిర డివిజన్ స్థానికప్రజాప్రతినిధులు, రెడ్ కో సంస్థ మరియు బ్యాంకు అధికారులు విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.



## బండారు చంద్రరావు ఉద్యమ ప్రస్థానంలో సత్యవతి పాత్ర మరువలేనిది

- భర్త మరణాన్ని దిగమింగి ఉద్యమానికి కుమారులను అందించిన దిశాలి బండారు సత్యవతి
- బండారు సత్యవతిని పరామర్శించిన సీపీఎం సీనియర్ నాయకులు సోమయ్య, బత్తుల హైమావతి

**భద్రాచలం 1/10/26 వుదయం ప్రతినిధి:**



భద్రాచలం డివిజన్ ఉద్యమ నిర్మాతలలో ఒకరైన బండారు చంద్రరావు విప్లవ ప్రస్థానంలో ఆయన సతీమణి బండారు సత్యవతి పాత్ర మరువలేనిదని సీపీఎం సీనియర్ నాయకులు సోమయ్య అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న బండారు సత్యవతిని సీపీఎం సీనియర్ నాయకులు సోమయ్య, బత్తుల హైమావతి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మందలపు జ్యోతి పరామర్శించారు. ఈ సందర్భంగా బండారు సత్యవతితో నాటి ఉద్యమ జ్ఞాపకాలను సోమయ్య, హైమావతి గుర్తు చేసుకున్నారు. సోమయ్య మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా మార్క్సిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు నక్సలైట్ల చేతిలో హత్యకు గురైన ప్రాంతాల్లో భద్రాచలం నియోజకవర్గం ఒకటని అన్నారు. ఆనాడు ప్రభుత్వ నిర్బంధాలతో పాటు సీపీఎం నాయకులు, కార్యకర్తలపై నక్సలైట్ల దాడులు కూడా తీవ్రంగా ఉండేవని గుర్తు చేశారు. పలుమార్లు నక్సలైట్లు బండారు చంద్రరావును హత్య చేస్తామని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ బండారు సత్యవతి ఏనాడూ చంద్రరావును ఉద్యమాలకు దూరంగా ఉండాలని కోరలేదని, ఆయన స్వేచ్ఛగా ప్రజా ఉద్యమాలను నిర్మించుకునేందుకు సంపూర్ణ సహకారం అందించారని అన్నారు. బండారు సత్యవతి నిబద్ధత, ధైర్యం, త్యాగ స్ఫూర్తిని నేటితరం మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని హైమావతి కోరారు. ఈ సందర్భంగా నాయకులు బండారు సత్యవతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నూతన జిల్లా విద్యాశాఖ అధికారికి శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థి సంఘ నాయకులు

**సూర్యాపేట, అక్టోబర్ 01: వుదయం ప్రతినిధి**



నూతనంగా సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో SFI, BC విద్యార్థి సంఘం నాయకులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, నిద్ర సంపత్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో నెలకొన్న పలు విద్యారంగ సమస్యలు, విద్యార్థుల సమస్యలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, సంక్షేమ అంశాలపై చర్చించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న విద్యారంగ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వారు డీఈఓను కోరారు.

## గాంధీ జయంతి సందర్భంగా మాంసం విక్రయాలు బంద్

- ఉల్లంఘిస్తే ట్రేడ్ లైసెన్స్ రద్దు, జరిమానా:
- మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ రెడ్డి

**కల్లూరు, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి)**




మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీన కల్లూరు పురపాలక సంఘం పరిధిలో మాంసం, చికెన్ విక్రయాలను సంపూర్ణంగా నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ జి.సాయి కృష్ణరెడ్డి ఆదేశించారు. గాంధీజీ అహింసా సిద్ధాంతానికి గౌరవ సూచకంగా పట్టణ పరిధిలోని అన్ని మాంసం, చికెన్ దుకాణాలను బుధవారం పూర్తిగా మూసివేయాలని స్పష్టం చేశారు. ఆ రోజున జంతువుల వధ, జీవహింసకు పాల్పడటం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. మున్సిపల్ ఉత్తర్వులను బేఖాతరు చేసి ఎవరైనా దుకాణాలు తెరిచి విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి ట్రేడ్ లైసెన్స్‌ను తక్షణమే రద్దు చేయడంతో పాటు, జరిమానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. గాంధీ జయంతి నాడు అహింస, పరిశుభ్రత, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన కోరారు. పురపాలక సంఘం జారీ చేసిన ఈ ఆదేశాలకు పట్టణంలోని వ్యాపారులు, ప్రజలు పూర్తిగా సహకరించి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తోడ్పడాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## శ్రమదానం చేసిన సీఆర్పీఎఫ్ సిబ్బంది



**చర్ల , అక్టోబర్ 1: (వుదయం ప్రతినిధి)**

స్వచ్ఛతా కార్యక్రమంలో భాగంగా సీఆర్పీఎఫ్ 81వ బెటాలియన్ ఆధ్వర్యంలో గురువారం ఆర్. కొత్తగూడెం స్థానిక మార్కెట్ ప్రాంతంలో స్వచ్ఛంద శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్‌తో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొని మార్కెట్ పరిసరాలను శుభ్రం చేశారు.

ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించడం, సామూహిక భాగస్వామ్యంతో సామాజిక బాధ్యతను పెంపొందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ ముఖేష్‌కుమార్ సింగ్, సెకండ్-ఇన్-కమాండ్ సంతోష్ చౌహాన్, హిమాన్షు కుమార్, డీసీ రాజేష్ డోగ్రా, డాక్టర్ మహమ్మద్ ఫైజ్, ఆర్. కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, రూంజా రాజా, వార్డు సభ్యుడు చింతకాయల రవీందర్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దామన్న మొదటి వర్ధంతి సందర్భంగా అర్వపల్లిలో ఘన నివాళులు

**ఘనంగా నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్**

**సూర్యాపేట, అక్టోబర్ 01: వుదయం ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి వై జంక్షన్ లోని టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి (దామన్న) విగ్రహం వద్ద ఆయన మొదటి వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కక్కిరేణి శ్రీనివాస్ భావోద్వేగానికి గురయ్యారు. ఆయన మాట్లాడుతూ... "ఒకటా... రెండా దామన్నా... మీతో నాకు ఉన్న అనుబంధం మాటల్లో చెప్పలేనిది. గల్లీ నుంచి ఢిల్లీ దాకా మీతో కలిసి సాగిన ప్రతి అడుగు, మీతో పంచుకున్న ప్రతి జ్ఞాపకం ఈ రోజు మా కళ్ల ముందు కదలాడుతూనే ఉన్నాయి.

మీరు మాతో లేకపోయినా, మీ మాటలు... మీ ఆప్యాయత... మీ చిరునవ్వు... మా హృదయాల్లో ఎప్పటికీ చెరిగిపోని జ్ఞాపకాలే. కాలం గడిచినా మీ జ్ఞాపకం చెరిగిపోదు... మీరు దూరమైనా మా మనసులకు మీరు ఎప్పటికీ దూరం కారు. మీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... దామన్నా... మీకు కన్నీటి నివాళి" అంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఇస్రార్ అహ్మద్, పగిళ్ల మల్లారెడ్డి, షాదం దామోదర్ రెడ్డి, సాజిద్, బద్దం మధుకర్ రెడ్డి, పిన్నెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత పరికరాలు

- చండూరులో అలిమ్కో గుర్తింపు శిబిరం
- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభం
- రెండు నెలల్లో పరికరాల అందజేత.. కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు

**చండూరు, అక్టోబర్ 01 (వుదయం):**



దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, అందులో భాగంగానే ఉచిత సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 'అలిమ్కో' (ALIMCO – హైదరాబాద్) సంయుక్త సౌజన్యంతో గురువారం చండూరులోని కస్తాల రోడ్డులో గల భారతి చంద్ర గార్డెన్‌లో ఈ ప్రత్యేక గుర్తింపు శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చండూరు డివిజన్ పరిధిలోని చండూరు, మర్రిగూడ, ఘట్టుప్పల్ మండలాలకు చెందిన అర్హులైన దివ్యాంగులను గుర్తించి, వారికి అవసరమైన సాధనాలను కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించేందుకు ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ శిబిరం ద్వారా సేకరించిన దరఖాస్తులను పరిశీలించి, రెండు నెలల వ్యవధిలో దివ్యాంగులకు అవసరమైన పరికరాలను పంపిణీ చేస్తామని వెల్లడించారు. చండూరులో ఈ క్యాంప్ ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కు మున్సిపాలిటీ తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**వివిధ రకాల ఉపకరణాల కోసం దరఖాస్తులు:**

శిబిరంలో వైద్య నిపుణులు దివ్యాంగులను పరీక్షించి, వారి వైకల్య శాతానికి అనుగుణంగా బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు, శ్రవణ యంత్రాలు, చంక కర్రలు, బ్రెయిలీ కిట్లు, స్మార్ట్ కేన్‌లు తదితర పరికరాల కోసం దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో చండూరు కో-ఆప్షన్ సభ్యులు ఎస్.కె. ఖలీల్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ వార్డుల ప్రజలు, చండూరు, మర్రిగూడ, ఘట్టుప్పల్ మండలాల నుంచి వచ్చిన దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాహుల్ మెప్పు కోసమే రాముడిపై ప్రేలాపనలు

**రేవంత్ వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి చురకలు**

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి):**



ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 ఉప హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రజల దృష్టి మళ్లించేందుకే దేవుళ్ల మధ్య చిచ్చుపెడుతూ చౌకబారు రాజకీయాలకు ఒడిగడుతున్నారని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాముడు, శివుడిని వేరుచేస్తూ సనాతన ధర్మాన్ని కించపరిచేలా సీఎం చేసిన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను యావత్ సమాజం ఛీత్కరించుకుంటోందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ హిందూ సమాజాన్ని అవహేళన చేసి ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, ఇప్పుడు అధిష్ఠానం మెప్పు కోసం రేవంత్‌రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తూ భంగపడక తప్పదని హెచ్చరించారు.

ఓడిన ప్రతిసారీ ఈవీఎంలపై నెపం నెట్టడం కాంగ్రెస్‌కు అలవాటైందని విమర్శించిన కిషన్‌రెడ్డి, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ చోరీ' జరిగిందని ఎలా ఆరోపిస్తారని నిలదీశారు. బోగస్ ఓట్ల ఏరివేత కోసమే అధికారులు సమగ్ర ప్రక్రియ చేపడుతుంటే కాంగ్రెస్ ఎందుకు ఉలిక్కిపడుతోందని ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల ఎంపీ స్థానాలను 129 నుంచి 195కు పెంచేందుకు కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల పునర్విభజనను దురుద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని ఆరోపించారు. స్థానిక సింగరేణి బొగ్గు వినియోగానికి అనుగుణంగా యాదాద్రి పవర్ ప్లాంట్ బాయిలర్లను ఎందుకు నిర్మించలేదో గత బీఆర్ఎస్ పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ.. బీజేపీ ఎట్టిపరిస్థితుల్లోనూ బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోబోదని, కేటీఆర్ పగటికలలు మానుకోవాలని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ఖైరతాబాద్ ఉపఎన్నిక వస్తే బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాగా, అక్టోబర్ 3, 4 తేదీల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని, అక్టోబర్ 2 నుంచి 31 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహించే 'స్వచ్ఛతా సంకల్ప్'లో ప్రజలంతా భాగస్వాములు కావాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## ఉపాధి పనులను పారదర్శకంగా నిర్వహించాలి

**అడిషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సురేష్**

**చిలుకూరు అక్టోబర్ 01:( వుదయం )**



మండలంలో ఉపాధి హామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలని అడిషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సురేష్ ఆదేశించారు. మండలంలో 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మస్టర్లను సక్రమంగా నమోదు చేసి కూలీలకు వేతనాలు సకాలంలో అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, ఏపీవో నిర్మల,అధికారులు పాల్గొన్నారు.

## మండలంలోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛ హిసేవ కార్యక్రమం



**స్వచ్ఛతే లక్ష్యంగా గ్రామాల్లో శ్రమదానం**

**అనంతగిరి అక్టోబర్ 1 వుదయం**

స్వచ్ఛ హిసేవ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో అధికారులు, సిబ్బంది, గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తూ రహదారులు, వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను బాధ్యతగా భావించి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ గ్రామాల సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ జయంతి నాడు మాంసం విక్రయాలు బంద్

- ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు
- మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి హెచ్చరిక

**సూర్యాపేట, అక్టోబర్ 01: వుదయం ప్రతినిధి**

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో మాంసం, చికెన్ విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ హనుమంత్ రెడ్డి ఆదేశించారు. గాంధీజీ అహింసా సిద్ధాంతానికి గౌరవసూచకంగా ఆ రోజు పట్టణంలోని అన్ని మాంసం దుకాణాలు మూసివేయాలని, జంతువధ, జీవహింసకు పాల్పడటం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. ఆదేశాలను బేఖాతరు చేసి దుకాణాలు తెరిచి విక్రయిస్తే ట్రేడ్ లైసెన్స్ రద్దుతో పాటు జరిమానా, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గాంధీ జయంతి రోజున అహింస, పరిశుభ్రత, సామాజిక బాధ్యత పాటించాలని,వ్యాపారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లెనిన్ ఎన్నిక

**చండూరు, అక్టోబర్ 01 (వుదయం):**



ఏ ఐ ఎస్ ఎ ఫ్ తెలంగాణ రాష్ట్ర ఉ పాధ్యక్షుడిగా నల్లగొండ జిల్లా చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన వి.లెనిన్ (ఓయూ) ఎన్నికయ్యారు. హనుమకొండలో సెప్టెంబరు 28 నుంచి 30 వరకు నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలు, రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాల్లో ఆయనను ఈ పదవికి ఎన్నుకున్నారు.చండూరు డాన్ బోస్కో కళాశాలలో చదివే రోజుల్లోనే ఏఐఎస్ఎఫ్ లో చేరిన లెనిన్, ఆ తర్వాత మండల అధ్యక్షుడు, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా సేవలందించారు. ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో న్యాయవిద్య అభ్యసిస్తూ ఓయూ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. విద్యా సమస్యలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, వర్సిటీ ఖాళీల భర్తీ, హాస్టల్ సమస్యలపై నిర్వహించిన పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారు.



## ఘనంగా గంధం ఉత్సవాలకు శ్రీకారం

**మదీనా మసీదులో గంధం ఎత్తిన మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి**

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 1**

నల్లగొండ పట్టణంలోని మదీనా మసీదులో గంధం ఎత్తడంతో ఉర్సు ఉత్సవాలకు గురువారం ఘనంగా శ్రీకారం చుట్టారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డితో కలిసి గంధం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ప్రతీ ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉర్సు ఉత్సవాలకు అడ్డంకులు సృష్టించేందుకు కొందరు ప్రయత్నించారని గుమ్మల మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. అధికారుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఉర్సు ఉత్సవాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇనందారులు, ముతవల్లీలు, ఉర్సు కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్లు ఇబ్రహీం, సమాద్, మాజీ కౌన్సిలర్ ఫసాద్ అలీ, బాబా మామిడి కార్తీక్, లింగస్వామి, వజ్జ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష పదవికి పద్మనాభుని శ్రీనివాస్ బరిలో

**వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడి**

**భద్రాచలం, అక్టోబర్ 1 వుదయం ప్రతినిధి:**




భద్రాచలం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష పదవికి పద్మనాభుని శ్రీనివాస్ (సిటీ సెలెక్షన్స్ వాసు) బరిలో నిలవనున్నట్లు సమాచారం. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల నేపథ్యంలో అధ్యక్ష పదవికి పోటీ చేసే అభ్యర్థులపై వ్యాపార వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో పద్మనాభుని శ్రీనివాస్ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు ముందుకు రావడంతో భద్రాచలం పట్టణంలోని వ్యాపార వర్గాల్లో చర్చకు దారితీసింది. భద్రాచలం పట్టణం వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో స్థానిక వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఛాంబర్ ఆఫ్ కామర్స్ ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. వ్యాపారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ నియంత్రణ, మార్కెట్ ప్రాంతాల అభివృద్ధి, వ్యాపార సంస్థలకు సంబంధించిన సమస్యలు, వివిధ శాఖలతో సమన్వయం వంటి అంశాలపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పలువురు వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో పద్మనాభుని శ్రీనివాస్ అధ్యక్ష పదవికి పోటీ చేయనున్నట్లు ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. వ్యాపారులందరినీ కలుపుకొని వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే విధంగా ఛాంబర్ కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఆయన బరిలోకి దిగుతున్నట్లు ఆయన అనుచరులు తెలిపారు. పట్టణంలోని చిన్న, మధ్య తరహా వ్యాపారుల సమస్యలను కూడా ఛాంబర్ దృష్టికి తీసుకెళ్లి వారికి అవసరమైన సహకారం అందించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. భద్రాచలం వ్యాపార రంగం అభివృద్ధి చెందితే పట్టణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, అందుకు వ్యాపారులు, అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు. రాబోయే ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసే అభ్యర్థుల విషయంలో మరింత స్పష్టత రావాల్సి ఉండగా, పద్మనాభుని శ్రీనివాస్ బరిలోకి రావడంతో ఎన్నికలపై వ్యాపార వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అధికారిక షెడ్యూల్, నామినేషన్లు, ఇతర వివరాలు వెలువడిన తర్వాత పోటీపై పూర్తి స్థాయి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అప్పటివరకు వ్యాపార వర్గాల్లో అభ్యర్థిత్వాలపై చర్చలు కొనసాగుతున్నాయి.

## సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి



**ఎస్పీ శరత్‌చంద్ర పవార్**

**నల్లగొండ జిల్లా వుదయం ప్రతినిధి , అక్టోబర్ 1**

నల్గొండ పట్టణ కేంద్రంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సూచించారు. నల్లగొండ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు, యువతతో ఫ్లాష్‌వాక్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం, ఆన్‌లైన్ లావాదేవీల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల్లో ప్రజలను మోసగించి బ్యాంకు ఖాతాలు, వ్యక్తిగత వివరాలు, నగదును కాజేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో సైబర్ మోసాల కారణంగా ఏటా సుమారు రూ.1,800 కోట్ల మేర నష్టం జరుగుతోందన్నారు. డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరింపులు, క్యూఆర్ కోడ్, యూపీఐ మోసాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, ఓటీపీ, పిన్ దొంగతనాలు, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడి పథకాలు, అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైళ్ల ద్వారా జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోలీసు, ప్రభుత్వ, బ్యాంకు అధికారులమని చెప్పి ఫోన్ చేసి వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ వివరాలు అడిగితే నమ్మవద్దన్నారు. ఓటీపీ, ఏటీఎం పిన్, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని చెప్పారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయడం, అనుమానాస్పద ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేయడం, తెలియని క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయకూడదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పెట్టుబడులు, ఉద్యోగాలు, బహుమతులు, రుణాల ప్రకటనలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే స్పందించాలని సూచించారు.

ఆగండి ఆలోచించండి నిర్ధారించుకోండి అనే విధానాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. సైబర్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే అంత త్వరగా నగదును నిలిపివేసే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత సైబర్ భద్రతపై అవగాహన పెంచుకుని కుటుంబసభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. సైబర్ నేరాల నియంత్రణలో పోలీసులతోపాటు ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్‌బీ సీఐ నాగరాజు, రెండో పట్టణ సీఐ ఆదిరెడ్డి, ఎస్ఐ సైదాబాబు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి క్లబ్ ఆవిర్భావ దినోత్సవం

**పూర్వ అధ్యక్షులు, జిల్లా స్థాయి బాధ్యులకు ఘన సత్కారం**

**భద్రాచలం, 1/10/26 వుదయం ప్రతినిధి:**

సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తూ, సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భద్రాచలం పట్టణంలో ఘనంగా, వైభవంగా నిర్వహించారు. వాసవి క్లబ్ స్థాపన లక్ష్యాలు, సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ అభివృద్ధికి గతంలో విశేషంగా కృషి చేసిన నాయకులు, పూర్వ అధ్యక్షులు, ప్రస్తుత జిల్లా స్థాయి బాధ్యులను ఘనంగా సత్కరించారు. భద్రాచలం వాసవి క్లబ్ అధ్యక్షులు Vn KCGF వనమా కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి Vn KCGF పెనుగొండ సంతోష్ కుమార్, కోశాధికారి Vn KCGF నాళ్ళ సాయి చందుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆవిర్భావం నుంచి సమాజ హితమే ప్రధాన ధ్యేయంగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, పేదల సంక్షేమం, సామాజిక సేవ, అవసరమైన వారికి సహాయం వంటి వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సంస్థ తన ప్రత్యేకతను చాటుకుంటోందన్నారు. వాసవి క్లబ్ నేడు బలమైన సేవా సంస్థగా ఎదగడానికి గతంలో అధ్యక్షులుగా, వివిధ బాధ్యతల్లో పనిచేసిన నాయకుల కృషి, అంకితభావం, మార్గదర్శకత్వం ఎంతో కీలకమని తెలిపారు. అనంతరం క్లబ్ అభివృద్ధికి నిరంతరం సేవలందించిన పూర్వ అధ్యక్షులు, ప్రస్తుత జిల్లా స్థాయి బాధ్యులను శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ అధ్యక్షులు పద్మనాభుని శ్రీనివాస్, ప్రస్తుత డిస్ట్రిక్ట్ గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్, క్యాబినెట్ సెక్రటరీ–అడ్మినిస్ట్రేషన్ చింతల వినోద్ కుమార్, రీజియన్ చైర్మన్ బండారు కృష్ణయ్య, క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ Vn KCGF చారుగుండ్ల రామకృష్ణ, పూర్వ అధ్యక్షులు చారుగుళ్ల వెంకట నాగభూషణం, వైస్ ప్రెసిడెంట్ రేపాకా సాయి అఖిల్‌లను ఘనంగా సత్కరించారు.

# ఓటర్లను కార్యాలయాలకు పిలిచి నోటీసులు, పత్రాల స్వీకరణ చేయరాదు

- తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- ఎస్ఐఆర్-2026, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ



**పెద్దపల్లి, అక్టోబర్-01 (వుదయం ప్రతినిధి)**

ఎస్ఐఆర్-2026 ప్రక్రియను భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను నోటీసులు అందుకోవడానికి లేదా అవసరమైన పత్రాలను సమర్పించడానికి కార్యాలయాలకు పిలవరాదని స్పష్టం చేశారు. బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఇకపై సాధారణంగా ఓటర్లను విచారణ (హియరింగ్) కోసం కార్యాలయాలకు పిలవరాదని సీఈఓ తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో విచారణ నిర్వహించాల్సి వస్తే ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త ఓటరు నమోదు కోసం ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండాలని సీఈఓ స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ నిర్వహించని రాష్ట్రాల్లో డిక్లరేషన్ అవసరం లేకపోయినప్పటికీ, తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు సందర్భంగా డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం-6, ఫారం-7కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ఫారం-6, పెండింగ్ నోటీసులు, ఫారం-7, ఫారం-8కు సంబంధించిన వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని సీఈఓ ఆదేశించారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దశను పారదర్శకంగా పూర్తి చేయాలని సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో బి. గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, అధికారులు పాల్గొన్నారు.

# ఇంటిపై సోలార్.. విద్యుత్ బిల్లుకు చెక్!

**మంథని, అక్టోబర్ 1: వుదయం ప్రతినిధి**



మంథని సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన సేవా సేతు క్యాంపులో ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారాహి ఎనర్జీస్ సోలార్ ప్రతినిధులు పాల్గొని పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గృహాలపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, దరఖాస్తు ప్రక్రియ, రుణ సౌకర్యాలపై వివరాలను తెలియజేశారు. సౌర విద్యుత్ వినియోగంతో దీర్ఘకాలంలో ఆర్థిక ప్రయోజనాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. పథకానికి సంబంధించిన సందేహాలను ప్రజలు నివృత్తి చేశారు. ప్రతి కుటుంబం సౌర విద్యుత్‌ను వినియోగించుకుని విద్యుత్ పొదుపులో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో వారాహి ఎనర్జీ సేల్స్ మేనేజర్లు బడికెల సతీష్, కొండ వెంకటేష్, అట్టెం రవి, బిరుదు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలు అదృశ్యం.. ఆచూకీ కోసం పోలీసుల గాలింపు

**ముత్తారం అక్టోబర్ 01(వుదయం ప్రతినిధి)**



ముత్తారం మండల కేంద్రానికి చెందిన సుమారు 70 ఏళ్ల వృద్ధురాలు ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు వారు ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై రవి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 30న ఉదయం సుమారు 9:30 గంటల సమయంలో వృద్ధురాలు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లు,పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు.దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ముత్తారం పోలీసులు మహిళ అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వృద్ధురాలు సుమారు 5 అడుగుల 3 అంగుళాల ఎత్తు,తెలుపు వర్ణం కలిగి ఉందని,ఇంటి నుంచి వెళ్లిన సమయంలో నీలం రంగు చీర ధరించి ఉన్నట్లు తెలిపారు.ఈ వివరాలకు సరిపడే వృద్ధురాలు ఎక్కడైనా కనిపించినా, ఆమె ఆచూకీ తెలిసినా వెంటనే ముత్తారం పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరారు.

# భద్రాచలంలో ఘనంగా వాసవి క్లబ్ ఆవిర్భావ దినోత్సవం

**పూర్వ అధ్యక్షులు, జిల్లా స్థాయి బాధ్యులకు ఘన సత్కారం**

**భద్రాచలం, 1/10/26 వుదయం ప్రతినిధి:**



సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తూ, సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భద్రాచలం పట్టణంలో ఘనంగా, వైభవంగా నిర్వహించారు. వాసవి క్లబ్ స్థాపన లక్ష్యాలు, సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ అభివృద్ధికి గతంలో విశేషంగా కృషి చేసిన నాయకులు, పూర్వ అధ్యక్షులు, ప్రస్తుత జిల్లా స్థాయి బాధ్యులను ఘనంగా సత్కరించారు. భద్రాచలం వాసవి క్లబ్ అధ్యక్షులు Vn KCGF వనమా కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి Vn KCGF పెనుగొండ సంతోష్ కుమార్, కోశాధికారి Vn KCGF నాళ్ళ సాయి చందుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆవిర్భావం నుంచి సమాజ హితమే ప్రధాన ధ్యేయంగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, పేదల సంక్షేమం, సామాజిక సేవ, అవసరమైన వారికి సహాయం వంటి వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సంస్థ తన ప్రత్యేకతను చాటుకుంటోందన్నారు. వాసవి క్లబ్ నేడు బలమైన సేవా సంస్థగా ఎదగడానికి గతంలో అధ్యక్షులుగా, వివిధ బాధ్యతల్లో పనిచేసిన నాయకుల కృషి, అంకితభావం, మార్గదర్శకత్వం ఎంతో కీలకమని తెలిపారు. పూర్వ నాయకులు ఏర్పాటు చేసిన బలమైన పునాదులపై ప్రస్తుత పాలకవర్గం మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించడంతో పాటు సమాజంలోని అవసరమైన వర్గాలకు మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు భవిష్యత్తులో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం క్లబ్ అభివృద్ధికి నిరంతరం సేవలందించిన పూర్వ అధ్యక్షులు, ప్రస్తుత జిల్లా స్థాయి బాధ్యులను శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ అధ్యక్షులు పద్మనాభుని శ్రీనివాస్, ప్రస్తుత డిస్ట్రిక్ట్ గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్, క్యాబినెట్ సెక్రటరీ–అడ్మినిస్ట్రేషన్ చింతల వినోద్ కుమార్, రీజియన్ చైర్మన్ బండారు కృష్ణయ్య, క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ Vn KCGF చారుగుండ్ల రామకృష్ణ, పూర్వ అధ్యక్షులు చారుగుళ్ల వెంకట నాగభూషణం, వైస్ ప్రెసిడెంట్ రేపాకా సాయి అఖిల్‌లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆవిర్భావ దినోత్సవం కేవలం వేడుకగా కాకుండా గత సేవలను గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తులో మరింత సేవా స్ఫూర్తితో ముందుకు సాగేందుకు ప్రేరణనిచ్చే కార్యక్రమంగా నిలిచిందన్నారు. సంస్థ కోసం గతంలో పనిచేసిన ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి గౌరవించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో సేవా భావాన్ని మరింత విస్తరించేందుకు వాసవి క్లబ్ సభ్యులందరూ ఐక్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో భద్రాచలం ప్రాంతంలో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలను చేపట్టి అవసరమైన వారికి అండగా నిలవాలని నిర్ణయించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సభ్యుల మధ్య ఆత్మీయ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు, జిల్లా స్థాయి బాధ్యులు, పూర్వ నాయకులు, ప్రముఖులు, సేవాభిమానులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విజయ డెయిరీ కార్యకలాపాలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

**జిల్లాలో విజయ డెయిరీని ప్రమోట్ చేయాలి**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**మహబూబాబాద్ జిల్లా వుదయం ప్రతినిధి, అక్టోబర్ 1, 2026**



గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇంచార్జీ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, విజయ డైరీ ఉప సంచాలకులు జి. ధన్ రాజ్ , జిల్లా సహకార శాఖ అధికారి, రైతులు, సర్పంచ్ లు, డైరీ రైతులు, బ్యాంకర్స్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విజయ డైరీ ని ప్రమోట్ చేయడం కోసం జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత వారితో ఒక కమిటీని వేసి గ్రామసభ నిర్వహించి జిల్లాలోని పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు (యాక్షన్ ప్లాన్ ) సిద్ధం చేసి వెంటనే ఇవ్వాలని, ఎక్కువ పాల దిగుబడి ఉన్నచోట విజయ డైరీ కలెక్షన్ పాయింట్స్ ను ఏర్పాటు చేసి వాహనాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు, సహకార సంఘాల ద్వారా కొత్తగా సొసైటీలను ఏర్పాటు చేయాలని సూచించారు, విజయ డైరీ ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి ఎలాంటి మోసాలు ఉండవని రైతులకు సౌకర్యాలు ఉంటాయని, ప్రభుత్వ సబ్సిడీలు, బ్యాంకు రుణాలు పరిశ్రమల ద్వారా సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, పశు సంపదకు ఇన్సూరెన్స్ కూడా అవకాశం ఉంటుందని, పీఎంవిబి, విబిజి రాంజీ పథకం ద్వారా పాడి పరిశ్రమల అభివృద్ధి కోసం వచ్చే బ్యాంకు రుణాలను అందించాలని తెలిపారు. పాడి రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని గిట్టుబాటు ధరతో పాటు తదితర సౌకర్యాలను అందించడం జరుగుతుందన్నారు,పాడి రైతులకు నాణ్యమైన పశుదానా తక్కువ ధరకు అందించడం జరుగుతుందని, సబ్సిడీపై క్యాల్షియం మినరల్ మెచ్యూర్, నటల నివారణ మందులు, గడ్డి విత్తనాలు అందించడం, విజయ పాడి రైతులకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకుల ద్వారా పాడి పశువుల కొనుగోళ్లకు అవసరమైన రుణ సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో శ్రీమన్నారాయణ రెడ్డి, పాడి పరిశ్రమ యువ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గురువుల కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు

**సమయపాలన పాటించి పాఠశాలలు వేళకు తెరవాలి.. తల్లిదండ్రుల డిమాండ్**

**హసన్ పర్తి అక్టోబర్1 (వుదయం ప్రతినిధి):**



హన్మకొండ జిల్లా, హసన్ పర్తి మండలం , సీతానాగారం గ్రామంలోని అంగన్వాడీ, ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థులు చదువులు చెప్పే గురువుల కోసం ఎదురు చూస్తున్న సంఘటన చోటు చేసుకుంది. సీతానాగారం గ్రామంలోని అంగన్వాడి, ప్రైమరీ స్కూల్ ల గురువులు సమయానికి పాఠశాలకు రాక విద్యార్థులు పాఠశాల బయట గురువుల కోసం ప్రతి రోజు ఎదురుచూస్తున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటిలాగే గురువారం కూడా ఉదయం 9.30 గంటల వరకు పాఠశాల తలుపులు తెరవక పోవడంతో పాఠశాలకు వచ్చిన చిన్నారులు బయట వేచి ఉండాల్సి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉదయాన్నే పాఠశాలకు చేరుకున్నప్పటికీ సిబ్బంది సమయానికి హాజరు కాకపోవడంతో పిల్లలు పాఠశాల వెలుపలే నిరీక్షించాల్సి వచ్చిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారుల భద్రత, విద్యాభ్యాసాన్ని దృష్టిలో ఉంచుకుని అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను ప్రతిbరోజూ నిర్ణీత సమయానికి తెరిచి, విధులకు సిబ్బంది సకాలంలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# డా. రామారావుకు ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ

**పర్వతగిరి , అక్టోబర్ 01 ( వుదయం ప్రతినిధి ):**



పర్వతగిరిమండలం లో చౌటపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగాల వెంకటేశ్వర్లు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత డా. శాంతి కృష్ణ ఆచార్యల తండ్రి డా. వంగాల రామారావు అనారోగ్యంతో హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు గురువారం సాయంత్రం ఆసుపత్రికి వెళ్లి డా. రామారావును, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు, డా. రామారావుకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కల్లెడ పీఏసీఎస్ చైర్మన్ పిన్నింటి అనిల్‌రావు, పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సావిత్రి, చౌటపల్లి పీఏసీఎస్ చైర్మన్ కుమారస్వామి, పెద్దతండ సర్పంచ్ వీరన్న, నాయకులు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాపకాల్లో 'కలం యోధుడు' టీకే రమేష్

**కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు, పాత్రికేయ మిత్రులు**

**పెద్దపల్లి, (సుల్తానాబాద్) అక్టోబర్ 01(వుదయం ప్రతినధి)**




సుల్తానాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు టీకే రమేష్ అకాల మరణం జర్నలిజం రంగానికి, సుల్తానాబాద్ ప్రజలకు తీరని లోటని పలువురు ప్రముఖులు, పాత్రికేయ మిత్రులు పేర్కొన్నారు. రమేష్ 9వ రోజు కార్యక్రమాన్ని గురువారం సుల్తానాబాద్‌లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏసీపీ, డీఎస్పీ గట్ల మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి దీప ప్రజ్వలనతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్‌తో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కుటుంబ సభ్యులు, సన్నిహితులు, తోటి జర్నలిస్టులు కన్నీటి పర్యంతమయ్యారు. "రమేష్ భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ఆయన మచ్చలేని జ్ఞాపకాలు, చూపించిన ప్రేమానురాగాలు ఎప్పటికీ మాతోనే ఉంటాయి" అంటూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. జర్నలిజం రంగంలో టీకే రమేష్ అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రజల గొంతుకగా నిలవడంలో ఆయన చూపిన చొరవను గుర్తుచేశారు. వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసిన రమేష్ అకాల మరణం జర్నలిజం రంగానికి, సన్నిహితులకు తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, జర్నలిస్టు మిత్రులు, బంధువులు రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మనిషి దూరమైనా.. మంచి మనసుతో చేసిన సేవలు, మిగిల్చిన జ్ఞాపకాలు మాత్రం ఎప్పటికీ నిలిచిపోతాయని పలువురు పేర్కొన్నారు.

# విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ!

- మర్రిపల్లి కేజీబీవీలో ప్రత్యేక వైద్య శిబిరం
- వంటగది, పరిసరాల పరిశుభ్రతపై డీఎంహెచ్‌వో తనిఖీ

**వేములవాడ రూరల్ అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి) :**



విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేములవాడ మండలం మర్రిపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె సందర్శించారు. విద్యార్థినులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. అవసరమైన వైద్య పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం హాస్టల్ వంటగదిని తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నిల్వ, వంటకాల తయారీ, వంటగది పరిశుభ్రతను పరిశీలించారు. వంట సిబ్బందికి చేతుల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థినులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. హాస్టల్ పరిసరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు దోమల నివారణకు క్రిమిసంహారక మందులను పిచికారీ చేయించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో హన్మాజీపేట వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ, సీహెచ్ఓ మోహన్, ఎంపీహెచ్ఈఓ రామనాథం, విద్యాలయ ప్రిన్సిపాల్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతాలు, బాలామృతం యూనిఫాంల పంపిణీ

**స్థానిక సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి**

**కోరుట్ల అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలోని అంగన్వాడి 2 కేంద్రంలో గురువారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులకు కోడిగుడ్లు బాలామృతం పంపిణీ చేశారు అలాగే అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు స్కూల్ యూనిఫాం లను అందజేశారు తల్లి శిశు ఆరోగ్యం పిల్లల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంజిత్ రెడ్డి సూపర్వైజర్ తేజస్విని ఉపసర్పంచ్ గణేష్ పంచాయతీ కార్యదర్శి సల్మా సుల్తాన్ అంగన్వాడి టీచర్లు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు ఆరోగ్య భరోసా




**జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు**

**కరీంనగర్ అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి):**

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కరీంనగర్ లోని ప్రభుత్వ వృద్ధుల మరియు దివ్యాంగుల వసతి గృహంలో వయోవృద్ధులకు వైద్య పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ శ్రీ యస్. శివకుమార్ అనుమతితో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీ యశ్వంత్ సింగ్ పాల్గొని వయోవృద్ధుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది వయోవృద్ధులకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలను గుర్తించారు. అవసరమైన వారికి మందులు, వైద్య సలహాలు, సూచనలు అందించారు. వయోవృద్ధులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని శ్రీ యశ్వంత్ సింగ్ సూచించారు. వయోవృద్ధుల హక్కులు, సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న న్యాయ సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వారి హక్కులపై అవగాహన కల్పించేందుకు సంస్థ తరపున వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వయోవృద్ధులు తమ జీవిత అనుభవంతో కుటుంబానికి, సమాజానికి అందించిన సేవలు ఎంతో విలువైనవని, వారిని గౌరవించడం, ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీ యశ్వంత్ సింగ్ అన్నారు. వయోవృద్ధులు గౌరవం, భద్రత, ఆత్మగౌరవంతో జీవించేలా కుటుంబ సభ్యులు, సమాజం సహకరించాలని సూచించారు. వయోవృద్ధుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల సమాజంలో మరింత అవగాహన కల్పించడంతో పాటు, వారికి అవసరమైన న్యాయ, సామాజిక సహాయాన్ని అందించేందుకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డా. రాజ గోపాల్ రావు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాది ఏ. కిరణ్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎలుగు తణ్మయి, శ్రీపతి భావన, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. విప్లవశ్రీ మెడికల్ ఆఫీసర్ డా. ఇమ్రాన్ ఖాన్, వసతి గృహ వార్డెన్ యం. రాధిక, నర్సింగ్ ఆఫీసర్ తోట సృజన, వైద్యులు హారిక, మొహమ్మద్ ఆరిఫ్, టీ. సాయిదీప్ లు వృద్ధులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పీఆర్సీ ప్రకటించి, పాత పెన్షన్ అమలు చేయాలి తపస్

**ధర్మపురి అక్టోబర్01(వు దయం ప్రతినిధి):**

ప్రభుత్వం తక్షణమే పీఆర్సీ ప్రక టించి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. గురువారం ధర్మపురి మండలంలోని నేరెళ్ల, తిమ్మాపూర్, రాయపట్నం గ్రామాల్లో తపస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బాధ్యులు బండి మహేష్, కాశెట్టి రమేష్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న కరవు భత్యాలను వెంటనే చెల్లించాలి.జీవో 317 బాధితులకు జీవో 190 ద్వారా న్యాయం చేయాలి. సీపీఎస్‌ను రద్దు చేసి, మూడు నెలల్లో పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తేవాలి.జీవో 25 సవ రించి ప్రతి ప్రాథమిక పాఠశాల లో ఐదుగురు ఉపాధ్యాయుల ను నియమించాలి.కేజీబీవీ, మోడల్ స్కూల్, కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి.ఈ కార్యక్ర మంలో తపస్ మండల అధ్యక్షు డు బోరపురెడ్డి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మారంపెల్లి రాజేష్, నాయకులు కనపర్తి సంతోష్, కాశెట్టి శ్రీనివాస్, శీలం రాజేష్, చల్ల కృష్ణ పాల్గొన్నారు.

# వయోవృద్ధుల దినోత్సవం గుర్తుంది.. పింఛన్లు గుర్తులేవా?

- ప్రభుత్వం అర్హులైన వృద్ధులకు ఆసరా పింఛన్లు మంజూరు చేయాలి
- పోతుపెద్ది కిషన్‌రెడ్డి

**ముత్తారం అక్టోబర్ 01(వుందయం ప్రతినిధి):**



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ ముత్తారం మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి విమర్శించారు.గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. వయోవృద్ధుల దినోత్సవం గుర్తున్న అధికారులకు,అర్హులైన వృద్ధులకు పింఛన్లు మంజూరు చేయాల్సిన విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో వృద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు పింఛన్లు అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం,ప్రస్తుతం అర్హులైన వృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.వితంతువులు, వికలాంగులకు పింఛన్ల మంజూరుపై ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం, వృద్ధులను ఎందుకు విస్మరిస్తోందని ప్రశ్నించారు.అర్హులైన అయ్యా–అవ్వలకు ఆసరా పింఛన్లు అందిస్తామని ఎన్నికల హామీల్లో పేర్కొన్నప్పటికీ,ప్రస్తుతం ఆ అంశంపై ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. వితంతువులు, వికలాంగులతో పాటు అర్హులైన వృద్ధులందరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఎమ్మెల్యే సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ నూతన మేనేజర్ సుష్మా

**జగిత్యాల అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి)**

జగిత్యాల మున్సిపల్ మేనేజర్ గా నూతనంగా నియామకమైన సుష్మా గురువారం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్య ప్రణవ్ నాయకులు సమిండ్ల శ్రీనివాస్ కౌన్సిలర్ కూతురు శేఖర్ సీనియర్ నాయకులు బండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి మహిళ మృతి

**కోరుట్ల అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామానికి చెందిన గుండె గంగు (75) బావిలో పడి మృతి చెందిన ఘటన కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది గత కొంతకాలంగా అనారోగ్యంతో పాటు మానసిక సమస్యలతో బాధపడుతున్న ఆమె అక్టోబర్ 1న ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు కుటుంబ సభ్యులు వెతుకుతుండగా వ్యవసాయ బావిలో ఆమె మృతదేహం కనిపించింది కుమారుడు గుండె శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు కుటుంబ సభ్యులకు ఎవరిపైనా అనుమానం లేదని పోలీసులు తెలిపారు.

వుదయం



## లక్ష్యంతో ముందుకు సాగాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 1:**




విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన కోసం కష్టపడి చదవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే బాలికల కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీకి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీవితంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. విద్యాబుద్ధులు నేర్పి మంచి మార్గంలో నడిపించే గురువులను ఎల్లప్పుడూ గౌరవించాలని సూచించారు. గురువుల సూచనలు, ఆశీస్సులు జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తాను కూడా ఇదే కళాశాలలో విద్యార్థినిగా చదువుకున్నానని అనూష సతీష్ గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్‌గా ఉన్న అధ్యాపకురాలి వద్ద డిగ్రీ చదువుకునే సమయంలో తాను విద్యార్థినిగా ఉన్నానని చెప్పారు. తాను చదువుకున్న కళాశాలకు నేడు ముఖ్య అతిథిగా రావడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. విద్యార్థినులు పరస్పరం స్నేహ భావంతో మెలగుతూ ఒకరి విజయాన్ని మరొకరు ప్రోత్సహించుకోవాలని సూచించారు. ఫ్రెషర్స్ పార్టీని నిర్వహించిన విద్యార్థులు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కళాశాల సిబ్బందిని అభినందించారు. డిగ్రీ పూర్తి చేస్తున్న విద్యార్థినులు తదుపరి విద్యా దశలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రతి క్షణం కీలకమే.. కొలువే లక్ష్యంగా సాగండి

**ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 1:**



పోలీసు కొలువు సాధించాలనే లక్ష్యంతో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పరీక్ష వరకు ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. కష్టపడి చదివితే ఉద్యోగం సాధించడం తథ్యమని, లక్ష్యం పై దృష్టి సారించి క్రమశిక్షణతో ముందుకు సాగాలని అన్నారు. టీజీఎస్ కానిస్టేబుల్, ఎస్సై ప్రాథమిక పరీక్షలకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను గురువారం ఎస్పీ పరిశీలించారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడి వారి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ తరగతుల్లో బోధించిన అంశాలను అదే రోజు సొంతంగా పునశ్చరణ చేసుకోవాలని సూచించారు. పోటీ పరీక్షలకు అనుగుణంగా అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ స్టడీస్, చరిత్ర, పాలిటీ, ఇంగ్లిష్, మెంటల్ ఎబిలిటీ తదితర అంశాలతో రూపొందించిన నూతన స్టడీ మెటీరియల్‌ను సుమారు 300 మంది అభ్యర్థులకు ఎస్పీ అందజేశారు. పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ప్రాథమిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదనపు ఎస్పీ పి.మౌనిక, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ కె.నాగరాజు, ఎస్సైలు వి.విష్ణువర్ధన్, ప్రవీణ్, అపరాజిత ఇన్‌స్టిట్యూట్ అధ్యాపకుడు సాయి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్‌లో 'చెన్నై షాపింగ్ మాల్' గ్రాండ్ ఓపెనింగ్

**సినీనటి శ్రీలీల సందడితో మార్మోగిన పట్టణం..**

**నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 1 అక్టోబర్ 2026**



నిర్మల్ పట్టణ ప్రజలకు సరికొత్త ఫ్యాషన్ అనుభూతిని అందిస్తూ 'చెన్నై షాపింగ్ మాల్' నూతన శాఖ నిర్మల్‌లో గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ వేడుకకు ప్రముఖ సినీనటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిమానులు భారీగా తరలివచ్చారు. సినీనటి శ్రీలీల మాట్లాడుతూ.. చారిత్రక నేపథ్యం ఉన్న నిర్మల్ పట్టణంలో ఆధునిక ఫ్యాషన్ ప్రపంచానికి వేదికగా చెన్నై షాపింగ్ మాల్ నిలవడం సంతోషకరమన్నారు. రాబోయే పండుగలు మరియు పెళ్లిళ్ల సీజన్ దృష్ట్యా ప్రత్యేక డిస్కౌంట్లు, వినూత్న మోడళ్లను ఆఫర్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ మఱ్ఱి వెంకటరెడ్డి, డైరెక్టర్ కృష్ణారావు, బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు, మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, కౌన్సిలర్లు, వివిధ పార్టీల ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసీ విలీనమే లక్ష్యం.. జేఏసీని గెలిపించండి



**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 01:**

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని టీజీఎస్ ఆర్టీసీ ఈయూ, టీఎంయూ, ఎన్ఎంయూ జేఏసీ కూటమి చైర్మన్ ఈదురు వెంకన్న తెలిపారు. ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ ప్రాంగణంలో డ్రైవర్లు, కండక్టర్లు, కార్మికులను కలిసి కూటమి విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక సంక్షేమంతో పాటు ఆర్టీసీ పరిరక్షణకు కూటమి కృషి చేస్తుందని తెలిపారు. అద్దె బస్సుల సంఖ్యను తగ్గించి ఆర్టీసీ సొంత బస్సులను పెంచాలని, విశ్రాంత ఉద్యోగులకు సూపర్ లగ్జరీ, ఏసీ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఉద్యోగుల తల్లిదండ్రులు లేదా అత్తమామలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, మహిళా ఉద్యోగుల ప్రసూతి సెలవును 240 రోజులకు పెంచడం వంటి అంశాలను ప్రతిపాదించామన్నారు. మొత్తం 40 అంశాలతో మేనిఫెస్టో రూపొందించామని, వాటి అమలుకు కృషి చేస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారాన్ని ఆదిలాబాద్ నుంచే ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వెంకన్న, రాష్ట్ర అధ్యక్షుడు ఏఆర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ అలీ, ఇతర నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఔషధ ఆవిష్కరణ, రూపకల్పన వ్యూహాలపై కార్యశాల

**కామారెడ్డి, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):-**




ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి), కామారెడ్డిలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "ఔషధ ఆవిష్కరణ, రూపకల్పన వ్యూహాలు, నిర్మాణ–చర్య సంబంధం" అనే అంశంపై గురువారం కార్యశాల నిర్వహించారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ, రంగారెడ్డి ఆచార్య జగదీష్ కుమార్ ఈగ హాజరై విద్యార్థులకు ఆధునిక ఔషధ పరిశోధనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జగదీష్ కుమార్ మాట్లాడుతూ, కొత్త ఔషధాల ఆవిష్కరణలో ఔషధ అణువుల రూపకల్పన, వాటి రసాయన నిర్మాణం, జీవక్రియాశీలత మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవడం అత్యంత ముఖ్యమని వివరించారు. నిర్మాణ–చర్య సంబంధం ద్వారా ఔషధాల ప్రభావాన్ని మెరుగుపరచడం, అవాంఛిత ప్రభావాలను తగ్గించడం, సమర్థవంతమైన ఔషధ అణువులను అభివృద్ధి చేయడం వంటి అంశాలను వివరించారు. ఆధునిక పరిశోధనలో గణనాత్మక ఔషధ రూపకల్పన, అణు అనుసంధాన విశ్లేషణ వంటి సాంకేతికతల ప్రాధాన్యతను కూడా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయకుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆధునిక పరిశోధనా అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి ప్రొఫెసర్ జగదీష్ కుమార్‌ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా శాలువ, జ్ఞాపిక తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్రాల డీన్, రసాయన శాస్త్ర విభాగాధిపతి జి. మానస, సమన్వయకర్త ఏ.జయ ప్రకాశ్, విద్యా సమన్వయకర్త డాక్టర్ పి. విశ్వ ప్రసాద్, సామాజిక శాస్త్రాల డీన్ డాక్టర్ ఎ. సుధాకర్, జీవశాస్త్రాల డీన్ డాక్టర్ దినకర్ చిన్న, అధ్యాపకులు రాజశ్రీ, డాక్టర్ శారద, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీలత వివిధ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రసాయన శాస్త్ర విభాగాన్ని ప్రిన్సిపాల్ అభినందించారు.

## కాంగ్రెస్ లో బీజేపీ నాయకుల చేరిక



**ఉపసర్పంచ్,ముగ్గురు వార్డు సభ్యులు..**

**దండేపల్లి: అక్టోబర్ 01 (వుదయం విలేకరి)**

మంచిర్యాల జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంతెన జగన్ మోహన్ రావు సమక్షంలో దండేపల్లి మండలం గుడిరేవు గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుడిరేవు ఉప సర్పంచ్ మడిపెల్లి అఖిల సాగర్, వార్డు సభ్యులు గంగారపు రమేష్,సంతపురి జయమ్మ, దేర గంగారాంతో పాటు బీజేపీ నాయకులు గంగారపు సాగర్,బాలసాని రమేష్,ముత్తినేని సత్తయ్య, గాండ్ల లక్ష్మణ్,గాండ్ల రాజన్న,తోట నరేష్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు రానున్న రోజుల్లో ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి గడ్డం శ్రీనివాస్,మాజీ వైస్ యంపిపి ఆకుల,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీటి సత్యంరావు,మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ నెల్కి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ల సరఫరా, కొనుగోలు టెండర్‌పై ప్రీ- బిడ్ సమావేశం

**కామారెడ్డి, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):-**



కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ) లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గుడ్ల సరఫరా, కొనుగోలుకు సంబంధించి టెండర్‌లో పాల్గొనే ఆసక్తి ఉన్న బిడ్డర్లతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి ప్రీ–బిడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ల సరఫరా, కొనుగోలుకు సంబంధించిన టెండర్ నిబంధనలు, అర్హతలు, షరతులు, విధి విధానాలు తదితర అంశాలను బిడ్డర్లకు అధికారులు వివరించారు. టెండర్ ప్రక్రియకు సంబంధించి బిడ్డర్లు అడిగిన సందేహాలను అధికారులు నివృత్తి చేసి, నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్‌తో పాటు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, జిల్లా సంక్షేమ అధికారులు, తదితర సంక్షేమ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, టెండర్‌లో పాల్గొనే ఆసక్తి ఉన్న బిడ్డర్లు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలపై విద్యార్థులకు అవగాహన

**ఎస్ఐ గుండేటి రాజవర్ధన్**

**దండేపల్లి: అక్టోబర్ 01 (వుదయం విలేకరి)**



స్త్రీ విద్యతో దేశ అభివృద్ధి సాధ్యమని దండేపల్లి ఎస్ఐ గుండేటి రాజవర్ధన్, సాంఘిక సమానత్వ సేవా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు.మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు గురువారం దండేపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో సైన్స్–మూఢనమ్మకాల నిర్మూలన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి అతిధులుగా ఎస్ఐ రాజవర్ధన్,రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న నేటి తరుణంలో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలు నమ్మడం దురదృష్టకరమని దొంగ స్వాములు,భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఆర్థికంగా మోసం చేస్తున్నారని విద్యతో దేశ అభివృద్ధి సాధ్యమని విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని.విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు మూఢనమ్మకాలను తొలగించేందుకు శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకు సైన్స్ మ్యాజిక్ షోను ఉప్పులేటి నరేష్ నిర్వహించారు.ఇసుక నుండి నానాలు తీయడం,విద్యార్థి చేతిపై కిరోసిన్ తో మంటలు లేపడం,నోట్లో మంటలు లేపడం,పచ్చివేపాకులపై నీటితో మంటలు లేపడం, ఇనుప చువ్వ నాలుగకు గుచ్చుకోవడం లాంటి ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి ,వడ్లూరి ప్రభు, ఉపాధ్యాయ బృందం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్య పౌష్టికాహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి ):**



జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు సమతుల్యమైన పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత. గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల అంగన్వాడీ కేంద్రంలో చేపట్టిన తొలిముద్దు అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్రే అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, మున్సిపల్ చైర్ పర్సన్ మెంగ్రే ఆకాష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే 3 – 6 సంవత్సరాల వయసు గల పిల్లలకు సమతుల్య పౌష్టిక ఆహారం అందించి ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తల్లులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తీసుకువచ్చి తొలిముద్ద అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు ఉప్మా, కిచిడీతో కూడిన అల్పాహారాన్ని అందించి తినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి అంగన్వాడి సిడిపిఓలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్యాతన్‌పల్లి టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నక్క శ్రీనివాస్ నియామకం

**మంచిర్యాల /రామకృష్ణాపూర్/అక్టోబర్ 01(వుదయం ప్రతినిధి)**



క్యాతన్‌పల్లి పట్టణ టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రామకృష్ణాపూర్‌కు చెందిన నక్క శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ నాయకత్వంలో, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి సూచనతో ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు.క్యాతన్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఓడ్నాల శ్రీనివాస్ సహకారంతో నక్క శ్రీనివాస్‌ను పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించినట్లు పేర్కొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన నక్క శ్రీనివాస్‌కు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**

**మంచిర్యాల , అక్టోబర్ 01, (వుదయం ప్రతినిధి)**



జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి, పారిశుధ్య, సంక్షేమ, విద్యా కార్యక్రమాల నిర్వహణను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మార్కెట్ ప్రాంతంలో కొనసాగుతున్న నగరాభివృద్ధి పనులను ప్రజలు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో చేపట్టాలని, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని తెలిపారు. గోదావరి పుష్కర ఘాట్ ప్రాంతాన్ని సందర్శించి అభివృద్ధి పనుల కోసం గుర్తించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రజలకు, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేలా ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణను క్రమం తప్పకుండా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్యటనలో భాగంగా ఒక ఇంటి వద్ద నీరు వృథాగా పోతుండటాన్ని గమనించి నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, అభ్యసన స్థాయిని తెలుసుకున్నారు. పాఠశాలలో ఎఫ్ ఆర్ ఎస్ ఆధారిత హాజరు నమోదును పరిశీలించి విద్యార్థుల హాజరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అవసరమైన అదనపు బోధన అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రాజు, మున్సిపల్ డిప్యూటీ ఈఈ, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మందమర్రి ఏరియాలో సెప్టెంబర్‌లో 130 శాతం బొగ్గు ఉత్పత్తి

- త్వరలో రామకృష్ణాపూర్ ఓసీపీ ప్రారంభం
- మందమర్రి జీఎం ఎన్. రాధాకృష్ణ

**మంచిర్యాల/ మందమర్రి/ అక్టోబర్ 01(వుదయం ప్రతినిధి)**

మందమర్రి ఏరియా సెప్టెంబర్ నెలలో నిర్దేశిత లక్ష్యానికి 130 శాతం బొగ్గు ఉత్పత్తి, 105 శాతం ఓవర్ బర్డెన్ (ఓబీ) తొలగింపు సాధించిందని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ తెలిపారు. గురువారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన ఉత్పత్తి, ఉత్పాదకత, కార్మిక సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.భూగర్భ గనుల్లో ఉద్యోగుల గైర్హాజరుతో ఉత్పత్తికి అంతరాయం కలగకుండా యూనియన్ నాయకులతో సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఓసీపీల్లో బ్లాస్టింగ్ సమయంలో గ్రౌండ్ వైబ్రేషన్, శబ్దం, ఫ్లై రాక్స్ నియంత్రణకు భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నట్లు వివరించారు. రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యంగా పనిచేస్తున్నామని, మహిళలు, యువతీ యువకుల కోసం టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్, కంప్యూటర్ శిక్షణ తరగతులను ఈ నెలలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రామకృష్ణాపురం ఓసీపీని అతి త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రతి నెలా వెల్ఫేర్, పర్సనల్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో కేకే ఏజెంట్ ఖాదిర్, కేకేఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, ఏరియా ఇంజనీర్ ఈఅండ్ఎం బాలాజీ భగవతి, డీజీఎం పర్సనల్ సీహెచ్. అశోక్, డీజీఎం ఐఈడీ కిరణ్ కుమార్, సీనియర్ పీఓ కార్తీక్ పాల్గొన్నారు.



## రికార్డులు ఇచ్చిన అధికారులకు కృతజ్ఞతలు

**సర్పంచ్ దుర్గం సరోజ తిరుపతి**

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )**

బెజ్జూర్ గ్రామపంచాయతీ రికార్డులను నాలుగు నెలల క్రితం తనిఖీ పేరుతో అడిషనల్ కలెక్టర్ తీసుకెళ్లారని, దీంతో అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడిందని సర్పంచ్ దుర్గం సరోజ తిరుపతి తెలిపారు. రెండు రోజుల క్రితం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో తనకు జరిగిన అన్యాయాన్ని సభ దృష్టికి తీసుకెళ్లి, రికార్డులు లేక అభివృద్ధి చేయలేకపోతున్నానంటూ ప్రజలకు బహిరంగ క్షమాపణ తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సర్పంచ్ కు మద్దతుగా నిలిచారు. గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. దీంతో స్పందించిన అధికారులు బుధవారం రాత్రే రికార్డులను పంచాయతీ కార్యదర్శికి అప్పగించారు. తనకు జరిగిన అన్యాయం పై పోరాడేందుకు వచ్చిన ప్రతి ఒక్కరి దీవెనలు ఎల్లవేళలా తనపై ఉండాలని ఆమె అన్నారు. దీంతో ధర్నాను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## అక్రమ ఇసుక లారీ పట్టివేత

**నిందితులపై కేసు నమోదు**

**సత్తుపల్లి అక్టోబర్ 1(వుదయం ప్రతి నిధి )**

వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ప్రదీప్ తెలిపారు. ఈ నెల 29న పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎర్రగుంటపాడు – లంకపల్లి మార్గంలో లారీ (టిఎస్ 04 యూఈ 6819) ని తనిఖీ చేసి, అనుమతులు లేకుండా ఏపీలోని కొవ్వూరు నుండి తరలిస్తున్న 34 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. రేజర్లకు చెందిన లారీ యజమాని–కమ్–డ్రైవర్ కోనకళ్ల చందు, వివిఎమ్ బంజారాకు చెందిన మధ్యవర్తి బండారి చెన్నారావుతో కలిసి టన్ను రూ.1,200 చొప్పున అక్రమంగా విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి లారీని సీజ్ చేయడమే కాకుండా నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టి లారీ యజమాని–కమ్–డ్రైవర్ కోనకళ్ల చందు ని రిమాండ్ కు తరలించారు.

## చందన బ్రదర్స్ గ్రాండ్ ఓపెనింగ్

**సినీనటి ఐశ్వర్య రాజేష్ చేతిలో మీదుగా ప్రారంభం**

**నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 1 అక్టోంబర్ 2026**



పట్టణ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) ప్రారంభోత్సవం జనసందోహం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. తెలంగాణలో ఇది 7వ షోరూమ్ కాగా, నిర్మల్ లోని (బోయివాడ) నటరాజ్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఈ నూతన మాల్‌ను ప్రముఖ సినీనటి ఐశ్వర్య రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నాణ్యమైన వస్త్రాలను, అందరికీ అందుబాటు ధరలలో వన్ స్టాప్ మాల్‌గా నిర్మల్ ప్రజలకు అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ సందర్భంగా షోరూం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జానా సురేష్ మాట్లాడుతూ.. 40 సంవత్సరాల నమ్మకమైన అనుబంధంతో తెలుగు రాష్ట్రాల్లో ఏ ప్రాంతంలో ప్రారంభించినా, అతి తక్కువ కాలంలోనే కస్టమర్ల మనసులు గెలుచుకుని నెం.1గా నిలవడం తమకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సినీనటి ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ.. సిబియస్ ప్రారంభోత్సవంలో భాగం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కుటుంబంలో ఎలాంటి శుభకార్యాలైనా, చివరికి షూటింగ్ కాస్ట్యూమ్‌లకైనా తమ మొదటి ప్రాధాన్యత సిబియస్ మాత్రమేనని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ వేడుకలో షోరూమ్ ప్రతినిధులు, నిర్మల్ పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

## పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంపై అవగాహన

**కామారెడ్డి, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):-**



కామారెడ్డి జిల్లాలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు అక్టోబర్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు సేవా సేతు అవగాహన, సౌకర్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం తెలిపారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ విద్యుత్ డివిజన్ కార్యాలయాల్లో ఈ శిబిరాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పథకం ద్వారా లభించే ప్రయోజనాలు, అర్హతలు, దరఖాస్తు విధానం, నమోదు ప్రక్రియ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వినియోగదారులు శిబిరాల్లో దరఖాస్తులు నమోదు చేసుకునేలా అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన ప్రజలకు పథకానికి సంబంధించిన సమాచారం విస్తృతంగా చేరేలా పత్రికలు, సామాజిక మాధ్యమాలు, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని గ్రామాల్లో దండోరా, ప్రజా ప్రకటనలు తదితర మార్గాల ద్వారా శిబిరాల వివరాలను తెలియజేసి, అర్హులైన లబ్ధిదారులను శిబిరాలకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. శిబిరాలు నిర్వహించే ప్రదేశాలు కామారెడ్డి విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్, ఎల్లారెడ్డి విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్, బాన్సువాడ విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్. ఈ సందర్భంగా టీజీ రెడ్కో జిల్లా మేనేజర్, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ (ఆపరేషన్స్) మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ – ఉచిత విద్యుత్ పథకాన్ని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకం మార్చి 2027 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రజలు ఈ మూడు రోజుల సేవా సేతు శిబిరాలను సద్వినియోగం చేసుకుని, సంబంధిత విద్యుత్ డివిజన్ కార్యాలయాల్లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

## వయోవృద్ధుల అనుభవాలు.. నేటి తరానికి మార్గదర్శకం

**మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 1:**




వయోవృద్ధుల అనుభవాలు, జ్ఞానం నేటి తరానికి ఎంతో విలువైన మార్గదర్శకమని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. వారి సలహాలు, సూచనలను గౌరవిస్తూ ఆశీర్వాదాలు తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జెడ్పీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వయోవృద్ధులను ఎప్పుడూ తక్కువగా భావించకూడదని అన్నారు. కుటుంబానికి పెద్దలుగా, సమాజానికి అనుభవజ్ఞులుగా వారు ఎంతో విలువైన వారని పేర్కొన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా తనకు ఫోన్ చేయవచ్చని, వారి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులను శాలువాలతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ వయోవృద్ధులను ప్రేమతో, ఆప్యాయతతో చూసుకోవాలని సూచించారు. వారికి గౌరవం, భద్రత కల్పించేందుకు కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వయోవృద్ధుల సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం




**కామారెడ్డి, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):-**

జాతీయ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఎం. సంజీవరెడ్డి, రెడ్ క్రాస్ స్టేట్ ఎంసీ మెంబర్ డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో మధ్యాహ్నం 12 గంటలకు బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ ఎం ఓ లు డాక్టర్ రవీందర్ గౌడ్, డాక్టర్ సంతోష్ అతిథులుగా వచ్చి కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరు మాట్లాడుతూ, రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని వారు సూచించారు. ఈ రక్తదాన కార్యక్రమంలో విద్యార్థులతో పాటు యువత పాల్గొన్నారు. వీరిని డాక్టర్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు నరాల వెంకట రెడ్డి, గోవర్ధన్, కిరణ్, శ్రీకాంత్, అమృత దత్తాత్రి, నవీన్, లింగం, నర్సారెడ్డి, ఆర్కే ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో ముందుకు సాగాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్**



**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 1:**

విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన కోసం కష్టపడి చదవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే బాలికల కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీకి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీవితంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. విద్యాబుద్ధులు నేర్పి మంచి మార్గంలో నడిపించే గురువులను ఎల్లప్పుడూ గౌరవించాలని సూచించారు. గురువుల సూచనలు, ఆశీస్సులు జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తాను కూడా ఇదే కళాశాలలో విద్యార్థినిగా చదువుకున్నానని అనూష సతీష్ గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్‌గా ఉన్న అధ్యాపకుడి వద్దే డిగ్రీ చదువుకునే సమయంలో తాను విద్యార్థినిగా ఉన్నానని చెప్పారు. తాను చదువుకున్న కళాశాలకు నేడు ముఖ్య అతిథిగా రావడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. విద్యార్థినులు పరస్పరం స్నేహ భావంతో మెలుగుతూ ఒకరి విజయాన్ని మరొకరు ప్రోత్సహించుకోవాలని సూచించారు. ఫ్రెషర్స్ పార్టీని నిర్వహించిన విద్యార్థులు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కళాశాల సిబ్బందిని అభినందించారు. డిగ్రీ పూర్తి చేస్తున్న విద్యార్థినులు తదుపరి విద్యా దశలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రతి క్షణం కీలకమే.. కొలువే లక్ష్యంగా సాగండి

**ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 1:**

పోలీసు కొలువు సాధించాలనే లక్ష్యంతో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పరీక్ష వరకు ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. కష్టపడి చదివితే ఉద్యోగం సాధించడం తథ్యమని, లక్ష్యంపై దృష్టి సారించి క్రమ శిక్షణతో ముందుకు సాగాలని చెప్పారు. డీటీసీలో కానిస్టేబుల్, ఎస్సై ప్రాథమిక పరీక్షలకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ ను గురువారం ఎస్పీ పరిశీలించారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడి వారి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ తరగతుల్లో బోధించిన అంశాలను అదే రోజు సొంతంగా పునశ్చరణ చేసుకోవాలని సూచించారు. పోటీ పరీక్షలకు అనుగుణంగా అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ స్టడీస్, చరిత్ర, పాలిటీ, ఇంగ్లిష్, మెంటల్ ఎబిలిటీ తదితర అంశాలతో రూపొందించిన నూతన స్టడీ మెటీరియల్‌ను సుమారు 300 మంది అభ్యర్థులకు ఎస్పీ అందజేశారు. పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ప్రాథమిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదనపు ఎస్పీ పి.మౌనిక, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ కె.నాగరాజు, ఎస్సైలు వి.విష్ణువర్ధన్, ప్రవీణ్, అపరాజిత ఇన్‌స్టిట్యూట్ అధ్యాపకుడు సాయి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



## నిర్మల్‌లో 'చెన్నై షాపింగ్ మాల్' గ్రాండ్ ఓపెనింగ్

సినీనటి శ్రీలీల సందడితో మార్మోగిన పట్టణం..

**నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 1 అక్టోబర్ 2026**



నిర్మల్ పట్టణ ప్రజలకు సంకేత ఫ్యాషన్ అనుభూతిని అందిస్తూ 'చెన్నై షాపింగ్ మాల్' నూతన శాఖ నిర్మల్‌లో గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ వేడుకకు ప్రముఖ సినీనటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిమానులు భారీగా తరలివచ్చారు. సినీనటి శ్రీలీల మాట్లాడుతూ..చారిత్రక నేపథ్యం ఉన్న నిర్మల్ పట్టణంలో ఆధునిక ఫ్యాషన్ ప్రపంచానికి వేదికగా చెన్నై షాపింగ్ మాల్ నిలవడం సంతోషకరమన్నారు. రాబోయే పండుగలు మరియు పెళ్లిళ్ల సీజన్ దృష్ట్యా ప్రత్యేక డిస్కౌంట్లు, వినూత్న మోడళ్లను ఆఫర్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ మల్రి వెంకటరెడ్డి, డైరెక్టర్ కృష్ణారావు, బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు, మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, కౌన్సిలర్లు, వివిధ పార్టీల ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసీ విలీనమే లక్ష్యం.. జేఏసీని గెలిపించండి



**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 01:**

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని టీజీఎస్ ఆర్టీసీ ఈయూ, టీఎంయూ, ఎన్ఎంయూ జేఏసీ కూటమి చైర్మన్ ఈదురు వెంకన్న తెలిపారు. ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ ప్రాంగణంలో డ్రైవర్లు, కండక్టర్లు, కార్మికులను కలిసి కూటమి విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక సంక్షేమంతో పాటు ఆర్టీసీ పరిరక్షణకు కూటమి కృషి చేస్తుందని తెలిపారు. అద్దె బస్సుల సంఖ్యను తగ్గించి ఆర్టీసీ సొంత బస్సులను పెంచాలని, విశ్రాంత ఉద్యోగులకు సూపర్ లగ్జరీ, ఏసీ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఉద్యోగుల తల్లిదండ్రులు లేదా అత్తమామలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, మహిళా ఉద్యోగుల ప్రసూతి సెలవును 240 రోజులకు పెంచడం వంటి అంశాలను ప్రతిపాదించామన్నారు. మొత్తం 40 అంశాలతో మేనిఫెస్టో రూపొందించామని, వాటి అమలుకు కృషి చేస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారాన్ని ఆదిలాబాద్ నుంచే ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వెంకన్న, రాష్ట్ర అధ్యక్షుడు ఏఆర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ అలీ, ఇతర నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలపై విద్యార్థులకు అవగాహన

**ఎస్ఐ గుండేటి రాజవర్ధన్**

**దండేపల్లి: అక్టోబర్ 01 (వుదయం విలేకరి)**



స్త్రీ విద్యతో దేశ అభివృద్ధి సాధ్యమని దండేపల్లి ఎస్ఐ గుండేటి రాజవర్ధన్, సాంఘిక సమానత్వ సేవా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు.మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు గురువారం దండేపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో సైన్స్–మూఢనమ్మకాల నిర్మూలన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి అతిథులుగా ఎస్ఐ రాజవర్ధన్,రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న నేటి తరుణంలో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలు నమ్మడం దురదృష్టకరమని దొంగ స్వాములు,భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఆర్థికంగా మోసం చేస్తున్నారని విద్యతో దేశ అభివృద్ధి సాధ్యమని విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని.విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు మూఢనమ్మకాలను తొలగించేందుకు శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకు సైన్స్ మ్యాజిక్ షోను ఉప్పులేటి నరేష్ నిర్వహించారు.ఇసుక నుండి నానాలు తీయడం,విద్యార్థి చేతిపై కిరోసిన్ తో మంటలు లేపడం,నోట్లో మంటలు లేపడం,పచ్చివేపాకులపై నీటితో మంటలు లేపడం, ఇనుప చువ్వ నాలుగకు గుచ్చుకోవడం లాంటి ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి ,వడ్లూరి ప్రభు, ఉపాధ్యాయ బృందం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మందమర్రి ఏరియాలో సెప్టెంబర్‌లో 130 శాతం బొగ్గు ఉత్పత్తి

- త్వరలో రామకృష్ణాపూర్ ఓసీపీ ప్రారంభం
- మందమర్రి జీఎం ఎన్. రాధాకృష్ణ

**మంచిర్యాల/ మందమర్రి/ అక్టోబర్ 01(వుదయం ప్రతినిధి)**

మందమర్రి ఏరియా సెప్టెంబర్ నెలలో నిర్దేశిత లక్ష్యానికి 130 శాతం బొగ్గు ఉత్పత్తి, 105 శాతం ఓవర్ బర్డెన్ (ఓబీ) తొలగింపు సాధించిందని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ తెలిపారు. గురువారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన ఉత్పత్తి, ఉత్పాదకత, కార్మిక సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.భూగర్భ గనుల్లో ఉద్యోగుల గైర్హాజరుతో ఉత్పత్తికి అంతరాయం కలగకుండా యూనియన్ నాయకులతో సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఓసీపీల్లో బ్లాస్టింగ్ సమయంలో గ్రౌండ్ వైబ్రేషన్, శబ్దం, ఫ్లై రాక్స్ నియంత్రణకు భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నట్లు వివరించారు. రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యంగా పనిచేస్తున్నామని, మహిళలు, యువతీ యువకుల కోసం టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషన్, కంప్యూటర్ శిక్షణ తరగతులను ఈ నెలలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రామకృష్ణాపురం ఓసీపీని అతి త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రతి నెలా వెల్ఫేర్, పర్సనల్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో కేకే ఏజెంట్ ఖాదిర్, కేకేఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, ఏరియా ఇంజనీర్ ఈఅండ్ఎం బాలాజీ భగవతి, డీజీఎం పర్సనల్ సీహెచ్. అశోక్, డీజీఎం ఐఈడీ కిరణ్ కుమార్, సీనియర్ పీఓ కార్తీక్ పాల్గొన్నారు.

## చందన బ్రదర్స్ గ్రాండ్ ఓపెనింగ్

సినీనటి ఐశ్వర్య రాజేష్ చేతిలో మీదుగా ప్రారంభం

**నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 1 అక్టోబర్ 2026**



పట్టణ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) ప్రారంభోత్సవం జనసందోహం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. తెలంగాణలో ఇది 7వ షోరూమ్ కాగా, నిర్మల్ లోని (బోయివాడ) నటరాజ్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఈ నూతన మాల్‌ను ప్రముఖ సినీనటి ఐశ్వర్య రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నాణ్యమైన వస్త్రాలను, అందరికీ అందుబాటు ధరలలో వన్ స్టాప్ మాల్‌గా నిర్మల్ ప్రజలకు అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ సందర్భంగా షోరూం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జానా సురేష్ మాట్లాడుతూ.. 40 సంవత్సరాల నమ్మకమైన అనుబంధంతో తెలుగు రాష్ట్రాల్లో ఏ ప్రాంతంలో ప్రారంభించినా, అతి తక్కువ కాలంలోనే కస్టమర్ల మనసులు గెలుచుకుని నెం.1గా నిలవడం తమకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సినీనటి ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ.. సిబియస్ ప్రారంభోత్సవంలో భాగం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కుటుంబంలో ఎలాంటి శుభకార్యాలైనా, చివరికి షూటింగ్ కాస్ట్యూమ్‌లకైనా తమ మొదటి ప్రాధాన్యత సిబియస్ మాత్రమే నని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ వేడుకలో షోరూమ్ ప్రతినిధులు, నిర్మల్ పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

## సమతుల్య పౌష్టికాహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి ):**



జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు సమతుల్యమైన పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత. గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల అంగన్వాడీ కేంద్రంలో చేపట్టిన తొలిముద్ద అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్రే అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, మున్సిపల్ చైర్ పర్సన్ మెంగ్రే ఆకాష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే 3 – 6 సంవత్సరాల వయసు గల పిల్లలకు సమతుల్య పౌష్టిక ఆహారం అందించి ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తల్లులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తీసుకు వచ్చి తొలిముద్ద అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు ఉప్మా, కిచిడీతో కూడిన అల్పాహారాన్ని అందించి తినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి అంగన్వాడి సిడిపిఓలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## రికార్డులు ఇచ్చిన అధికారులకు కృతజ్ఞతలు

**సర్పంచ్ దుర్గం సరోజ తిరుపతి**

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )**

బెజ్జూర్ గ్రామపంచాయతీ రికార్డులను నాలుగు నెలల క్రితం తనిఖీ పేరుతో అడిషనల్ కలెక్టర్ తీసుకెళ్లారని, దీంతో అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడిందని సర్పంచ్ దుర్గం సరోజ తిరుపతి తెలిపారు. రెండు రోజుల క్రితం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో తనకు జరిగిన అన్యాయాన్ని సభ దృష్టికి తీసుకెళ్లి, రికార్డులు లేక అభివృద్ధి చేయలేకపోతున్నానంటూ ప్రజలకు బహిరంగ క్షమాపణ తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సర్పంచ్ కు మద్దతుగా నిలిచారు. గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. దీంతో స్పందించిన అధికారులు బుధవారం రాత్రే రికార్డులను పంచాయతీ కార్యదర్శికి అప్పగించారు. తనకు జరిగిన అన్యాయం పై పోరాడేందుకు వచ్చిన ప్రతి ఒక్కరి దీవెనలు ఎల్లవేళలా తనపై ఉండాలని ఆమె అన్నారు. దీంతో ధర్నాను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంపై అవగాహన

**కామారెడ్డి, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):-**



కామారెడ్డి జిల్లాలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు అక్టోబర్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు సేవా సేతు అవగాహన, సౌకర్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం తెలిపారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ విద్యుత్ డివిజన్ కార్యాలయాల్లో ఈ శిబిరాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పథకం ద్వారా లభించే ప్రయోజనాలు, అర్హతలు, దరఖాస్తు విధానం, నమోదు ప్రక్రియ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వినియోగదారులు శిబిరాల్లో దరఖాస్తులు నమోదు చేసుకునేలా అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన ప్రజలకు పథకానికి సంబంధించిన సమాచారం విస్తృతంగా చేరేలా పత్రికలు, సామాజిక మాధ్యమాలు, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని గ్రామాల్లో దండోరా, ప్రజా ప్రకటనలు తదితర మార్గాల ద్వారా శిబిరాల వివరాలను తెలియజేసి, అర్హులైన లబ్ధిదారులను శిబిరాలకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. శిబిరాలు నిర్వహించే ప్రదేశాలు కామారెడ్డి విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్, ఎల్లారెడ్డి విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్, బాన్సువాడ విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్. ఈ సందర్భంగా టీజీ రెడ్కో జిల్లా మేనేజర్, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ (ఆపరేషన్స్) మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ – ఉచిత విద్యుత్ పథకాన్ని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకం మార్చి 2027 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రజలు ఈ మూడు రోజుల సేవా సేతు శిబిరాలను సద్వినియోగం చేసుకుని, సంబంధిత విద్యుత్ డివిజన్ కార్యాలయాల్లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

## ఔషధ ఆవిష్కరణ, రూపకల్పన వ్యూహాలపై కార్యశాల

**కామారెడ్డి, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):-**




ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి), కామారెడ్డిలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "ఔషధ ఆవిష్కరణ, రూపకల్పన వ్యూహాలు, నిర్మాణ–చర్య సంబంధం" అనే అంశంపై గురువారం కార్యశాల నిర్వహించారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ, రంగారెడ్డి ఆచార్య జగదీష్ కుమార్ ఈగ హాజరై విద్యార్థులకు ఆధునిక ఔషధ పరిశోధనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జగదీష్ కుమార్ మాట్లాడుతూ, కొత్త ఔషధాల ఆవిష్కరణలో ఔషధ అణువుల రూపకల్పన, వాటి రసాయన నిర్మాణం, జీవక్రియాశీలత మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవడం అత్యంత ముఖ్యమని వివరించారు. నిర్మాణ–చర్య సంబంధం ద్వారా ఔషధాల ప్రభావాన్ని మెరుగుపరచడం, అవాంఛిత ప్రభావాలను తగ్గించడం, సమర్థవంతమైన ఔషధ అణువులను అభివృద్ధి చేయడం వంటి అంశాలను వివరించారు. ఆధునిక పరిశోధనలో గణనాత్మక ఔషధ రూపకల్పన, అణు అనుసంధాన విశ్లేషణ వంటి సాంకేతికతల ప్రాధాన్యతను కూడా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయకుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆధునిక పరిశోధనా అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి ప్రొఫెసర్ జగదీష్ కుమార్‌ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా శాలువ, జ్ఞాపిక తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్రాల డీన్, రసాయన శాస్త్ర విభాగాధిపతి జి. మానస, సమన్వయకర్త ఏ.జయ ప్రకాశ్, విద్యా సమన్వయకర్త డాక్టర్ పి. విశ్వ ప్రసాద్, సామాజిక శాస్త్రాల డీన్ డాక్టర్ ఎ. సుధాకర్, జీవశాస్త్రాల డీన్ డాక్టర్ దినకర్ చిన్న, అధ్యాపకులు రాజశ్రీ, డాక్టర్ శారద, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీలత వివిధ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రసాయన శాస్త్ర విభాగాన్ని ప్రిన్సిపాల్ అభినందించారు.

## క్యాతన్‌పల్లి టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నక్క శ్రీనివాస్ నియామకం

**మంచిర్యాల /రామకృష్ణాపూర్/అక్టోబర్ 01(వుదయం ప్రతినిధి)**



క్యాతన్‌పల్లి పట్టణ టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రామకృష్ణాపూర్‌కు చెందిన నక్క శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ నాయకత్వంలో, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి సూచనతో ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు.క్యాతన్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఓడ్నాల శ్రీనివాస్ సహకారంతో నక్క శ్రీనివాస్‌ను పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించినట్లు పేర్కొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన నక్క శ్రీనివాస్‌కు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## వయోవృద్ధుల అనుభవాలు.. నేటి తరానికి మార్గదర్శకం

**మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 1:**




వయోవృద్ధుల అనుభవాలు, జ్ఞానం నేటి తరానికి ఎంతో విలువైన మార్గదర్శకమని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. వారి సలహాలు, సూచనలను గౌరవిస్తూ ఆశీర్వాదాలు తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జెడ్పీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వయోవృద్ధులను ఎప్పుడూ తక్కువగా భావించకూడదని అన్నారు. కుటుంబానికి పెద్దలుగా, సమాజానికి అనుభవజ్ఞులుగా వారు ఎంతో విలువైన వారని పేర్కొన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా తనకు ఫోన్ చేయవచ్చని, వారి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులను శాలువాలతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ వయోవృద్ధులను ప్రేమతో, ఆప్యాయతతో చూసుకోవాలని సూచించారు. వారికి గౌరవం, భద్రత కల్పించేందుకు కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వయోవృద్ధుల సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ లో బీజేపీ నాయకుల చేరిక



**ఉపసర్పంచ్,ముగ్గురు వార్డు సభ్యులు..**

**దండేపల్లి: అక్టోబర్ 01 (వుదయం విలేకరి)**

మంచిర్యాల జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంతెన జగన్ మోహన్ రావు సమక్షంలో దండేపల్లి మండలం గుడిరేవు గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుడిరేవు ఉప సర్పంచ్ మడిపెల్లి అఖిల సాగర్, వార్డు సభ్యులు గంగారపు రమేష్,సంతపురి జయమ్మ, దేర గంగారాంతో పాటు బీజేపీ నాయకులు గంగారపు సాగర్,బాలసాని రమేష్,ముత్తినేని సత్తయ్య, గాండ్ల లక్ష్మణ్,గాండ్ల రాజన్న,తోట నరేష్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు రానున్న రోజుల్లో ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి,పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి గడ్డం శ్రీనివాస్,మాజీ వైస్ యంపిపి ఆకుల,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీటి సత్యంరావు,మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నెల్కి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**

**మంచిర్యాల , అక్టోబర్ 01, (వుదయం ప్రతినిధి)**



జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి, పారిశుధ్య, సంక్షేమ, విద్యా కార్యక్రమాల నిర్వహణను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మార్కెట్ ప్రాంతంలో కొనసాగుతున్న నగరాభివృద్ధి పనులను ప్రజలు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో చేపట్టాలని, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని తెలిపారు. గోదావరి పుష్కర ఘాట్ ప్రాంతాన్ని సందర్శించి అభివృద్ధి పనుల కోసం గుర్తించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రజలకు, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేలా ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. ఎన్‌టిఆర్ నగర్ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణను క్రమం తప్పకుండా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్యటనలో భాగంగా ఒక ఇంటి వద్ద నీరు వృథాగా పోతుండటాన్ని గమనించి నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, అభ్యసన స్థాయిని తెలుసుకున్నారు. పాఠశాలలో ఎఫ్ ఆర్ ఎస్ ఆధారిత హాజరు నమోదును పరిశీలించి విద్యార్థుల హాజరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అవసరమైన అదనపు బోధన అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రాజు, మున్సిపల్ డిప్యూటీ ఈఈ, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక లారీ పట్టివేత

**నిందితులపై కేసు నమోదు**

**సత్తుపల్లి అక్టోబర్ 1(వుదయం ప్రతి నిధి )**

వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ప్రదీప్ తెలిపారు. ఈ నెల 29న పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎర్రగుంటపాడు – లంకపల్లి మార్గంలో లారీ (టిఎస్ 04 యూఈ 6819) ని తనిఖీ చేసి, అనుమతులు లేకుండా ఏపీలోని కొవ్వూరు నుండి తరలిస్తున్న 34 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. రేజర్లకు చెందిన లారీ యజమాని–కమ్–డ్రైవర్ కోనకళ్ల చందు, వీఎమ్ బంజారాకు చెందిన మధ్యవర్తి బండారి చెన్నారావుతో కలిసి టన్ను రూ.1,200 చొప్పున అక్రమంగా విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి లారీని సీజ్ చేయడమే కాకుండా నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టి లారీ యజమాని–కమ్–డ్రైవర్ కోనకళ్ల చందు ని రిమాండ్ కు తరలించారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం




**కామారెడ్డి, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):-**

జాతీయ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఎం. సంజీవరెడ్డి, రెడ్ క్రాస్ స్టేట్ ఎంసీ మెంబర్ డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో మధ్యాహ్నం 12 గంటలకు బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ ఎం ఓ లు డాక్టర్ రవీందర్ గౌడ్, డాక్టర్ సంతోష్ అతిథులుగా వచ్చి కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరు మాట్లాడుతూ, రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని వారు సూచించారు. ఈ రక్తదాన కార్యక్రమంలో విద్యార్థులతో పాటు యువత పాల్గొన్నారు. వీరిని డాక్టర్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు నరాల వెంకట రెడ్డి, గోవర్ధన్, కిరణ్, శ్రీకాంత్, అమృత దత్తాత్రి, నవీన్, లింగం, నర్సారెడ్డి, ఆర్కే ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ల సరఫరా, కొనుగోలు టెండర్‌పై ప్రీ- బిడ్ సమావేశం

**కామారెడ్డి, అక్టోబర్ 1 (వుదయం ప్రతినిధి):-**



కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ) లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గుడ్ల సరఫరా, కొనుగోలుకు సంబంధించి టెండర్‌లో పాల్గొనే ఆసక్తి ఉన్న బిడ్డర్లతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి ప్రీ–బిడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ల సరఫరా, కొనుగోలుకు సంబంధించిన టెండర్ నిబంధనలు, అర్హతలు, షరతులు, విధి విధానాలు తదితర అంశాలను బిడ్డర్లకు అధికారులు వివరించారు. టెండర్ ప్రక్రియకు సంబంధించి బిడ్డర్లు అడిగిన సందేహాలను అధికారులు నివృత్తి చేసి, నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్‌తో పాటు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, జిల్లా సంక్షేమ అధికారులు, తదితర సంక్షేమ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, టెండర్‌లో పాల్గొనే ఆసక్తి ఉన్న బిడ్డర్లు పాల్గొన్నారు.